Vol. VI

No. 5

8th March, 1975.
(Saturday)
17th Phalgun 1896 S.E.

# THE ANDHRA PRADESH

## Legislative Assembly Debates

## OFFICIAL REPORT

CONTENTS.


| | | PAGES |
|---|---|---|
| 1. | Oral Answers to Questions | .. 469—495 |
| | Short Notice Question and Answer | .. 495—497 |
| 2. | Matter under Rule 341 : | |
| | re : Delay in filling up the post of Chairman, Coastal Development Board | .. 497—498 |
| 3. | Point of Information : | |
| | re : Delay in posting of a doctor in Gandhari in Yellareddi taluk | .. 499 |
| 4. | Calling Attention : | |
| | re : Creation of Intermediary Cadre between Civil Surgeons and Asst. Civil Surgeons | .. 499—500 |
| | re : Payment of compensation for lands and houses under Srisailam Hydro-Electric Project | .. 500—504 |
| | re : Extension of Godavari Express upto Palasa | .. 504—505 |
| | re : Raising the height of the anicut across Rallavagu | .. 506—508 |
| 5. | Voting of Demands for Grants for 1975-76 : | |
| | Demand No. XXXIV—Agriculture | .. |
| | Demand No. XXXIX—Forests | .. |
| | Demand No. XXXIII—Co-operation | .. |
| | Demand No. XXXVIII—Fisheries | .. 508—543 |
| | Demand No. XXXVI—Animal Husbandry | .. |
| | Demand No. XXXVII—Dairy Development (Discussion Continued) | .. 545—559 |


PRINTED BY THE DIRECTOR OF PRINTING, GOVERNMENT OF ANDHRA PRADESH
AT THE GOVERNMENT PRESS, KURNOOL.
1978

# THE ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

## Principal Officers

Speaker.—Sri R. Dasaratharama Reddy,

Deputy Speaker.—Sri Syed Rahmat Ali.

PANEL OF CHAIRMEN.—

1. Sri Kaza Ramanadham,
2. Sri Baddam Yellareddy,
3. Sri M. Yellappa,
4. Dr. (Mrs.) Fathimunnisa Begum.

Secretary.—Sri G. Ramachandra Naidu.

Assistant Secretaries.—

Sri M. Ramanadha Sastry,

Sri P. Ranga Rao,

Sri E. Sadasiva Reddy,

Sri V. K. Viswanath,

Sri S. Purnananda Sastry,

Sri K. Satyanarayana Rao,

Sri R. N. Sarma.

# THE
# ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES

## OFFICIAL REPORT

Thirty-Third Day of the Fourth Session of the Andhra Pradesh Legislative Assembly

## ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Saturday, the 8th March 1975

The House met at Half-Past Eight of the clock
(Mr. Speaker in the Chair)

### PRICES AND PROCUREMENT OF CEREALS OF KHARIFF CROP

311—

*5406—Q.—Sri M. Nagi Reddy:—Will the Chief Minister be pleased to state:

(*a*) whether the Central Government have consulted the Chief Ministers in regard to the prices and procurement of cereals of the Khariff crop during 1974-75; and

(*b*) the rates that have been suggested by our State Government to the Central Government for various kinds of cereals?

Sri Challa Subbarayudu (Deputising the Minister for Agriculture):—

(*a*) These matters are discussed at a conference of Chief Ministers and the Government of India, announce their decision thereafter. The same practice was adopted for notifying the procurement prices for the 1974-75 crop year.

(*b*) No rates as such were suggested by the State Government.

శ్రీ యం. నాగిరెడ్డి:– ఇపుడు రీజనబుల్ ప్రెయిసెస్ సూచిస్తూ ముఖ్య మంత్రిగారు చెప్పినారు అన్నారు. కేంద్ర ప్రభుత్వం దానిని అంగీకరించిందా? లేకపోతే దానిపైన కేంద్రప్రభుత్వం ఏమి నిర్ణయం చేసింది?

శ్రీ సి. హెచ్. సుబ్బారాయుడు:-వారు నిర్ణయించింది స్టాండర్డ్ వెరైటీకి 74 రు.లు. In this connection I would like to state that our Chief Minister said that a reasonable price should be fixed up taking into consideration the suggestions by other States who suggested higher price than Rs. 74.

Sri C. V. K. Rao: Point of Order, Sir. This is not only a question which has to be answered by the Chief Minister as the Chief Minister

* An asterisk before the name indicates confirmation by the Member.

has attended the conference himself. Our Chief Minister was directly consulted and the Hon. Chief Minister is very well seated in his seat in the House. Should that not be proper that he himself reply to this House.

Mr. Speaker: No Point of Order. He has given instructions to the Minister and he is answering.

శ్రీ జె. వెంగళరావు:—అధ్యక్ష, వారు ఈ పాయింట్ ఆఫ్ ఆర్డర్ నాలుగు సార్లు రెయిజు చేశారు. తమ పర్మిషన్ తీసుకొని చెప్పటం జరుగుతున్నది.

Sri C. V. K. Rao: On certain occasions that can be done, but when the Chief Minister himself is in the House, it is better if he speaks. If he is not in the House I can understand.

శ్రీ జె. వెంగళరావు:—అవసరం వచ్చినపుడు నేను చెబుతాను.

Sri C. V. K. Rao: It is a matter whether the Chief Minister is consulted or not. If he is not here. we are not going to insist on that. When he is here, better he speaks. It is done only to get the proper information from the proper quarter.

శ్రీ జె. వెంగళరావు:—ఇపుడు సి. వి. కె. రావుగారు చెప్పినట్లు ఈ కాన్ ఫరెన్సులో డిస్కస్ చేశాము. వేరువేరు స్టేట్స్‌వారు వేరువేరు విధంగా కావాలన్నారు. కొన్ని స్టేట్స్ 96 రు. కావాలి అన్నారు. కొన్ని స్టేట్స్ 110 రు. లు కావాలి అన్నారు. మనం కూడా రీజనబుల్ ప్రెయిస్ ఇవ్వాలని, ఎగ్రికల్చర్ ప్రెయిస్ కార్పొరేషన్ చెప్పింది అన్‌రియలిస్టిక్‌గా ఉన్నదని చెప్పాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఇవన్నీ దృష్టిలో పెట్టుకొని ఆ రేట్ ఫిక్స్ చేశారు.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—ధాన్యము మాదిరిగా ఈ సీరిల్స్ కూడ లెవీ తీసుకొనే ఉద్దేశ్యము ప్రభుత్వానికి ఉన్నదా?

శ్రీ జె. వెంగళరావు:—లేదండి.

శ్రీ అనంత వెంకటరెడ్డి:—రీజనబుల్ ప్రెయిసెస్ త్వరగా చేస్తే రైతులకు ఉపయోగకరంగా ఉంటుంది. డిలే చేస్తే రైతులు అమ్ముకుంటారు. అమ్మకొన్న తర్వాత రీజనబుల్ ప్రెయిసెస్ నిర్ణయం చేస్తే రైతులకు ఉపయోగం లేకుండా పోతుంది.

శ్రీ జె. వెంగళరావు:—ఇదివరకే చేశారు. ఈ సంవత్సరం క్రాప్ సీజన్‌కు అయిపోయింది.

శ్రీ సి. వి. కె. రావు:—అధ్యక్ష, ఈ ప్రెయిసెస్ నిర్ధారణ చేయుటంలో చాలా అశాస్త్రీయమైన పద్ధతులు ఉన్నవి ఆ బాధ్యత అంతా స్టేట్ గవర్నమెంట్ పైన ముఖ్యమంత్రి పైన ఉన్నది కదా, ఒక ప్రక్క రైతుకు గిట్టుబాటు ధర, మరొక ప్రక్క ప్రజలకు గిట్టుబాటు ధర ఉండాలి కదా. ఈ విషయంలో తగిన శాస్త్రీయ పద్ధతి మన ప్రభుత్వానికి ఉన్నదా? మనం నిర్ణయించే ధర ఒకటి. మార్కెట్‌లో

అమ్మే ధర ఒకటి. ఇటువంటి తలతిక్క విధానంవల్ల ప్రజలు ఇబ్బందులకు గురౌతున్నారు. ప్రభుత్వం ఎందుకు శాస్త్రీయమైన పద్ధతి అవలంబించకూడదు?

శ్రీ జె. వెంగళరావు:-తలతిక్క విధానం ఏమీలేదు. ఆల్ ఇండియాలో అన్ని స్టేట్స్‌లో ఉన్న పరిస్థితులు దృష్టిలో పెట్టుకొని, కన్‌జూమర్స్‌ను దృష్టిలో పెట్టుకొని, కన్‌జూమర్ మీద ఎక్కువ భారం పడకూడదు అనేది దృష్టిలో పెట్టుకొని ఇది నిర్ణయం చేశారు.

## TRANSPORT OF MILLETS ETC. OUTSIDE THE STATE

312—

* 5831—Q.—Sri B. Basappa:—Will the Chief Minister be pleased to state:

(*a*) whether it is a fact that due to grant of permission to transport millets, Jawar, Kambu (Sajja) ragi and Italian millets (Korralu) outside the State, rates have doubled and become scarce and out of reach of the poor;

(*b*) if so, whether the Government will take steps to prohibit the transport of millets outside the State; and

(*c*) whether any steps will be taken up to check and control the rates of millets that have gone up?

The Minister for Municipal Administration (Sri Challa Subbarayudu):

(*a*) The State Government did not grant any permission to transport Coarse grains outside the State. Movement of Coarse grains from one State to another State has become free on account of rescission of the Andhra Pradesh Coarse grains (Export Control) Order, 1971 by the Government of India. The open market prices have increased due to free movement.

(*b*) It is not possible to prohibit transport outside the State in view of the rescission of the above order.

(*c*) The State Government proposes to introduce levy on traders to arrest the rise of prices of Coarse grains within the State.

## ESTABLISHMENT OF SHIPPING CORPORATION IN THE STATE

313—

* 6063—Q.—Sri M. Nagi Reddy:—Will the Minister for Agriculture be pleased to state:

(*a*) whether the State Trading Corporation of Andhra Pradesh has sent any proposals to the State Government for the establishment of Shipping Corporation;

(*b*) if so, the works proposed to be taken up by the said Corporation; and

Sri D. Munuswamy (deputising the Minister for Agriculture):—

(*a*) Yes, Sir.

(*b*) Does not arise, as the proposal to establish a Shipping Corporation of the State is still under consideration

(*c*) No, Sir.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—షిప్పింగ్ కార్పొరేషన్ పెట్టాలని ప్రభుత్వం ఆలోచిస్తున్నదని చెప్పారు. దానికి ఎంత పెట్టుబడి పెట్టాలని అనుకొంటున్నారు? ఎందుకు ఆలస్యం అవుతున్నది? ఈ కార్పొరేషన్ ద్వారా ఏ రకమైన కార్యక్రమం నిర్వహించాలని ఆలోచన ఉన్నది?

* Sri D. Munuswamy: We are thinking to establish this Corporation on the basis of the model Corporation of Madras. We have estimated nearly Rs. 1 crore for this. The main function of this Corporation would be about the shipping difficulties concering the industries and the export trade in Andhra Pradesh.

శ్రీ సి. వి. కె. రావు:-అధ్యక్ష, ఈ షిప్పింగ్ కార్పొరేషన్ గుడ్స్ షిప్పింగ్ చేయటంగురించి ఆలోచన పద్దతుల గురించా? షిప్స్ బిల్డింగ్ గురించి ఆలోచనా పద్దతులు గురించా? షిప్స్ వ్యాపారం చేసేవారు క్లియరింగ్ అండ్ ఫర్వార్డింగ్ ఏజన్సీకి ప్రత్యేక సదుపాయాలు గురించా? ఎందుకొరకు ఉన్నది? షిప్పింగ్ కార్పొరేషన్ మద్రాసులో పెట్టారు అంటున్నారు. మద్రాసులో పెట్టిన దానిని స్టడీ చేయటానికి చీఫ్ సెక్రటరీని పంపించి కొంత ప్రయత్నం చేస్తారా?

* Sri D. Munuswamy: I have already stated that the main function of the Corporation will be about the shipping difficulties concerning industry and the export trade. Another question is, our Port Officer from Kakinada has already contacted the Madras authorities about the various improvements and methods and on what principle the Madras Government has started that particular Corporation there. We are getting all the information shortly to establish this Corporation in our State.

Sri C. V. K. Rao: What are the difficulties of the shipping.

* Sri D. Munuswamy: I have expressed about the industry concerning about shipping and the export. If the Hon. Member wants another information, I can give. As per the present statistics available, only 20 per cent of the cargo in India is going by Indian ships and 80 per cent by the foreign ships. We have to get through this difficulty.

8-40 శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:—ఇండస్ట్రీకి క్రొత్తగా బిల్డవ్ చేసే షిప్స్ ఎక్వయిర్ చేస్తారా? సెకండ్ హాండ్ షిప్స్ ఎక్వయిర్ చేస్తారా? ధర్మతేజా గారికి ఈ ఫీల్డ్‌లో చాలా అనుభవం ఉన్నదృష్ట్యా మన ఆంధ్ర ప్రదేశ్ కాబినెట్‌లో ఉన్న మంత్రులు చాలామందికి వారిమీద ఉండే గౌరవం దృష్ట్యా వారియొక్క అనుభవాన్ని ఈ ప్రభుత్వం తీసుకోడానికి ఆలోచిస్తుందా?

Sri D. Munuswamy: Sir, with regard to the first question, we are still in initial stage. We have to study the problems about the new

and old ships. With regard to his second question, that does not arise for the present.

శ్రీ సి.వి. కె. రావు:— ధర్మతేజా అనే ఆసామి ప్రభుత్వం యొక్క డబ్బు తినివేయడంవల్ల నేరాలలో యిన్‌వాల్వ్ అయి జైలులో నాలుగు సంవత్సరాలు ఉండి బైటికి వచ్చారు. అతనితో మంత్రులకు శాసన సభ్యులకు ఎటువంటి సంబంధం ఉన్నదో వివరిస్తారా? అతని ప్రోత్సాహం పైననే ఈ వ్యవహారంలోకి దిగారా? అతనిని ఈ షిప్పింగ్ విషయాలలోకి తీసుకొనివచ్చి ఈ రాష్ట్రానికి అపఖ్యాతి తీసుకు రావడానికి కుతంత్రమా?

శ్రీ జె. వెంగళరావు:—ధర్మతేజాగారిని యింతవరకు చూసి ఎరగను. ఈస్ట్ గోదావరివారు అని అన్నారు. నాకు తెలియదు.

శ్రీ సి. వి. కె. రావు:—అమలాపురం వారు అయిఉంటారు.

## INTRODUCTION OF P. G. COURSES IN AYURVEDA, UNANI AND HOMEOPATHIC COLLEGES

314—

* 6097 Q.—Dr. V. Chakradhar Rao (put by Sri J. Damodar Rao): —Will the Minister for Health and Medical be pleased to state:

(*a*) whether there is any proposal before the Government to introduce the post-graduate courses in Ayurveda, Unani and Homeopathic Colleges;

(*b*) if so, whether it is a fact that the Union Government agreed to this proposal; and

(*c*) if so, when and where the said course will be started?

Health Minister (Sri K. Rajamallu):

*a* & *b*: Post-Graduate courses in Ayurveda and Unani are being conducted at Government Ayurvedic College and Government Nizamia Tibbi College, Hyderabad respectively. No such post-graduate course has been established for Homoeopathy.

*c*: Yes, Sir. The post-graduate units in Ayurveda and Unani have been established in the above colleges after obtaining the concurrence of the Government of India. They are Centrally sponsored schemes.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—ఆయుర్వేదం, యునాని పోస్ట్‌గ్రాడ్యుయేట్ కోర్సెస్‌లో 20, 20 సీట్స్ అలాట్ చేశారు కాని 10, 10 ఎందుకు చేర్చుకున్నారు. స్టేట్ గవర్నమెంట్ ఎందుకు ఒక్క రూపాయకూడ పెట్టుబడి పెట్టడం లేదు. కేవలం కేంద్రం పెట్టేదానితో తృప్తి పడుతున్నారు. మీడియం ఆఫ్ ఇన్‌స్ట్రక్షన్ కొన్ని సబ్జక్ట్స్ హిందిలో, కొన్ని సబ్జక్ట్స్ తెలుగులో చెపుతున్నారు కారణం ఏమిటి? 1973 ఆగస్టుకు యువతల అడ్మిషన్స్ ఎందుకు చేయలేదు?

* శ్రీ కె. రాజమల్లు:–10, 10 తీసుకోవడానికి కారణం, గవర్నమెంట్ ఆఫ్ ఇండియావాట ఆ మేరకు డబ్బు యివ్వడం జరిగింది. దానికి మాచింగ్ గ్రాంట్ రాష్ట్ర ప్రభుత్వం ఆ మేరకే అమౌంట్ చేశారు. తెలుగులోకొన్ని, హిందీలోకొన్ని చెపుతున్నారు అన్నారు. ఈ రోజువరకు దేశం మొత్తంమీద ఒక నికరమైన టెక్స్ట్ బుక్స్ లేనందువల్ల యిప్పుడే కొన్ని పుస్తకాలు ఒక భాషలో వ్రాయడానికి ప్రయత్నం చేస్తున్నారు. మొన్న కాన్ఫెరెన్సుకు పోయినప్పుడు చెప్పడం జరిగింది. అనేక టెక్స్ట్ బుక్స్ లేనందువల్ల యిబ్బంది పడుతున్నారు టెక్స్ట్ బుక్స్ ప్రింట్ చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:–1973 ఆగస్ట్‌కు యివతల అడ్మిషన్స్ చేసుకోలేదు. ఫస్ట్ బాచ్‌కి ఫస్ట్ యియర్ ఎగ్జామినేషన్ కూడా కండక్ట్ చేయకుండానే సెకండ్ యియర్‌కు పంపించి వేశారు. ఇప్పటికి ఎగ్జామినేషన్ పెట్టిన పాపాన పోలేదు. పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్స్ పెట్టిన తరువాత 100 బెడెడ్ హాస్పటల్ ఉండాలి. డిగ్రి కాలేజీ ప్రిన్సిపాల్ పి. జి. సెంటర్ ప్రిన్సిపాల్ యిద్దరు నేను గొప్ప అంటే నేను గొప్ప అని యిద్దరు మెమొస్ యిస్యూ చేసుకుంటున్నారు. అది ప్రభుత్వ దృష్టికి వచ్చినదా? రీడర్ పోస్ట్, లెక్చరర్ పోస్ట్ ఖాళీగా ఉన్నాయి. అది కూడా ఎందుకు ఫిలప్ చేయలేదు?

* శ్రీ కె. రాజమల్లు: గతంలో చాలాసార్లు ఈ ప్రశ్న వచ్చినది. దీనిలో నికరంగా క్వాలిఫైడ్ హాండ్స్ లేనందువల్ల ఉన్నవారినే ఎప్పాయింట్ చేయడం జరిగింది. ఇద్దరికీ తగాదాలు ఉన్నాయని చెప్పారు. తగాదాలు ఉన్నమాట నిజమే. తగాదాలు నా దృష్టికి వచ్చినప్పుడు ఏమి యాక్షన్ తీసుకోవాలో ఆ యాక్షన్ తీసుకోవడం జరిగింది. ఇకముందు ఇటువంటి తగాదాలు ఉండవు అని మనవి చేస్తున్నాను.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:–యాక్షన్ తీసుకొన్నాము అంటున్నారు. ఆ ప్రిన్సిపాల్స్‌మీద ఏమి యాక్షన్ తీసుకొన్నారు. రీడర్, లెక్చరర్ పోస్ట్స్ ఖాళీగా ఉన్నవి యదార్థమేనా? ఎందుకు ఫిలప్ చేయలేదు? 100 బెడెడ్ హాస్పటల్ ,దీనికి ఎటాచ్‌డ్‌గా ఉండాలి గదా?

* శ్రీ కె. రాజమల్లు:–ఇప్పుడు 30 బెడ్స్ ఉన్నాయి. ఇంకా అదనంగా 30 బెడ్స్ పెంచితే యూనివర్సిటీవారు రికగ్నైజు చేస్తాము అని చెప్పారు. 100 బెడ్స్ అంటే చాలా ఖర్చు అవుతుంది. ఇంకో 30 బెడ్స్ శాంక్షన్ చేయబోతున్నాము. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ చాలా ఆలస్యంగా వచ్చినది కాబట్టి ఆలస్యంగానే ఎగ్జామినేషన్ చేయవలసి వచ్చింది. డబ్బు లేనప్పుడు మేము ఎట్లా చేస్తాము? అడ్మిషన్స్ కూడా వారి పర్మిషన్ వచ్చిన తరువాత చేస్తాము.

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:–1973 ఆగస్ట్ నుంచి అడ్మిషన్స్ రావడం లేదు.

* శ్రీ కె. రాజమల్లు:–గవర్నమెంట్ ఆఫ్ ఇండియా నుంచి పర్మిషన్ లేనిదే చేయలేదు. పర్మిషన్ ఆలస్యంగా వచ్చినది. వచ్చిన వెంటనే చేయడం జరిగింది.

శ్రీ. జె. దామోదరరావు:— పి. జి. సెంటర్ అంటే తమాషాకు, ఎక్స్‌పెరిమెంట్‌గా పెట్టిందా ప్రభుత్వం? దానితో సాధిస్తాము. మన దేశానికి లాభం అవుతుందని పెట్టిందా? ఇక్కడ నుంచి జామ్‌నగర్ పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌కి పోవడం జరిగింది. కాని డాక్టర్స్‌కు స్టడి లీవ్ యిచ్చినదా? ఇవ్వకపోతే ఎందుకు యివ్వలేదు?

* శ్రీ కె. రాజమల్లు:—ఏదైనా క్రొత్త విషయం తెలుసుకోడానికి పోస్ట్ గ్రాడ్యుయేషన్ కోర్సెస్ యివ్వబడుతున్నాయి గాని తమాషాకు కాదు. ఇక్కడ పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేనప్పుడు గుజరాత్‌కు వేరే ప్రాంతాలకు పోయినారు ఎంతోమంది. ఇప్పుడు మన దగ్గర ఉన్నాయి కాబట్టి పోవడానికి అభ్యంతరం యున్నది

శ్రీ జె. దామోదర రావు:—చేర్చుకోలేదు బైట రాష్ట్రాలకు పంపినప్పుడు స్టడి లీవ్ యివ్వడానికి ప్రభుత్వానికి వచ్చిన కష్టం ఏమిటి?

* శ్రీ కె. రాజమల్లు:—మన దగ్గర పోస్ట్ గ్రాడ్యుయేషన్ లేనప్పుడు గతంలో యివ్వడం జరిగింది. ఇప్పుడు అవసరం లేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—సెంట్రల్ గవర్నమెంట్ యిచ్చిన డబ్బుమీదే ఎందుకు ఆధారపడి ఉన్నారు? స్టేట్ గవర్నమెంట్ వైద్యానికి వేరే ఏమి పెడుతున్నది? హోమియోపతి, ఆయుర్వేదం పాస్ అయినాక రెండు మూడు సంవత్సరాల వరకు ఉద్యోగాలు దొరకడం లేదు. ఎమ్. బి. బి. ఎస్. చదివితేనే డాక్టర్ అనుకోవడం మన అడ్మినిస్ట్రేషన్‌లో అలవాటు అయిపోయింది. అది మరచిపోయి వీరికి ఎంకరేజుమెంటు చేయాలి.

శ్రీ కె. రాజమల్లు:—జనార్ధనరెడ్డిగారు పొరపాటు పడుతున్నారు ఎమ్. బి. బి. ఎస్. చదివిన వారినే డాక్టరు అనడం లేదు. ఎమ్. బి. బి ఎస్. చదివినవారు 1800 మంది రోడ్డుమీద ఉన్నారు. వారికి ఉద్యోగాలు లేవు. అదే మాదిరిగా ఆయుర్వేదంగాని, హోమియోపతిగాని, యునానిగాని అందరికి వుద్యోగాలు యివ్వాలని, గవర్నమెంట్ ఎంతమేరకు యివ్వగలుగుతుందో అంతవరకు యిస్తాము. వారు స్వంతంగా ప్రాక్టీసు చేసుకోవాలి.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—హోమియోపతి పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్స్ గుడివాడలో పెట్టడానికి ప్రపోజల్స్ వున్నాయా?

శ్రీ కె. రాజమల్లు:—ఆలోచనలో లేదు.

శ్రీ కె. రామచంద్రరావు:—తొందరగా అడ్మిషన్స్ యివ్వలేదని ఒప్పుకున్నారు. సెకండ్ బాచ్‌కి అడ్మిషన్ ఎప్పుడు యిస్తారు? క్వాలిఫైడు హొండ్సు మన స్టేట్‌లో కావలసినంతమంది వున్నప్పటికి యింతవరకు రీడర్ పోస్ట్, లెక్చరర్ పోస్ట్ ఎందుకు ఫిలప్ చేయలేదు? ఎప్పుడు ఫిలప్ చేస్తారు? ప్రిన్సిపాల్స్ తగాదా వారి దృష్టికి వచ్చినదని చెపుతున్నారు. వారిమీద యాక్షన్ తీసుకొని యిప్పటికైనా వున్న స్టూడెంట్స్‌కు ఎగ్జామినేషన్స్ కండక్ట్‌చేసి వారికి సరైన పద్ధతిలో విద్యాబోధన జరిగేటట్లు చూస్తారా?

శ్రీ కె. రాజమల్లు:—ఇదివరకే చూశాము. వారిద్దరిలో ఒక అతనిని షిఫ్ట్ చేయడం జరిగింది. వేకెన్సీలన్నీ త్వరలోనే ఫిలప్ చేస్తారా?

శ్రీ కె. రామచంద్రరావు:—సెకండ్ బాచ్ అడ్మిషన్స్ ఎప్పుడు యిస్తారు?

శ్రీ కె. రాజమల్లు:—త్వరలోనే అయిపోతాయి.

శ్రీ బి. రామశర్మ:—ఆ విధంగా పాస్ అయినవారికి వుద్యోగం యిచ్చే బాధ్యత ప్రభుత్వానికి లేదు అన్నారు. గ్రామాలలో ప్రాక్టీసు ఏర్పాటు చేసుకుంటే వారికి అవసరమైన సహాయ సహకారం అందించడానికి ప్రభుత్వం సిద్ధంగా వున్నదా?

శ్రీ కె. రాజమల్లు:—అటువంటి సహకారం తప్పనిసరిగా దొరుకుతుంది.

శ్రీ పి. సన్యాసిరావు:—జాయిన్ చేసుకొన్న విద్యార్థులకు పుస్తకాలు రాలేదుట. పుస్తకాలు వచ్చేనరకు ఆ విద్యార్థులు చదువుకుంటున్నారా? అనుకొన్న టైమ్‌లో టెక్స్ట్ బుక్స్ రాకపోతే మాసి కాపి కొట్టడానికి అవకాశం యిచ్చేవారు మీరేనా లేక మరెవరైనానా?

శ్రీ కె. రాజమల్లు:—ఇక్కడేకాదు. హోల్ ఇండియాలో వున్న కాలేజస్‌లో వున్నది యిది. నికరప్పైన టెక్స్ట్ బుక్స్ లేవనే ఆందోళన పడుతున్నారు. దానిని గురించి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా కమిటి నిర్ణయం చేశారు. టెక్స్ట్ బుక్స్ కూడ త్వరలోనే డిసైడ్ చేయబోతున్నారు.

శ్రీ పి. శ్రీరామమూర్తి:—మంత్రిగారు వుద్యోగాలు యిచ్చే బాధ్యత ప్రభుత్వానికి లేదన్నారు. హాఫ్ ఎ మిలియన్ జాబ్ స్కీమ్‌లో వన్ యియర్ కొంతమంది డాక్టర్లు వెడితే ఎంప్లాయిమెంట్ ఎక్స్చేంజి ఆఫీసర్ ఎంప్లాయిమెంటు నుంచి ఆ లిస్ట్ తొలగించి వేశారు. ఒక సంవత్సరం తరువాత హాఫ్ ఎ మిలియన్ జాబ్స్ కొరకు వెళ్లిన వారికి తిరిగి జాబ్ యివ్వడం లేదు. 70 వ సంవత్సరం తాలూకు బాచ్‌వారికి వుద్యోగాలు యిస్తామని మంత్రిగారు చెపుతున్నారు. వీరికి ముందు ప్రిఫరెన్స్ యిస్తారా?

శ్రీ కె. రాజమల్లు:—ఏ మేరకు మనకు వుద్యోగావకాశాలు వున్నా తప్పనిసరిగా బాచ్ వైజు యియర్ వైజు జరిగింది. యిస్తున్నాము. హాఫ్ ఎ మిలియన్ ప్రోగ్రామ్‌లో కూడ ఎన్ని వుద్యోగాలు యిస్తే అన్నీ తప్పనిసరిగా యిస్తాము,

8–50 శ్రీ పి. శ్రీరామమూర్తి:—ఎంప్లాయిమెంట్ నుంచి ఎలిమినేట్ చేశారు.

శ్రీ కె. రాజమల్లు:—అది ఆలోచిస్తాము.

శ్రీ జె. దామోదరరావు:—మెట్రిక్యులేషన్‌కు, హెచ్. ఎస్. సి. కి మారినట్లే ప్రతి సంవత్సరం డాక్టర్ కోర్స్‌కు, పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్స్‌కు టెక్స్ట్ బుక్స్ మారుతాయా? ఇన్ని సంవత్సరాలు అయినా కూడ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుకు ఎట్లా వుండాలి అనేది నిర్ణయం చేసుకోలేదా? ఆ కమిటి నిర్ణయం చేస్తేనే గాని సిస్టమ్ ఆఫ్ ఎడ్యుకేషన్ తెలియదా? పోస్ట్ గ్రాడ్యుయేట్ సెంటర్‌ను యింత నిర్లక్ష్యం చేయడం

అంటే చాల ఘోరమైన విషయం, ఇది దేశవ్యాప్తంగా యున్నది. మన రాష్ట్రంలోనే కాదు. ఏడవ తరగతి, 10 వ తరగతికి మారినట్లుగా టెక్స్ట్ బుక్స్ డాక్టర్ కోర్స్‌కు కూడ ప్రతి సంవత్సరం మారుతాయా?

శ్రీ కె. రాజమల్లు:—నికరమైన టెక్స్ట్ బుక్స్ లేవు. అనేక పుస్తకాలు వేరు వేరుగా చదువుకోవాలి. అథారిటేటివ్ బుక్స్ లేవని మనవి చేయడం జరిగింది. ఆల్ ఇండియా ఫినామినా. మన దగ్గరే కాదు. పి. జి. కోర్స్‌లో ప్రత్యేకంగా ఔషధం గురించి రీసర్చి చేయడానికి ముందుకు పోతారు కాబట్టి దానికి ప్రత్యేకంగా యిదేది అక్కర లేదు.

శ్రీ యం. నాగిరెడ్డి:—టెక్స్టు బుక్స్ లేవు అంటున్నారు. కనీసం నోట్సు లాగా తయారుజేసి—సైక్లోస్టయిల్డ్ పేపర్స్‌గా నయినా ఏమైనా యిస్తున్నారా? లేకపోతే వారేదో చెబుతూవుంటే, వీరేదో వినిరావడమేనా?

శ్రీ కె. రాజమల్లు:—నాగిరెడ్డిగారు చెప్పిన ప్రకారమే ఇప్పుడు నడుస్తున్నది.

శ్రీ జె. రామచంద్రరావు:—వారికి సిలబస్ యింతవరకు డిస్క్రయిబ్ కాలేదు. పోస్టు గ్రాడ్యుయేట్ సెంటరుకు సెపరేట్ బోర్డు ఏర్పాటుచేసి, 73లో బాచ్ ఎడ్మిషన్ అయినప్పటికి, ఇంతవరకు సిలబస్ డిసైడ్ కాకపోతే వారేమి చెయ్యాలి? సిలబస్ లేకుండా వారికి విద్యాబోధన ఎట్లా జరుగుతున్నది.

శ్రీ కె రాజమల్లు:—చెప్పాను. సిలబస్ నికరంగా వారు డిసైడ్ చేశారు. అది కూడా నోట్సు రూపేనా వారికి సప్లయ్ చేయడం జరుగుతున్నది.

## FUNCTIONING OF X-RAY UNITS IN KING GEORGE HOSPITAL, VIZAG.

315—

* 5645 Q—Sri Nallapareddi Sreenivasul Reddi: Will the Minister for Health and Medical be pleased to state:

(*a*) whether it is a fact that deep X-Ray units in the King George Hospital at Visakhapatnam are not functioning since four years;

(*b*) whether it is also a fact that Cabinet theraphy, X-Ray units, cobalt theraphy units are also out of order since a long time;

(*c*) whether it is also a fact that the work in the Radiology ward and Neurology and Neuro Surgery Wards has come to stand still due to the same; and

(*d*) whether it is also a fact that a situation has arisen due to which treatment cannot be given even to the cancer patients?

Sri K. Rajamallu:

(*a*) Yes Sir. It is a fact.

(*b*) The Cobalt Therapy Unit was out of order during the period from 3rd October 1974 to 19th October 1974 due to failure of Air-

Compressor Unit and the Unit was restored to working order with effect from 20th October 1974.

(*c*) The Neuro Surgical X-Ray investigation work could not be done due to break down of 200 M. A. X-Ray unit but the same is being attended to on the 700 M. A. X-Ray Unit.

(*d*) The treatment for cancer patients was not interrupted except for a few days from 3rd October 1974 to 19th October 1974 when the cobalt '60 Unit was out of order due to the failure of Air-Compressor of the Cobalt Unit.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—దీనిలోనే రాజమల్లు గారికి విశాఖపట్నం కింగ్ జార్జ్ హాస్పిటల్‌పై సవతితల్లి ప్రేమ వున్నట్లు ఖచ్చితంగా అర్థమవుతున్నది. నాలుగు సంవత్సరాలుగా డీప్ ఎక్స్‌రే విభాగాలు అక్కడ పని చేయకుండా వుంటే ఎందుకు రిపేరు చేయలేక పోయినారు? ఇప్పటికీ ఎందుకు రిపేరు కాలేదు? తరువాత, న్యూరో సర్జరీకి సంబంధించిన పరికరాలు బ్రేక్‌డౌన్ అయినట్లు చెబుతున్నారు, ఇప్పటికి కూడా అవి సరి చేయలేదు. రిపేరు కాలేదని వారే ఒప్పుకుంటున్నారు. కాన్సర్ రోగులకు కూడా కొద్దికాలం పాటు ట్రీట్‌మెంట్ యివ్వలేని దుస్థితిని విశాఖపట్నం హాస్పిటల్‌లో క్రియేట్ చేశామని కూడా ఒప్పుకుంటున్నారు. దానికి బాధ్యులు ఎవరు? ఎందువల్ల యింత నిర్లక్ష్యం చేశారు? ఇన్ని సంవత్సరాలపాటు పరికరాలు పనిచేయకపోతే ప్రభుత్వం ఎందుకు దీనిపై శ్రద్ధ వహించలేక పోయింది?

శ్రీ కె. రాజమల్లు:—వున్నపరిస్థితి—నిజం చెబితే నేరం అయితే ఎట్లా? నిజమే. చాలా కాలంగా......

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్ రెడ్డి:—మీరు నేరం చేసినట్లుగా ఒప్పుకుంటున్నారు. ఆ నేరానికి కారణమేమిటి?

శ్రీ కె. రాజమల్లు:-అక్కడ ఒక్కచోటనే కాదు, ఇటువంటి ఇంపార్టెంట్, సాఫిస్టికేటెడ్ మెషినరీ, ఎక్విప్‌మెంట్ తీసుకొచ్చి పెట్టినప్పటికి, వాటిని ఎటెండ్ చేయడానికి-రిపేర్ చేయడానికి ఎర్రైన, సక్రమమైన స్టాఫ్‌నుకూడా ఎప్పాయింట్ చేయడం జరగలేదు. ఎందుకు జరగలేదో, నేను చూశాను. అజాగ్రత్త జరిగిన మాట నిజమే. ఇటువంటివి ఎక్కడెక్కడయితే, పని చేయకుండా మెషిన్స్ వున్నాయో వాటిని రిపేరు చేయడానికి, వాటికి కావలసిన సిబ్బంది—టెక్నిషియన్స్ ఎవరు కావాలో వారిని, కొంతమందిని ట్రెయినింగ్‌కు కూడా పంపించడం జరిగింది. ఇకముందు ఇటువంటి ఇబ్బందులు లేకుండా చూడడానికి అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది.

శ్రీ ఎస్. అమరనాధరెడ్డి:—ఇదేవిధంగా, ఉస్మానియా హాస్పిటల్‌లో, గత మాసంలో అయిదు ఎక్స్‌రేస్—సర్వ్యుయికిల్స్...కు సంబంధించి తీస్తే ఒక్క ఎక్స్‌రేలో ఏమీ కనబడలేదు. ఉస్మానియా హాస్పిటల్‌లో అన్నీ పనిచేయడం లేదని తెలిసింది. తరువాత, వేలూరు హాస్పిటల్‌కు పోయి నేను ట్రీట్‌మెంటు తీసుకోవలసిన దుస్థితి ఏర్పడింది. ఉస్మానియా హాస్పిటల్‌లో కూడా అయిదు ఎక్స్‌రే ప్లాంట్స్ పని చేయడంలేదనే విషయం మంత్రిగారి దృష్టికి వచ్చిందా? వస్తే, దానికి మీరు తీసుకోవలసిన చర్యలు ఏమిటి? మీరు ఏమిటి చేస్తున్నారు?

శ్రీ కె. రాజమల్లు:—శ్రీనివాసుల్‌రెడ్డిగారి ప్రశ్నకు నేను మనవి చేశాను. ఈ ఒక్క ప్రాంతంలోనే కాదు, ఇటువంటివి అనేకచోట్ల - పెద్ద పెద్ద హాస్పిటల్స్‌లో ఇటువంటి పరిస్థితి ఏర్పడింది కాబట్టి, దేనికి సరియైన సిబ్బందిలేక, ఎటెండ్ చేయకపోవడంవల్ల ఈ మాదిరిగా జరుగుతున్నది అందుకని, వెంటనే డి. యం. యిన్. ను ఇతర పెద్ద ఆఫీసర్లును పిలిచి, వారితో డిస్కస్ చేసి, ఫలానా మెషిన్ రిపేర్ చేయడానికి ఫలానా వారు కావాలి అని అంటే వెంటనే కొంతమందిని ట్రెయిన్ చేయడానికి, బడ్జెటులో కూడా కొంత ప్రొవిజన్ పెట్టి, బొంబాయి వేరే ప్రాంతాలకు వారిని ట్రెయినింగ్‌కు పంపించడం జరిగింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—అసలు ప్రభుత్వ దృష్టికి ఈ ప్రశ్న వస్తేనే తెలిసిందా? లేక అంతకుముందే తెలిసిందా? అంతకుముందే తెలిసివుంటె ఎందుకని యింత వరకు ఎటెండ్ కాలేదు? నాలుగు సంవత్సరాలనుంచి ఎందుకని సిబ్బందిని నియమించలేక పోయినారు? లేబరేటరీస్ అన్నీ మూతపడిన పరిస్థితి ఎచ్చింది? కింగ్ జార్జి హాస్పిటల్‌లో, మీరు ఎడిషనల్ స్టాఫ్‌ను ఎందుకు ఎప్పాయింట్ చేయలేక పోయినా శ్రద్ధ తీసుకుని వాటిని ఎందుకు మరమ్మతు చేయలేక పోయినారు?

శ్రీ కె రాజమల్లు:—గౌరవ సభ్యుల ప్రశ్న నిన్నగాక మొన్న వచ్చింది ఏడాది క్రిందటనే ఈ విషయం మా దృష్టికి వచ్చినప్పుడు సరియైన ఏక్షన్ తీసుకోవడం జరిగింది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—ఇటీజ ఎ హైలీ డిప్లొరబుల్ థింగ్. అనేక హాస్పిటల్స్‌లో ఈ విధంగా సిక్ మెషినరీ వుంది. లాక్స్ వర్త్ ఆఫ్ మెషినరీ సిక్ అయి పోయి వుంటే చూసే దిక్కులేదు. ఆ డైరెక్టొరేట్ సరియైన శ్రద్ధ తీసుకోవడంలేదు. కాకినాడ హాస్పిటల్‌లో మోర్ దాన్ వన్ ఇయర్ క్రిందటే -ఈ కోబాల్ట్ యూనిట్ ఫెయిల్ అయిందని, అది బియాండ్ రిపేర్ అని చెబితే, చీఫ్ మినిస్టరుగారు డిస్ట్రిక్టు లెజిస్లేటర్ కాన్ఫరెన్స్‌లో-ఏడెనిమిది నెలల క్రిందట-వోపెన్‌గా సెక్రెటరీతో చెప్పడం జరిగింది ఇది టీచింగ్ ఇన్‌స్టిట్యూషన్ అని కూడా చెప్పడం జరిగింది. ఇంతవరకూ దిక్కులేదు. దానిగురించి శ్రద్ధ తీసుకుంటారా?

శ్రీ కె. రాజమల్లు:—వెంటనే శ్రద్ధ తీసుకోవడం జరిగింది. నేను ఇక్కడనుంచి ట్రంకాల్‌చేసి అక్కడి సూపరింటెండెంట్‌తో మాట్లాడడం జరిగింది, ఎందుకట్లా జరిగింది, ఎందుకు వెంటనే రిపేర్ చేయలేదు? అని, నిజం చెప్పాలంటే—ఇందులో కొంతమంది, నేను కాకినాడ పోయినప్పుడు పర్సనల్‌గా ఎగ్జామిన్ చేశాను—కొంతమంది హాస్పిటల్‌లోనే వున్నారు, బయట ఎవరయితే ప్రాక్టీసు చేస్తున్నారో ఎక్కువమంది పేషెంట్సు వారి వద్దకు పోవాలని, ఇక్కడ మెషినరీ మంచిగా ఉన్నప్పటికి కూడా ఏదో ఒకటి తీసి దాచివేయడమో, లేక మెషినరీ పాడు చేయడమో చేస్తున్నారు. నేను వెంటనే సీరియస్ యాక్షన్ తీసుకోమని చెప్పాను.

శ్రీ వి. బి. తిరుమలయ్య:—కొంతమందిని ట్రెయినింగ్‌కు పంపించామన్నారు, వారిని ఎక్కడికి పంపించారు? వారు ఎప్పుడు తిరిగి వస్తారు? వారిని ఎక్కడెక్కడ ఎప్పాయింట్ చేస్తున్నారు.

*శ్రీ కె. రాజమల్లు:—బొంబాయికి పంపించామని చెప్పాను. ఆరు నెలల్లో వారు ఎస్తారు.

*శ్రీ పి. శ్రీరామమూర్తి:—మంత్రిగారు చెప్పారు కాకినాడలో వారు వెరిప్పై చేసేటప్పుడు ఈ ఎక్స్‌రే ప్లాంట్‌లో కొద్దిగా తీసి, బయట ప్రాక్టీసుచేసే డాక్టర్లు చాలామందివున్నారు అని. ఇది ప్రతి దగ్గరా జరుగుతున్నదే. ఇటువంటి వారిని దూర ప్రాంతాలకు ట్రాన్స్‌ఫర్‌చేసి, సక్రమంగా పనిచేసేవారిని అక్కడవేసి జాగ్రత్తగా చూడ వలసిన బాధ్యత ప్రభుత్వానిది కాదా?

*శ్రీ కె. రాజమల్లు:—దూర ప్రాంతాలకు వేస్తే పదిమంది ఎం. ఎల్. ఎస్ వచ్చి నా ప్రాణాలు తీస్తున్నారు. అయినా వారి మాట వినడంలేదు, నేను చేసేది చేస్తున్నాను.

*శ్రీ ఎం. నాగిరెడ్డి:—సంవత్సరం క్రిందటనే కనుక్కున్నామన్నారు. సంవత్సరం క్రిందట కనుక్కున్నా ఏమీ కాలేదు, నేను మధ్యన సోవియట్ రష్యా పర్యటనకు వెళ్లిన సమయంలో కాన్సర్ హాస్పిటల్ ఒకటి చూశాము. కాన్సర్ పేషెంట్సును ఎంత జాగ్రత్తగా చూస్తారంటే డాక్టర్‌వద్ద టెలివిజన్ పెట్టుకుని ప్రతి నిమిష నిమిషానికి పేషెంటును చూడడం జరుగుతున్నది. మనకు అంత చెయ్యలేకపోయినా, కనీసం వున్న మెషినరీనయినా సరిగా వుంచే పరిస్థితి లేకపోతే ఎట్లా? గుంటూరు హాస్పిటల్‌లో కూడా అట్లాగా వుంది. వాటిని సరిగా పని చేయించలేరా?

*శ్రీ కె. రాజమల్లు:—నాలుగయిదు సంవత్సరాల క్రిందటి వరకూ ఈ కాన్సర్ పేషెంట్సును ట్రీట్ చెయ్యడానికి లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ మనకు లేదు. మొన్ననే, రెండు మూడు సంవత్సరాల క్రిందటనే కొబాల్ట్ యూనియట్ రావడం జరిగింది, కెథో ట్రాన్ యూనిట్ రాబోతున్నదీ. ప్రతి హాస్పిటల్‌కు లేటెస్ట్ ఎక్విప్‌మెంట్ సప్లయ్ చేయాలని ఆలోచన చేస్తున్నాం.

*శ్రీ పి. సన్యాసిరావు:—మంత్రిగారు అధికారంలోకి రాగానే చాలా ప్రసంగాలు చేశారు. ఎంతచెప్పినా, దానికీ ఆచరణకూ చూస్తే విశాఖపట్నంలో విషయం వారికి తెలును ఆ ప్లాంట్ పనిచేయడలేదని వారే చెప్పారు. చాలా బాగుంది దానివల్ల ఎంతమంది రోగులకు నష్టం జరిగింది? ఎంతమంది చనిపోయారు? ఆ విధంగా చని పోవడానికి బాధ్యులు మీరా, కాదా? ఆ డామేజ్ మీరు యిచ్చుకోవలసిన బాధ్యత వుందా, లేదా? రెండవది వారే అంటున్నారు ఎక్స్‌రె ప్లాంట్ పనిచేయకుండా కొన్ని తీసివేసి అది వారివారే అయివుంటారు, లేకపోతే వారికి తెలియదుగదా తీసివేసి, ప్రైవేట్ ఎక్స్‌రే ప్లాంట్‌లో చేస్తున్నారు అని మీకు అది తెలిసివుంటే ఎందుకు చర్య తీసుకోలేదు? మీరు ప్రజలకు అన్యాయం చేస్తున్నారా, లేదా? అని అడుగుతున్నాను. మూడవది మా పార్టీ కామ్రేడ్ కాన్సర్‌తో బాధపడుతువుంటే ఎక్స్‌రే తీయకముందు తెల్లగా గ్లాసులో కలిపి యిస్తారు బేరియం మీల్ అది లేక నాలుగురోజులు తియ్యక, డాక్టర్లు ఫలానా హాస్పిటల్‌లో వున్నది వెళ్లండి అంటున్నారు, ఎందుకు ఈ మంత్రిగారు? ఎందుకు ఈ హాస్పిటల్స్? మీరు చేసే పరిపాలన ఏమిటి? అని అడుగుతున్నాను.

*శ్రీ కె. రాజమల్లు:—పేషెంటు చచ్చిపోతే సన్యాసిరావుగారు మా దృష్టికి, గవర్నమెంటు దృష్టికి తీసుకురాలేదు. అందువల్ల అన్యాయం వారు చేశారు. వారు స్టాఫుకు సంబంధించిన మనుషులు. వారి మనుషులూకాదు, మా మనుషులూ కాదు. తప్పుచేసినవారి మీద యాక్షను తీసుకుంటాము. 9 00

*శ్రీ పి. సన్యాసిరావు:—తప్పు చేసినవారికేమీలేదు, తప్పు చేయనివారిని ట్రాన్స్ఫరు చేస్తున్నారు 8 నెలలలోపంనే. కావాలంటే నేను ఋజువు చేయగలను.

(జవాబు లేదు)

Sri C. V. K. Rao: "Whether it is also a fact that Cobalt therapy, X-ray Units, Cobalt Therapy Units are also out of order since a long time" ఆంధ్ర ప్రదేశ్ కాబినెట్ థెరపీని యిక్కడ ప్రయోగం చేస్తున్నారు. దీనిని అక్కడ పేషంట్సు మీదకూడా ప్రయోగం చేస్తున్నారా? కాకినాడలో మెషీన్ పాడు చేస్తున్నారు, బయట ప్రాక్టీస్ చేసుకోడాని వీలుగా అనేది అన్‌కాల్ట్ ఫర్ ఎక్యుజేషన్ అవుతుంది. నేను కాకినాడనుంచి వచ్చిన ప్రతినిధిని. నేను ఆయనకు ఉత్తరం వ్రాశాను అక్కడ మెషీను సరిగా పనిచేయడం లేదని దానికి సమాధానం యివ్వకుండా మంత్రి హెూదాలో వున్నవారు ఈ విధంగా నింద వేయడం తగదని హెచ్చరిస్తున్నాను. కాకినాడ విజిట్‌చేసి ఆ విషయం ప్రూవ్ చేయమని నేను మంత్రిగారికి సవాలు చేస్తున్నాను, వారు అంగీకరిస్తారా?

He has accused that the machine inside the hospital has been spoiled deliberately with an intention that outside doctors may practise. That is a serious accusation on service men; if that is true will the Minister visit Kakinada to prove it.

* Sri K. Rajamallu: I have already initiated action.

*శ్రీ జె. దామోదరరావు:—ఎక్స్-రే ప్లాంట్స్ చాలావరకూ ఫెయిలయినాయి అది గుర్తించాము అన్నారు మంత్రిగారు. ఎన్ని ప్లాంట్సు ఫెయిలయినాయి? జగిత్యాలలో కూడా నాలుగు సంవత్సరా క్రితం ఒక ప్లాంటు ఉండేది. అదికూడ మూతపడి వున్నది. స్టాపు ఉన్నది, జీతాలు తీసుకొంటున్నారు. కాని ఎక్స్‌రేలు తీయడంలేదు ఇటువంటి దౌర్భాగ్యస్థితిలో ఎన్ని ఎక్స్‌రే ప్లాంట్సు మన రాష్ట్రంలో వున్నాయి దానిని గురించి ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

*శ్రీ కె. రాజమల్లు:—నంబరు నా దగ్గరలేదు కాని కొన్ని హాస్పిటల్సులో నేను చూచినచోట్ల ఎందుకు పని చేయడంలేదు అంటే చిన్నపార్టు లేదని చెప్పడం జరిగింది ఇటువంటివి ఎన్ని వున్నాయని అడిగాను. సరైన స్టాపు లేదు ఉన్నట్లయితే వెంటవెంటనే రిపేర్సు చేయడానికి అవకాశం ఉండేది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—ఇది వేళాకోళంగా నవ్వుకోవలసిన విషయం కాదు. మంత్రిగారు నవ్వుతున్నారు. నాలుగు సంవత్సరాలనుండి రిపేరులో ఉందంటున్నారు. కనీసం 16 రోజులుగా కాన్సర్ పేషంట్సుకు ట్రీట్‌మెంటు లేదన్నారు ఏ హాస్పిటలు చరిత్రలోనూ యిట్లా జరిగివుండదు. విశాఖపట్టణములోని కింగ్ జార్జి హాస్పిటల్

టీచింగ్ హాస్పిటలు కూడా మంత్రిగారు సన్యాసిరావుగారడిగిన ప్రశ్నకు నవ్వి సరిపెడుతున్నారు ఇది సాధారణ మైన విషయం ఏప్రిల్ మొదటివారంలో మంత్రిగారు విశాఖపట్టణం కింగ్ జార్జ్ హాస్పిటలుకు వెళ్ల లేబరేటరీలు చెక్ చేసి చెడిపోయిన పరికరాలను రిపేరు చేయించడానికి ఏర్పాటు చేస్తారా? మాకు వారి డి. ఎం. ఎస్. మీద నమ్మకంలేదు మంత్రిగారే స్వయంగా వెళ్లి సెట్‌రైట్ చేస్తారా?

శ్రీ కె. రాజమల్లు:—నేను మొన్ననే వెళ్లి చూచాను ఆర్డర్సు వేశాను చాలా త్వరగా వాటికి రిపేరు కావాలని చెప్పాను 3–10–74 నుంచి 19–10–74 వరకూ ఈ 16 రోజులయాకూడా అసలు ట్రీట్‌మెంటు లేకుండా పోలేదు. కోబాల్ట్‌యూనిట్ ఉండె.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- బ్రేక్ డౌన్ అయివుంటే యిప్పటికికూడ రిపేరు కాలేదు.

* Sri K. Rajamallu: The equipment has gone out of order in July 1971 due to breakdown of tube for which the original suppliers (Philips) at Madras advised replacement at a cost of Rs. 18,000 and Government sanction was obtained; the quotation was later revised to Rs. 20,595 by the firm because there was some difficulty with regard to the insert-tube. అదికూడ శాంక్షను చేశారు అవి వచ్చిన తరువాత క్రొత్త యూనిట్ సక్రమంగా పనిచేయలేదు. మదరాసు పంపించారు వారు టెక్నిషియన్సును పంపించారు మొన్న లేటెస్ట్‌గా అది బాగుపడింది

* Sri Syed Hasan: The Minister has said that he has gone to see the machines. I wanted to know if he is a technician and if by his magic touch they will be put in working order. During the budget discussion it was suggested that workshops at different places be set up so that these difficulties would not arise. What has he done about it?

* Sri K. Rajamallu: I have already answered the question; probably the member was not present then. If things could be done by magic touch why should we have this Legislature.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—మంత్రిగారు అనవసరంగా తొందరపడుతు న్నారు కోప్పడుతున్నారు పరికరాల రిపేర్సు గురించి హసన్‌గారు ప్రశ్నవేస్తే వారు కోప్పడితే ఎట్లా?

శ్రీ కె. రాజమల్లు:—కోపంకాదు పశ్నలు ట్విస్ట్‌చేసి అడుగుతున్నారు నేను సమాధానం చెప్పాను.

Mr. Speaker: Anyway this has been out of order for the last 4 years; it is unfortunate.

* Sri Rajamallu: I have agreed.

Mr. Speaker: And there appears to be no remedy. Even after the question nothing has happened.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—సి. వి. కె. రావుగారు అడిగిన దానిమీద నేను విజిట్ చేశానన్నారు మంత్రిగారు. నాలుగు సంవత్సరాలనుంచి ఎక్స్‌రే ప్లాంట్సు రిపేరులో వున్నాయి కాబట్టి యివి చెడిపోతే మదరాసుకు పంపించడం నెలలతరబడి టైము వృథా కావడం కంటే పేషెంట్సును ఈ విధంగా చంపడం కంటే మనదగ్గరనే వర్కుషాపు ఎందుకు పెట్టుకోకూడదు?

*శ్రీ కె. రాజమల్లు:—టెక్నీషియన్సు ట్రెయినింగు ఇచ్చినవారితో ఒక సెల్ క్రియేట్ చేస్తామని మనవిచేశాను. ఆవిధంగా చేస్తాము.

### RAISING THE HEIGHT OF GUBBALAMANGI DAM IN BHADRACHALAM DIVISION

316—

*5130 Q.—Sri Mohd. Rajab Ali: Will the Minister for Medium Irrigation be pleased to state;

(*a*) the reasons for not raising the height of the Gubbalamangi Dam in Bhadrachalam division;

(*b*) the amount of Expenditure being incurred for the construction of the entire Dam;

(*c*) the extent of ayacut that will be irrigated after the level of the water has come down due to the reduction of height of the Dam; and

(*d*) when cultivation will be started under this Dam?

Sri A. Venkata Reddy:

(*a*) The Chinnagubbalamangi Project is constructed with a F.R.L. at 237.00 to irrigate an ayacut of 2,550 acres. The present capacity is considered sufficient for the proposed ayacut and so, there is no need for raising the Dam further.

(*b*) The expenditure incurred on the project is Rs. 14.50 lakhs.

(*c*) The Dam is constructed to the sanctioned height to irrigate an ayacut of 2,550 acres.

(*d*) The water was let out to the ayacut in the year 1971. The ayacut developed so far is 1927 acres.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—గుబ్బలమంగి వాగు క్రింద మొట్టమొదట ఎంత ఎత్తున కట్టాలి అనుకున్నారు? నరసాపురం, రెడ్డిపాలెం, చూరువాక వరకు రావాలి అనుకున్నారు కదా. ఇప్పుడు రావడంలేదు. ఇప్పుడున్న ఎత్తు ప్రకారం 2550 ఎకరాలకు వస్తుంది అనుకుంటే 1900 ఎకరాలకు మాత్రమే వస్తున్నది. వాటికి కూడా సరిపోయినంతగా రావడం లేదు. ఆనకట్ట ఎత్తు రైజ్ చేయవలసిన అవసరం దీనిని పునఃపరిశీలనచేసి మొట్ట మొదట ఎంత ఎత్తు కట్టాలి అనుకున్నారో అంతా కడతారా?

శ్రీ జె. వెంగళరావు:—దీనిని మొదట మీడియం ఇరిగేషన్ ప్రాజెక్టుగా తీసు కోవాలి అనుకున్నారు. అందువల్ల ఆలస్యం అవుతుందని మైనర్ ఇరిగేషన్ క్రింద కంప్లీట్‌చేసి 2500 ఎకరాలకు చేయాలి అనుకున్నారు. ఇప్పుడు 1900 ఎకరాలకు

వచ్చింది. మిగతాది కూడా అవుతుంది. మీడియం ఇరిగేషన్ క్రింద ప్రస్తుతం ప్లాన్‌లో ఆలోచించడం లేదు.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:—వాటర్ కెపాసిటీ ఉన్నప్పటికి తగ్గించారు. తరువాత ఐనా మీడియం ఇరిగేషన్ క్రింద తీసుకుని ఎక్కువ ఆయకట్టు రావడానికి తగిన నిధులు కేటాయిస్తారా? అది ఏజెన్సీ ఏరియా.

శ్రీ జె. వెంగళరావు:—నాకు తెలుసు మీకంటె ఎక్కువే తెలుసు. మీడియం ప్రాజెక్టు అంటే పిడబ్ల్యుపిసి పర్మిషన్ తీసుకోవాలి. అప్పుడు ఆలోచనచేయాలి.

## CULTIVABLE LAND IN THE TAKEN OVER ZAMINDARI ESTATES AND INAMS.

317—

* 6050 Q—Sri P. Janardhan Reddy: Will the Minister for Revenue be pleased to state;

(*a*) whether it is not a fact that there are lakhs of acres of cultivable land in the taken over Zamindari Estates and Inams;

(*b*) whether it is also not a fact that all this land is teimed as forest land due to insufficient revenue data;

(*c*) the acreage available in each of the districts under this category; and

(*d*) the period by which the said category will be taken over by the Government?

* Sri P. Narasa Reddy:

(*a*), (*b*) (*c*) and (*d*): Lands classified as assessed or un-assessed wastes in the taken over estate villages are available for assignment.

The lands with thick Forest growth are classified as forest land and in most of the cases such forest lands have been handed over to the Forest Department. But where there is thin forest growth and not required by the Forest Department, such lands are classified as forest porambokes lying under the control of Revenue Department. There is no question of classifying any lands as forest lands due to insufficient Revenue Data.

The particulars as to the exact district wise extents of such lands are not readily available.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:—అన్ని జిల్లాలలోను పని ఎందుకు పూర్తి చేయలేదు? ఫారెస్టు వారికి అప్పగించవలసిన అవసరం ఏమిటి?

* Sri P. Narasa Reddy: Wherever there is thick growth, under the Forest Act, the Forest Department is entitled to notify. We only try to see that the interests of persons in patta lands are not affected. Wherever there is thick vegetation, the Forest Department can take over.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—1956 లో ఈనాం ఎబాలిషన్ చట్టం పాసైనప్పటికి ఇప్పటికి అమలులోనికి రాలేదు. ఈ సమావేశంలోనే సవరణలు తెస్తామని నరసారెడ్డిగారు చెప్పారు. మనకు 29, 31 తారీఖులు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఆ రెండు రోజులలోను సవరణ చట్టం తీసుకువస్తారా? లేకపోతే మరల ఆరు నెంలో సంవత్సరమో గడిచిపోతుంది. ఇంతవరకు రైత్వారీ పట్టాలు ఇవ్వకపోతే ఎంతవరకు న్యాయం? ఎష్యూరెన్స్ ఇస్తారా?

*శ్రీ పి. నరసారెడ్డి:—ప్రయత్నం చేస్తున్నాం. అంతా సిద్ధంగానే ఉంది. **9-10**

## VIGILANCE CELL IN CO-OPERATIVE DEPARTMENT

318—

* 6029 Q.—Smt. J. Eashwari Bai.—Will the Minister for Co-operation be pleased to state;

whether there is any proposal with the Co-operative Department to open a Vigilance Cell to keep an eye on the activities of the Societies and their indulgence in mal-practices and misappropriations?

Sri B. Subba Rao: Yes Sir. The proposal of the Registrar of Co-operative Societies is under consideration of the Government.

శ్రీ కుడుపూడి ప్రభాకరరావు:— ఈ ఆలోచన ఎప్పుడు ప్రారంభమైనది? ఆలోచన అంతం ఎప్పుడు అవుతుంది?

శ్రీ బి. సుబ్బారావు:—రిజిస్ట్రారును ప్రపోజలు అడిగాము. వారు వారం రోజుల క్రితం పంపారు. ప్రభుత్వం ఎగ్జామిన్‌చేసి త్వరలోనే నిర్ణయం తీసుకుంటాము.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:—మిస్‌ఎప్రొప్రియేషన్ బట్టి సెల్ క్రియేట్ చేయడం అవసరమని భావిస్తున్నారా? అటువంటి కేసులు ఎన్ని వున్నాయి? నూటికి నూరు వున్నాయా?

శ్రీ బి. సుబ్బారావు:—ఇప్పటికి 900 కేసులున్నాయి. ఒక కోటి రూపాయిలవరకు మిస్‌ఎప్రొప్రియేషన్ వుంది. ప్రభుత్వం ఎగ్జామిన్ చేస్తున్నదని మనవి చేసాను.

శ్రీ జె. దామోదరరావు:—సహకార ఉద్యమంద్వారానే పురోభివృద్ధి సాధించాలి అనుకుంటున్నాము. మన సహకార వ్యవస్థ మొత్తం సున్నా చుట్టే వ్యవహారంగా వుంది. నిందితులపై కఠినంగా చర్య తీసుకోకపోతే ముందుకు పోలేకుండావున్నాం ఈ సమస్యను గుర్తించారా? ఎన్ని సంవత్సరాల క్రితం గుర్తించారు? ఇప్పుడైనా అవసరం గుర్తించి ఆలస్యం చేయకుండా ఎన్నికల లోపల సెల్ ఏర్పాటు చేస్తారా?

శ్రీ బి. సుబ్బారావు:—రిజిస్ట్రారును అడిగాం. వారం రోజుల క్రితం ప్రపోజలు వచ్చింది. త్వరలోనే నిర్ణయం తీసుకుంటాం.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—నేను ప్రశ్న పంపి ఆరు నెలలైనది. ఇప్పుడుకూడా ఆలోచనలోవుంది అంటున్నారు. ఈ సెల్‌ను పెట్టడానికి స్పెసిఫిక్‌గా టైం లిమిటెడ్ పెడతారా?

శ్రీ బి. సుబ్బారావు:—డి. ఎస్. పి. ఇద్దరు ఎస్.ఐ.లు, హెడ్ కానిస్టేబిల్స్, 21 మంది కానిస్టేబిల్సు, ఒక జాయింటు రిజిస్ట్రారు, ఒక సి.ఎస్.ఆర్, ఒక టైపిస్టు, ముగ్గురు ఎటెండర్లు కావాలని వ్రాసారు. దానికి లక్ష రూపాయిలు చిల్లర ఖర్చు అవుతుంది. ప్రభుత్వం త్వరలోనే ఆలోచించి నిర్ణయిం తీసుకుంటుంది.

శ్రీ ఎస్. అమరనాథరెడ్డి:—సహకార సంఘాలలోను మార్కెటింగ్ సొసైటీలలోను డి.ఎస్.పి.లు, కానిస్టేబిల్సుచేసే వ్యవహారంకాదు. ఇరవై సంవత్సరాలుగా వస్తున్న సాంప్రదాయం 15–20 లక్షలు భోజనం చేయడం జరిగింది. దీనికి జడ్జి లెవలులో వేయాలి. డి.ఎస్.పి. ఐతే అక్కడ మేనేజి చేసుకుంటారు. దీనిపై ముఖ్య మంత్రిగారు సెలవివ్వాలి

శ్రీ జె. వెంగళరావు:—అమరనాథరెడ్డిగారు చెప్పింది నిజమే. ఎట్లా చేయాలో ఆలోచిస్తాం.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:— సహకార సంస్థలలో మిస్‌అప్రోప్రియేషన్ అనేది ఎక్కువగా ఫోర్జరీ, చీటింగ్‌కు సంబంధించి వుంటుంది. హాండ్ రైటింగ్ ఎక్స్‌పర్ట్, కెమికల్ ఎగ్జామినరు ఇటువంటి వారి అవసరం ఎక్కువ వుంటుంది. అటువంటి వారిని ఈ సెల్‌లో ఎసోసియేట్ చేయడం మంచిది. కానిస్టేబిల్సును కాకుండా, క్రైం బ్రాంచి పద్దతిలో వుండాలి

శ్రీ జె. వెంగళరావు:—సలహాలు అన్నీ ఆలోచించి మంచి బాడీని పెట్టడానికి ప్రయత్నం చేస్తాం.

శ్రీ ఎస్. వెంకటరత్నం:—ఇప్పటికి 900 కేసులు బైటపడ్డాయి. కోటి రూపాయిలు మిస్‌ప్రొప్రియేషన్ వుంది. దీనిప్రకారం 10 లక్షలు తక్కువ తిన్న సొసైటీ లేదు. మంత్రిగారు ఇది ఏరలో వీటన్నింటిపై ఇన్వెస్టిగేటు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ ఇన్వెస్టిగేషన్ జరిగిందా? ఏ దశలో వుంది?

శ్రీ బి. సుబ్బారావు:—వారు చెప్పింది నష్టాలు గురించి. అది వేరు. ఇది మిస్‌ప్రొప్రియేషన్‌కు సంబంధించినవి. నష్టాలు గురించి వేరే ఇన్వెస్టిగేషన్ జరుగుతుంది. కలెక్టర్ల నుంచి రిపోర్టులు తెప్పించి ఎగ్జామిన్‌చేసి చర్య తీసుకుంటాం.

శ్రీ ఎస్. వెంకటరత్నం:—మిస్‌ప్రొప్రియేషన్ వల్ల వచ్చిన నష్టాలు గురించి ఇన్వెస్టిగేట్‌చేస్తున్నాం అన్నారు

శ్రీ బి. సుబ్బారావు:- కలెక్టర్ల నుంచి నష్టాల గురించి రిపోర్టు వచ్చిన తరువాత ఎగ్జామిన్‌చేసి బాధ్యత ఫిక్స్‌చేసి చర్య తీసుకుంటాం. అది వేరు. ఇక్కడ మిస్‌ప్రొప్రియేషన్ విషయం.

శ్రీ కోన ప్రభాకరరావు:—అధ్యక్షా, మిస్‌అప్రోప్రియేషను కోఆపరేటివ్ డిప్యూటి రిజిస్ట్రారు పట్టుకున్న తరువాత పోలీసు వారికి ఎస్ పి ద్వారా పంపిం తరువాత రెండు సంవత్సరాలనుంచి యాక్షను తీసుకోలేదు. ముఖ్యమంత్రిగారి నుంచి కోఆపరేటివ్ మినిస్టరు నుంచి రిమైండర్సు పెట్టి ఇప్పటికి యాక్షను తీసుకోలేదు. పోలీసు వారు పెదల కుండా వున్నారు. ఇటు వంటి కేసులలో ఏమి చర్య తీసుకున్నారు?

శ్రీ బి. సుబ్బారావు:—ఇలాంటి కేసు డిటెక్టు అయిన తరువాత కెసు డిస్పోజల్‌లో ఆఫీసర్సు లాప్స్ అంటే వారి ఎక్స్‌ప్లనేషను కాల్‌ఫర్ చేసి ఎవరు రెస్పాన్సిబులో వారి మీద యాక్షను తీసుకొంటాము. 9–20

శ్రీ వై. వెంకటరావు:—మిస్‌అప్రోప్రియేషను ఋ వి ట్యూన్ ఆఫ్ నన్ క్రోర్ అని మంత్రిగారు శెలవిచ్చారు. దానిని రికవరు చేయుడానికి ప్రయత్నాలు చేశారా? ఎంత వరకు రికవరు చేయగలిగారు?

శ్రీ బి. సుబ్బారావు:—రికవరైన తరువాత యిప్పుడుండేది వన్ క్రోర్.

శ్రీ బి. రామశర్మ:—అధ్యక్షా, ఇప్పుడు మంత్రిగారు స్వయంగా ఒప్పుకున్నారు. ... రూపాయలు మిస్‌అప్రోప్రియేషను వుందని. ఇంత వున్నప్పుడు అధికారులు ఏమి చేస్తు వున్నారు? ఒక వైపు లాసెస్ జరుగుతున్నవి మరొకవైపు కోట్ల రూపాయలు మిస్‌అప్రోప్రియేషను జరుగుతున్నది. స్టాఫ్ ఉంది కదా. వారందరు ఏమి చేస్తున్నట్లు? ప్రాపర్ చెక్ జరగడం లేదు. ఇక ముందైనా ఇల్లాంటి లాసెస్ మిస్‌అప్రోప్రియేషను జరుగకుండా చూడడానికి ఏమి ఏర్పాట్లు చేస్తున్నారు?

శ్రీ బి. సుబ్బారావు:—ఈ వన్ క్రోర్ ఒక సంవత్సరానిది కాదు మొత్తం డిపార్టుమెంటు పుట్టినప్పటి నుంచి రికవరుకాగా మిగిలినది వన్ క్రోర్. సివిల్ సూట్స్ వేయడం క్రిమినల్ చర్య తీసుకోవడం జరుగుతున్నది దావాలు వేయడం డిక్రీలు పొందడం జరుగుతున్నది. ఇటు వంటివి ఇక ముందు ప్రివెంట్ చేయడానికి టైములో ఎక్స్‌పర్టు ఆడిటు క్విక్‌గా జరగాలన్నాం? యాక్షను తీసుకోవడంలో డిలె జరిగితే అందుకు బాధ్యులైన వారి మీద యాక్షను తీసుకుంటాము.

Sri Syed Hassan: The Minister has stated that the formation of a Vigilance Cell is under the consideration of the Government. Can the Government give us an assurance that this would be finalised by the next financial year?

Sri J. Vengala Rao: Before that we will finalise that

శ్రీ కోన ప్రభాకరరావు:—కేసు పెట్టమని పోలీసు వారికి పంపించారు. రెస్పాన్సిబిలిటీ ఎవరిదో పిన్ డౌన్ చేసి యాక్షను తీసుకొంటారా?

శ్రీ జె. వెంగళరావు:—తీసుకుంటాము.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—ముఖ్యమంత్రిగారు ఏ సమస్య వచ్చినప్పటికీ ఆలోచిస్తాము, ప్రయత్నిస్తాము, చూస్తాం అంటున్నారు. ఇవన్నీ అస్యూరెన్సెస్ క్రిందికి వస్తాయి. ఆలోచిస్తామంటే ఎన్నాళ్లలో ఆలోచిస్తారో నిర్వచనం వుందా?

శ్రీ జె. వెంగళరావు:—అస్స్యురెన్సెస్ కమిటీవుంది. దానికి పంపిస్తాం. దానికి ఒక ప్రొసీజరు వుంది.

## STOPPING OF THE WORK OF VIJAYAWADA THERMAL PROJECT

319—

* 5899 Q.—Sri Nallapareddi Sreenivasulreddi: Will the Minister for Power be pleased to state;

(a) whether the Central Government has issued any instruction to State Government to stop the work of the Vijayawada Thermal Project and to complete the Srisailam Hydro-electric Project during the Fifth Five-Year Plan period;

(b) if so, the reasons therefor; and

(c) the decision taken by the State Government in this regard?

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthi Naidu):

(a) No, Sir.

(b) Does not arise.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులు రెడ్డి:—విజయవాడ థర్మల్ కేంద్రానికి మొత్తం అంచనా ఎంత? ఎప్పటికి పూర్తి చేయబోతున్నారు? ఈ సంవత్సరం శ్రీశైలం జల విద్యుచ్ఛక్తి పని ఆరు నెలలు నిలుపు చేశారు. ఈ రకంగా పని నిలుపుకొంటూ పోతే శ్రీశైలం ప్రాజెక్టు ఎప్పటికి పూర్తవుతుంది?

శ్రీ జె. వెంగళరావు:—దీనికి కరెంటు సంవత్సరంలో 12 కోట్లు యిచ్చినాం. ఖర్చు ఔతుంది. తరువాత ప్లానులో 12 కోట్లు కాకుండా ఔట్ సైడ్ ది ప్లాన్ అడుగు తున్నాం. డబ్బు వస్తే నాలుగు సంవత్సరాలలో కంప్లీటు చేయాలనుకుంటున్నాం ఈ సంవత్సరం నాగార్జునసాగర్ ఫుల్ వాటరు స్టోరు చేశాము కనుక ఆపవలసివచ్చింది.

శ్రీ వి. నాగేశ్వరరావు:—అధ్యక్షా, విజయవాడ థర్మల్ ప్రాజెక్టుకు మీరు వేసిన అంచనా ఎంత? ఎంత పెరిగినది? ఎన్ని సంవత్సరాలలో థర్మల్ స్టేషను పూర్తవుతుందని అంచనా?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—అంచనా 70 కోట్లు, సబ్జెక్టు టు కరక్షన్. పైనలైజు చేస్తున్నారు. రివైజు చేసే స్థితికిరాలేదు. మొత్తం యిప్పటికి ఈ సంవత్సరం 74—75 ఎండింగ్‌కి 680 లక్షలు ఖర్చు పెడతారు గత సంవత్సరం.

Sri V. Krishnamurthi Naidu: Two crores are already invested towards advances to machinery. ఈ సంవత్సరం 680 లక్షలు ఖర్చు పెడతారు, జాప్యం జరగడం లేదు. 75—76 లో ఒకటిన్నర కోట్లు ప్రొవైడు చేయడం జరిగింది. There will be further increase considerably.

శ్రీ వి. నాగేశ్వరరావు:—ఎప్పటికి పూర్తవుతుంది.

Sri V. Krishnamurthi Naidu: Originally it was programmed to be commissioned by December 1978, one unit. By June 1979 another unit to be commissioned. We are trying to do it as per programme.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—అధ్యక్షా, ఇప్పుడు వారు చెప్పిన దానిలో ఎస్టిమేటు ఫైనలైజు కాలేదు, 74–75 లో 6 కోట్ల చిల్లర ఖర్చు పెట్టినా మన్నారు. ఇంత కాలం ఎస్టిమేటు ఫైనలైజు కాకపోతే ఎక్స్‌పెండిచరు ఎట్లా యిన్‌కర్ అయినారు?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—రివైజ్డు ఎస్టిమేటు స్టేజి రాలేదు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—అంచనా పూర్తికాకుండా ఎక్స్‌పెండిచరు ఎట్లా ఇన్‌కర్ అయినారు?

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—70 కోట్లు మాత్రం ఫైనలైజు చేసినారు. దానిని రివైజు చేస్తారు. There is further possibility for revision.

శ్రీ జె. వెంగళరావు:—ఎస్టిమేటు ఫైనలైజు అయినది. ప్లానింగుకమీషను క్లియరెన్సు కూడా వచ్చింది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:- శ్రీశైలం ప్రాజెక్టు ప్రతి సంవత్సరం సెకండ్‌క్రాప్‌కి నీరు యివ్వాలని డిలే చేయదలచుకొన్నారా? ఖచ్చితంగా టార్గెట్టు పెట్టుకొని శ్రీశైలం ప్రాజెక్టు పూర్తి చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—సెకండు క్రాప్ సీజను తరువాత ఫ్లడ్ లెవెలు డైవర్షను తీసుకు రావాలని వచ్చే సంవత్సరనుంచి బాధ లేకుండా పోతుంది.

శ్రీ ఎ. వెంకటరెడ్డి:-ఇది వరకు ఫండ్సులేక ఆగినది. ఇప్పుడు ఫండ్సు వచ్చినవి. కాని లెవెలు లేక పని జరగడం లేదు. నాగార్జునసాగర్ నీరు ఆపు చేస్తేగాని పనిజరగదు. అక్కడున్న మెషినరీకూడా నాగార్జునసాగర్‌కు తరలించారు. 77 కి పూర్తికావాలని మంత్రిగారు ఇది వరకు అసంబ్లీలో చెప్పడం జరిగింది ఈ వరసన చూస్తే 1980 కి కూడా ఔతుందో లేదో?

శ్రీ జె. వెంగళరావు:—దానికి సరిపడే ఫండ్సు రాలేదు. 12 కోట్లు చాలవు. ఈ సంవత్సరం 18 కోట్లు కావాలి. వచ్చే సంవత్సరం 12 కోట్లు చిల్లరకు యింకో 10 కోట్లు వస్తే ఔట్ సైట్ ది ప్లాను తీసుకుపోయి వాటరు లెవెలు తగ్గిన వెంటనే పని చేబడతాము. నాలుగు సంవత్సరాలలో కంప్లీటు చేస్తుంది గవర్నమెంటు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, ఒరిజినల్ ఎస్టిమేటు ఎంత? ఎన్ని సంవత్సరాలలో పూర్తి చేయదలచుకున్నారు? తిరుపతి మంగలిశైలిలో పోతుంటే ఎప్పటికి పూర్తవుతుంది?

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు:—విజయవాడ థర్మల్ స్టేషను, శ్రీశైలం ప్రాజెక్టు రెండున్నాయి. విజయవాడ గురించి చెప్పాను. 70 కోట్లు శ్రీశైలం 165 కోట్లు రివైజ్డుఎస్టిమేటు.

We are trying to complete as per programme. The first unit is to be commissioned by 1978 and it may go one year late also.

శ్రీ యస్. అమరనాథరెడ్డి: అధ్యక్షా, రాయలసీమ డెవలప్‌మెంటు బోర్డు
9-30 అధ్యక్షులు శ్రీ నరసప్పగారు కువాయిట్ దేశము శ్రీశైలం ప్రాజక్టుకు 100 కోట్లు యిస్తున్నారని స్టేటుమెంటు యిచ్చారు. అదీ వాస్తవమేనా? లేక ప్రపంచ బ్యాంక్‌నుంచి సహాయము తీసుకురావడానికి ఏమి వుందుదా?

శ్రీ జె. వెంగళరావు:—యదార్థమే. 100 కోట్లు రూపాయలు ఔట్‌సైడ్ ది ప్లాన్ అసిస్టెన్స్ కొరకు గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు రికమెండ్ చేశారు. కువాయిట్ టీమ్ వారము రోజులలో ఆ ప్రాజక్టును విజిట్ చేయబోతున్నారు.

శ్రీ యస్. వి. సుబ్బారెడ్డి:—శ్రీశైలం ప్రాజక్టునుంచి కొంత మెషినరీని తరలిస్తున్నట్లు ప్రకటించబడిన వార్త ఎంతవరకు నిజము? 1977 కి ఒక యూనిట్ తయారవుతుందని చెప్పారు. అప్పుడు ఎలక్ట్రిసిటీ వినియోగానికి కనెక్షన్స్ యిస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—కువాయిట్ సహాయము వస్తే 1977 కి పూర్తి అవుతుంది. ప్లాన్ సంబంధం లేకుండా ఔట్‌సైడ్ ది ప్లాను కూడా 100 కోట్లు వస్తే పూర్తి అవుతుంది. ఇన్ని సంవత్సరాలనుంచి సంవత్సరానికి 4, 5 కోట్ల కంటె ఎక్కువ ఖర్చు ఎరగము. ఈ సంవత్సరము 12 కోట్లు ఖర్చు పెట్టాము. అదికూడ చాలదు. సంవత్సరానికి 20, 25 కోట్లు ఖర్చు పెడితేకాని పూర్తికాదు. వచ్చే 4 సంవత్సరములలో 100 కోట్లు ఖర్చు పెడితే పూర్తి అవుతుంది. రికార్డు మని వుంటే రికార్డు టైములో పూర్తి అవుతుంది

శ్రీ వి. కృష్ణమూర్తినాయుడు:—మెషినరీని తరలించడము కాదు. శ్రీశైలానికి ఆర్డరుచేసిన 4 యూనిట్స్ నాగార్జునసాగర్ వెంటనే పూర్తికావాలి కాబట్టి సెకండ్ యూనిట్‌ని నాగార్జునసాగర్‌కి తరలించాము కాని అక్కడ పని ఆగదు. సెకండ్ యూనిట్ వచ్చేనాటికి పని జరుగుతుంది. ఇది కేవలము అడ్జస్ట్‌మెంటు మాత్రమే.

## RECOMMENDATIONS OF 'GOLE' COMMITTEE FOR IMPROVEMENT OF MINOR PORTS

320—

* 6167 Q.—Sri C. V. K. Rao: Will the Minister for Fisheries be pleased to state;

(*a*) the recommendations of 'Gole' Committee for improvement of Intermediate and Minor Ports in Andhra Pradesh;

(*d*) whether any of them were implemented; and

(*c*) if so, what are they?

The Minister for Fisheries (Sri D. Muniswamy):

(*a*) The Gole Committee report recommended measures for the development of Kakinada Port. A summary of the recommendations is laid on the table of the House;

(*b*) (&) (*c*) Yes, Sir. A beginning has been made in respect of consultancy, reclamation and connected works, orders for mechanised barges, transit sheds, roads, water supply and drainage.

## PAPER LAID ON THE TABLE OF THE HOUSE

### SUMMARY OF THE GOLE COMMITTEE RECOMMENDATIONS.

The Government constituted a Technical Committee known as 'Gole Committee', in G.O. Ms. No. 74, Public Works Department, dated 20th January 1971 under the Chairmanship of Sri C. V. Gole, the then Director of Central Water and Power Research Station, Poona to go into the problems relating to Kakinada Port only and not other ports, to suggest remedial measures for its development.

The terms of reference were as follows: —

(*i*) to suggest ways and means to stabilise the sand spit at Kakinada Port and to arrest its growth if necessary, to keep the present anchorage navigable by ships.

(*ii*) to suggest ways and means to enable berthing of ships west side of the sand spit for providing shelter from the disturbance by north-east monsoon.

(*iii*) to suggest developments required at Kakinada Port for handling about two millions tons of cargo annually.

(*iv*) to prepare a consolidated project report for the developments of Kakinada Port

### SALIENT FEATURES OF THE RECOMMENDED PROPOSALS

Bearing in mind anticipated rise in traffic at the Port, it is essential to implement the following measures in the Fifth Five-Year Plan: —

(*i*) The limitations imposed by the progressive extension of the Godavari Point sand spit, which prevent ships from anchoring to its westward side (for shelter from the wind and sea conditions) can be overcome by stabilisation of the sand spit by dredging of sand trap at its tip.

(*ii*) In order to take advantage of the stabilised sand spit it could be necessary to dredge the approach channel to -10.4 m (-34 ft.) with a mooring circle of 792 m. (2.600 ft.) diameter in the shelter provided by the sand spit. Location of the mooring circle westward is going to reduce the haulage distance from the port inside the commercial canal nearly by 1.6 km., or one mile. In the mooring circle initially three ships with a maximum draft of 9.1 m. (30 ft ) can be secured to single moorings. This arrangement will facilitate lightors coming along side the ship and carry out with the help of ships gears loading and unloading operations without any interruptions on account of adverse weather and sea conditions. The present practice of conducting loading operations, with ships anchoring outside, would still be open for adoption during fair weather, if warranted due to berthing of ships. The Committee would also like to emphasize that once the sand spit is stablised the anchorage can be further developed by dredging accom-

modate a larger number of ships if traffic so demands The maintenance dredging of the extended anchorage would still remain to be comparatively small.

(*iii*) Navigational aids are also to be provided for ensuring round the clock navigation of ships in and out of the port.

(*iv*) As the Port will have provide for bulk and general cargoes, the following facilities are essential:—

(*a*) Mechanised handling facilities—two mobile wharf cranes of 6 tonnes capacity each.

(*b*) Provision of light railway tubs (60 Nos.) to achieve expeditious loading and unloading of bulk cargoes such as pig iron, rock-phosphate and other miscellaneous bulk cargoes such as quartz., clays, bauxite, limestone etc.;

(*c*) Acquisition of 5 mechanised barges 250 tonnes each to augment the existing fleet and incidentally encourage local boat owners towards mechanisation.

(*d*) Increased wharf length to the extent of 502 m. (1650 ft.) with 7 transit sheds for cargoes such as tobacco, rice bran, oil cakes, rice, sugar etc.

(*e*) A bulk cargo wharf 381 m. (1,250 ft.) along with a stack-yard area of 39,300 m. (4,25,00 ft.).

(*f*) Reclamation of an area of about 120 hectares (296 acres) for stackyards quay surface and laying of road and railway lines.

(*g*) The existing repair facilities comprising of a workshop and small dry dock to be augmented by providing a slipway and additional workshop equipment, tools and plants etc.

(*h*) Even with the present traffic of half a million tonnes, there is considerable congestion in the port. It is now recommended to provide an additional and alternative road route direct to the port by-passing congested areas of the town. Additional railway lines are also essential for the eastward extension of the port and are recommended as this would reduce the lighter haulage distance by about 3 km., (1.9 miles).

(*i*) At present there are no quarters and other amenities for the staff. Provision of these facilities will improve the operational efficiency of the port and attract the rights talents.

(*j*) There exists a salt creak east of Ex. B.O.C. area. This creak was proposed to be ridged by the Railways to facilitate extention of the Railway line eastwards for the developments contemplated under the IV Five-Year Plan. The creak has a catchment area of 0.05 sq. km. (0.2 sq. miles) and as such it was considered adequate to provide a pipe culvert instead of a full fledged bridge with 10 vents of 1.2 m. (4 ft.) diameter. The creek has a meander on the east side which can be reclaimed for future expansion of the port after providing a suitable straight out.

Apart from the above recommendation the Committee has also recommended that there is a considerable potential for the development of fishing activities in the Port of Kakinada. If the port is to develop the potential for prominent fishing industry, it would be necessary to locate the fishing harbour along with the supporting complex on the western side of the Godavari Sand spit. The proposed development of the sand spit would facilitate unloading and loading of deep draft fishing trawlers.

The Committee has recommended that the Government accept the project in principle and authorise immediate initiation of advance action on the various schemes of the project and that necessary preliminary steps be taken. It is also the firm opinion of the Committee that this port with its natural advantages has a potential for development to a far greater extent than envisaged.

SCHEMES RECOMMENDED BY THE GOLE COMMITTEE FOR THE DEVELOPMENT OF KAKINADA PORT.

| | | Rs. in lakhs. |
|---|---|---|
| 1. | Preliminaries, consultancy, Survey etc. ... | 5.00 |
| 2. | Capital dredging ... ... ... ... | 70.10 |
| 3. | Reclamation and connected works ... ... | 20.00 |
| 4. | Acquisition of a dredger for maintenance ... | 100.00 |
| 5. | Mechanised Barges (five Nos.) ... ... ... | 60.00 |
| 6. | Craft for towing and despatch duties (two nos.) | 20.00 |
| 7. | Wharves 884 m. (2,900 ft.) .. ... ... | 58.00 |
| 8. | Transit sheds (7 nos.) ... ... ... ... | 33.60 |
| 9. | Vegetable Oil Tanks ... ... ... ... | 2.50 |
| 10. | Jetty for Port Craft ... ... ... ... | 1.50 |
| 11. | Cranes (2 nos.) ... ... ... ... | 10.00 |
| 12. | Light Railway and sidings .. ... ... | 2.00 |
| 13. | Locos for Light Railway (4 Nos.) ... ... | 6.00 |
| 14. | Tubs for Light Railway (60 Nos.) ... ... | 7.20 |
| 15. | Railway sidings ... ... ... ... | 10.00 |
| 16. | Roads ... ... ... ... ... | 20.00 |
| 17. | Slipway ... ... ... ... ... | 12.00 |
| 18. | Extension of workshop facilities ... ... | 2.00 |
| 19. | Navigational aids, Moorings & Signal Station ... | 8.00 |
| 20. | Water supply and Drainage ... ... ... | 5.00 |
| 21. | Power supply ... ... .. ... ... | 5.00 |
| 22. | Staff quarters ... ... ... ... | 24.00 |
| 23. | Police and Fire Station ... ... ... | 0.50 |
| 24. | Labour Welfare facilities ... ... ... | 1.00 |
| 25. | Plantation of Avenue trees ... ... ... | 1.00 |
| 26. | Tools and Plant ... ... ... ... | 5.60 |
| 27. | Establishment, contingencies etc. ... ... | 30.00 |
| | Total ... ... ... | 620.00 |

*Sri C. V. K. Rao: The Gole Committee was constituted as early as 1971 and recommendations were made. Whether any steps were taken with regard to handling of about 2 millions tons of Cargo

annually by the Port. This is one of the major recommendations of the Gole Committee. The other is whether the sand pit at Kakinada port was stablished and also if a Project report for the development of Kakinada Port has been done? There are the specific things. After the appointment of Gole Committee in 1971 and after the receipt of their recommendations by 1972, what steps are being taken? I think the Government is miserably lacking some thing and ignoring the Kakinada Port. I would like to have a clear answer from the Minister.

శ్రీ జె. వెంగళరావు:—కాకినాడ పోర్ట్ విషయములో గోలె కమిటి రికమెండేషన్ వచ్చినది. 5 వ ప్లానులో స్టేటు సెక్టారులో తీసుకోవాలని కేంద్రము అంటే కేంద్రమే సెంట్రల్ సెక్టారులో తీసుకోవాలని కేంద్రము పైన వత్తిడి చేస్తున్నాము. రాష్ట్రానికి డబ్బులేదు. కాకినాడ ఫెర్టిలైజర్స్ ప్లాంటు ఫైనలైజేషను దృష్టిలో పెట్టుకొని సెంట్రల్ సెక్టారులో తీసుకోవాలని కేంద్రము మీద వత్తిడి తీసుకురావడానికి ప్రయత్నము చేస్తున్నాము.

శ్రీ సి. వి. కె. రావు:—కేంద్రము చేయడమా రాష్ట్రప్రభుత్వము చేయడమా అనే తగాదాలు తరువాత ఆలోచించవచ్చు. గోలె కమిటీ రికమెండ్‌చేసి 3 సంవత్సరములు అయినది. ఆ రికమెండేషన్‌ని అమలుచేయలేదు. 1972–73 అంచనా ప్రకారం 6 కోట్లకు పైగా కొన్ని స్కీములను పెట్టుకొన్నారు. అవికూడ చేయలేదు. పైపైన మెరుపుకోసము, నలుగురు కంట్రాక్టర్స్ బాగు పడడానికి చేస్తున్నారు. గట్టి చర్యలు తీసుకోవాలని అంటున్నాను. రాష్ట్రప్రభుత్వము చొరవ తీసుకొంటే కేంద్రమునుంచి సహాయము వస్తుంది. స్టేటు చొరవ తీసుకొనకపోతే కేంద్రము ఏమీ పట్టనట్లు వుంటుంది ఖచ్చితమైన ఏమి మార్గాలు అవలంబిస్తారు?

శ్రీ జె. వెంగళరావు:— రిపోర్టును తయారుచేసి దీనికయ్యే ఖర్చునంతా కేంద్రమే భరించాలని వత్తిడి తీసుకువస్తున్నాము. స్టేటు సెక్టారులో తీసుకొని పెట్టుబడి పెట్ట డానికి మాకు ఆర్థిక స్తోమతు లేదు.

శ్రీ సి. వి. కె. రావు:—కేంద్ర ప్రభుత్వము ఏమైనా స్పెసిఫిక్ సమాధానము యిచ్చినదా? ఇట్లా రాష్ట్రప్రభుత్వ బాధ్యతలను విడిచిపెడితే గొడవవస్తుంది. కేంద్రము పెట్టుబడి పెట్టడానికి ఏమైనా నిర్దిష్టమైన వాగ్దానము యిచ్చినదా?

శ్రీ జె. వెంగళరావు:—ఒప్పించడానికి కేసు ప్రిపేర్ చేస్తున్నాము. ఒప్పించగల మనే ధైర్యము వుంది.

శ్రీ కుడిపూడి ప్రభాకరరావు:—కేంద్రమును ఒప్పించడానికి ప్రయత్నము చేస్తు న్నట్లు చెబుతున్నారు. ఆ పోర్ట్‌యొక్క యాక్చువల్ రిక్వైర్‌మెంటు 20 కోట్లు. ఏ పరిస్థితులలో అయినా గోదావరి పిట్‌హెడ్‌ని సర్‌కమ్‌స్రైడ్ చేయకపోతే భవిష్యత్తులో కాకినాడ పోర్ట్‌క్లోజు చేయవలసిన పరిస్థితి వస్తుంది. దీనిని ప్రిస్టేజి యిస్యూగా తీసు కొని కేంద్రము చేత ఒప్పించడానికి ప్రయత్నము చేస్తారా?

శ్రీ జె. వెంగళరావు:—చెప్పాను కదా. రెండవసారి కూడ అదే మాట చెబు తున్నాను.

శ్రీ పి. లక్ష్మణరావు:—గోలె కమిటి మచిలీపట్నం పోర్ట్ డెవలప్‌మెంటుకి ఎంత ఎస్టిమేటు చేసినది. ఎప్పటిలోగా పూర్తిచేయాలన్నారు? ఎంత ఖర్చు పెట్టారు? ఎప్పటి లోగా పూర్తి చేయగలుగుతారు?

*Sri D. Muniswamy: I will ask the Member to put a separate question. I have no information about Machilipatnam.

శ్రీ కె. వర్సయ్య:—కాకినాడతోపాటు భీమునిపట్నం, కళింగపట్నం, బారువా పోరు లు కూడ వున్నాయి. ఆ మూడు పోర్టులను కూడ డెవలప్ చేయడానికి చర్యలు తీసుకొంటునా్నరా?

* Sri D. Muniswamy: For the present, no action is taken.

## SHORT NOTICE QUESTIONS.

### 320-A. Murder of a Congress Worker of Allapadu.

S.N.Q. No. 6208—Sri Chekuri Kasaiah:—

Will the Chief Minister be pleased to state:

(*a*) whether it is a fact that Sri Kabbaiah a prominent Congress worker of Allapadu village in Khammam district was murdered in January, 1975;

(*b*) the names of persons who murdered and the reasons for murder;

(*c*) the action taken by Police so far on the accused and the instigators; and

(*d*) the arrangements made by the Police to protect the life and property of Congressmen in the said village and surrounding villages?

Sri J. Vengal Rao:—

(*a*) Yes, Sir.

(*b*) A list of the accused in the murder case is placed on the Table of the House. Ill-feelings and political rivalry were the reasons for the murder.

(*c*) All the accused were arrested and sent for remand; but they were released on conditional bail by the Court.

(*d*) The local Police have been instructed to see that patrolling is intensified in the villages and to take effective preventive action to avert similar occurrences.

List of persons showing the names of accused concerned in Cr. No. 62/74 under section 148, 452, 324 r/w 109 and 302 I.P.C. of Bonakal P.S.

1. Sri Para Janardhana Rao, son of Appayya.
2. Sri Bunga Veerayya, son of Ramayya.
3. Sri Bunga Mutyam, son of Veeraiah.
4. Sri Bunga Tirupatayya, son of Veeraiah.
5. Sri Bunga Subbaiah, son of Ramaiah.

6. Sri Bunga Bushi, son of Subbaiah.
7. Sri Bunga Gopaiah, son of Subbaiah.
8. Sri Marri Appaiah, son of Subbaiah.
9. Sri Dontiboina Gopaiah, son of Appaiah.
10. Sri Dontiboina Erra Venkaiah, son of Appaiah.
11. Sri Dontiboina Guravaiah, son of Appaiah.
12. Sri Bezwada Venkaiah, son of Elamanda.
13. Sri Bezwada Ramulu, son of Elamanda.
14. Sri Bunga Papaiah, son of Ramaiah.
15. Sri Bunga Laxmaiah, son of Papaiah.
16. Sri Padilam Narasimham, son of Rajaiah.
17. Sri Sampasala Busi, son of Gopiah.
18. Sri Dontiboina Pentaiah, son of Guravaiah.
19. Sri Kalasani Bicham, son of Venkiah.
20. Sri Kalasani Venkaiah, son of Bhiksham.
21. Sri Maladi Satyam, son of Kotaiah.
22. Sri Maladi Venkaiah, son of Kotaiah.
23. Sri Maladi Lingaiah, son of Veeraiah.
24. Sri Golla Vushaiah, son of Guravaiah.
25. Sri Thumu Prakasha Rao, son of Peda Ramaiah.

శ్రీ సి హెచ్. కాశయ్య:—అధ్యక్షా, ప్రముఖ కాంగ్రెసు కార్యకర్తను ఘాతుకముగా కమ్యూనిస్టు పార్టీ ప్రోత్సాహముతో కమ్యూనిష్టు పార్టి కార్యకర్త హత్యచేశారు ఆ గ్రామములో అరాచకము వుందని తెలిసినపుడు పోలీసు తగినంత జాగ్రత్త తీసుకొనక పోవడమువల్ల ఈ హత్యకు అవకాశము కలిగినది. ఇప్పటికి చుట్టుప్రక్కల గ్రామాలలో భయోత్పాతము వుంది. పెట్రోలింగ్‌చేస్తే సర్దుబాటు కావడానికి ఇదేమీ టౌన్ కాదు. ఇంకా కట్టుదిట్టమైన చర్యలు తీసుకొనే ఆలోచన ఏమైనా వున్నదా?

శ్రీ జె. వెంగళరావు:—లోకల్ పోలీసు పికెట్ వేశారు. దానిలో ముఖ్యమైన అర్గనైజరును మీసా క్రింద అరెస్టు చేయడము జరిగింది.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—అధ్యక్షా, చాలా ఘోరంగా వుంది. కాంగ్రెస్ వారి పైననే ఈ అన్యాయం జరుగుతూ వుంటే మాలాంటి అపోజిషనువారికి తావు వుందా? మమ్ములను సేఫ్‌గార్డు చేసేవారు వున్నారా?

శ్రీ జె. వెంగళరావు:—చేస్తే ఒకటి, చేయకపోతే ఒకటి, అపోజిషన్ మీద దాడి చేశారని యింకొక మాట అంటారు.

శ్రీ యం. నాగిరెడ్డి:—కాశయ్యగారికి ఎప్పుడు ఏదో సి. పి. ఐ. అనేది అలవాటు తగాదాలు జరిగే గ్రామములో కాశయ్యగారు స్వయంగా జోక్యం కల్పించుకొని కమ్యూనిస్టుల మీద యితర బీద ప్రజల మీద దాడులు కాంగ్రెసువారితో చేయిస్తున్న విషయం ప్రభుత్వానికి తెలుసునా? ఉభయుల మధ్యన జరిగిన దానికి పొలిటికల్ కలర్ యిచ్చి కమ్యూనిస్టు

పార్టీని యిన్‌వాల్వ్ చేయడానికి ప్రయత్నం చేస్తున్న విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ జె. వెంగళరావు:—ఈ ప్రశ్నకు మీరు చెప్పేదానికి సంబంధం లేదు. తాలూకా కమ్యూనిస్టు పార్టీ ఆర్గనైజరు వన్ ఆఫ్ ది ఎక్యూజ్డు.

శ్రీ యం. నాగిరెడ్డి:—తప్పగా యిన్‌వాల్వ్ చేసి ఎక్యూజ్డు అనడం జరుగుతుంది.

## MATTERS UNDER RULE 341.

re: Delay in filling up the post of Chairman, Coastal Development Board.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—అధ్యక్షా, కోస్టల్ డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్షులుగా వున్న మీరు జనవరి 27 నాడు స్పీకరు అయినారు. ఆ రోజే ఆ పదవికి తాము రాజీనామాచేశారు. ఇప్పటికి నెల రోజులు అయిపోయింది. ముఖ్యమంత్రిగారు ఎందుకు భర్తీ చేయలేదో అర్థం కావడంలేదు. దానిలో వున్నటువంటి ముఖ్యమైన విషయం, మార్చి ఆఖరులోగా కోస్టల్ డెవలప్‌మెంటు బోర్డు యితర బోర్డ్సు స్టేటు ప్లానింగు బోర్డుకు ప్రపోజల్సు పంపించాలి, అక్కడ అవి అప్రూవ్ అయి ప్లానింగు కమీషనుకు పోవాలి. 75–76 ప్రోగ్రామ్స్ అన్నికూడా మార్చి లోపల పోయివుండాలి, అవి మంజూరు అయిన తరువాత ఏప్రిల్ ఫస్టు నుండి స్కీమ్సు ప్రారంభించాలి. కోస్టల్ బోర్డు చైర్మన్ పదవి ఖాళీగావుంది. మిగిలిన కమిటీలు మీట్ కాకుండా వున్నవి. ఇది ల్యాప్స్ అయ్యే గ్రాంటు గాదు గాబట్టి చిన్నగా ఖర్చు పెట్టుకుంటాము అంటారేమో, స్పెషల్ ఎసిస్టెన్స్ ప్రోగ్రామ్సును సరిగా వినియోగించుకోకపోతే ప్లానింగు కమీషను సెంట్రల్ గవర్నమెంటు నవ్వదా? అది ఎందుకు కాళీగా వుంచుతున్నారు? రాజకీయ సమస్యగా తీసుకొని మీ చుట్టూ జనాన్ని త్రిప్పుకుంటూ దానిని ఎందుకు భర్తీ చేయడం లేదు, ఎప్పటిలోగా భర్తీ చేస్తారో ఖచ్చితంగా చెప్పాలని అడుగుతున్నాను.

శ్రీ సి. వి కె. రావు:—అధ్యక్షా, దీని మీద నేను కూడా మాట్లాడుతున్నాను ............

శ్రీ జె. వెంగళరావు:—బిజినెస్ ఎడ్వయిజరీ కమిటీలో డిసిషన్ తీసుకున్నాము. ఒకరు మాట్లాడిన తరువాత దానికి రిప్లయి వచ్చిన తరువాత మరొకరు ప్రశ్న రూపములో అడుగవచ్చునని వారు దానికి కట్టుబడి వుండాలిగదా.

శ్రీ సి. వి. కె. రావు:—అక్షా 90 చేస్తారు, హౌస్ మీద రుద్దడానికి ప్రజాస్వామ్య హక్కులను కర్టేల్ చేస్తామంటే ధర్మం వుందా? పోతే మూడు బోర్డ్సును పెట్టారు, తమకు తెలుసు. బ్లాకు బోర్డ్సు లేక వైట్ బోర్డ్సు తెలియదు. ఆపద కాలములో వెంగళరావు గారి అధిపత్యంలోకి వచ్చేప్పుడు 6 పాయింటు ఫార్ములా క్రింద తీసుకువచ్చి పెట్టారు. అది అయిపోయింది, రద్దు చేయడం మంచిదేమో. ఎందుకంటే

నిజానికి ఒక చైర్మన్‌గా వచ్చిన మిమ్మలను ప్రమోట్ చేశారనుకోండి, సంతోషిస్తున్నాను. కాళీగా అట్లాగే పెట్టారు, ఏ రెడ్డిని పెట్టాలి, శ్రీనివాసులురెడ్డిని పెట్టాలా ఎవరిని పెట్టాలి అనే పద్ధతిలో తయారు అయిపోతున్నది. పదవుల పేరిట మనుష్యుల నోరు కొట్టే విధానము ముఖ్యమంత్రిగారు ఎంత తొందరగా మానుకుంటే అంత మంచిది. 5 సంవత్సరాల క్రింద డెవలప్‌మెంటు స్కీమ్సు వచ్చినవి. అవి ఎంతవరకు అమలు చేస్తున్నారు, వీటి వల్ల నిరుపయోగం అయిపోయింది, ఈ బ్లాకు బోర్డ్సును రద్దు చేసి ప్రజల అవసరాలు తీర్చడానికి సీడ్ బేస్డ్ ప్రోగ్రామ్స్ వేసి పూర్తి చేయాలని కోరుతు న్నాను.

శ్రీ జె. వెంగళరావు:—శ్రీనివాసులు రెడ్డిగారు చెప్పినట్లు ఆలస్యం జరగడం లేదు. వచ్చే సంవత్సరము ప్రోగ్రామ్సు ఏప్రిల్‌లో ఫైనలైజు చేసి పంపిస్తాము. మార్చి గాదు. వారు పొరపాటుగా చెప్పారు. బోర్డు అధ్యక్ష పదవికి సంబంధించి ఎవరిని త్రిప్పుకోవడం లేదు. ఏప్రిల్ మొదటి వారములో ఎపాయింటు చేయడం అవుతుంది.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—శాసనసభ సమావేశాలు జరుగుతుండగా ఎపాయింటు చేయడానికి ఎందుకు భయపడుతున్నారు?

శ్రీ జె. వెంగళరావు:—నాకేమి భయం? ఎప్పుడు ఎపాయింటు చేయాలనేది నాకు తెలుసు.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:—మీకు సర్వ హక్కులు వున్నవి. కాని ప్రజా స్వామ్యానికి భిన్నంగా పోతుంటే ఆటంకపరచవలసిన బాధ్యత మా మీద వుంది. పోతే ఆ ప్రపోజల్సు మార్చి ఆఖరులోపల పోయి వుండాలి. సెకండు యియరు ఎగ్జిక్యూషన్ ఫన్ ఏప్రిల్ నుండి రావాలి. కోస్టల్ డెవలప్‌మెంటు బోర్డు అధ్యక్ష పదవి ఖాళీగా వుండడంవల్ల మీటింగు కూడా మీట్ కావడం లేదు.

శ్రీ జె. వెంగళరావు:—దీనివల్ల మిగతా బోర్డ్సు చైర్మెన్‌కు ఆటంకంలేదు

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి: దీనివల్ల ఆగిపోయింది.

శ్రీ జె. వెంగళరావు:—దీనికి దానికి సంబంధం లేదు

శ్రీ యం. నాగిరెడ్డి:—అది ఎప్పుడు భర్తీ చేస్తారు.

శ్రీ జె. వెంగళరావు:—చాలా తొందరలో చేస్తాను. బిఫోర్ ఫస్ట్ వీక్ ఆఫ్ ఏప్రిల్.

## POINT OF INFORMATION.

re: Delay in posting of a doctor in Gandhari in Yellareddi Taluk

శ్రీమతి జె. ఈశ్వరిబాయి:—అధ్యక్షా, ఎల్లారెడ్డి తాలూకాలో గాంధారి అనే చోట డాక్టరు లేదు. ఒక సంవత్సరము తరువాత డాక్టరును వేస్తే అతను ఒక నెల పని చేసిన తరువాత వెళ్లి పోయాడు. For the last one year there is no Doctor. The Health Minister is here. అక్కడి ప్రజలు ఏదైనా డాక్టరు అవసరము పడితే నిజామాబాదుకు గాని ఎల్లారెడ్డికి గాని రావలసి వుంటుంది.

శ్రీ కె. రాజమల్లు:—అనేక చోట్ల వేకెన్సీస్ వుంటే మూడు నాలుగు రోజుల క్రితం ఆర్డర్సు వేయబడినవి. అన్ని వెకెన్సీస్ ఫిలప్ చేయబడినవి.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి:—నేను నిన్నటి సంగతి చెబుతున్నాను.

శ్రీ కె. రాజమల్లు:—అన్ని ఆర్డర్సు పంపించబడినవి.

## CALLING ATTENTION MATTERS.

re: Creation of Intermediary Cadre between Civil Surgeons and Assistant Civil Surgeons.

Sri C. V. K. Rao: I have given a notice of a Call Attention motion with regard to the assurance given by the Chief Minister at a meeting of Andhra and Telangana Civil Assistant Surgeons Association at Eluru. The Chief Minister has given an assurance that an intermediary Cadre between Civil Surgeons and Assistant Civil Surgeons will be created and the strength of the cadre would be 15 per cent. I would like to impress on the Chief Minister that these additions are quite good to streamline the administrative set up at the district level and improve the better supervision of the out-patients and to reduce the pilferage of drugs and the diet in hospitals by delegating the powers to the senior people and better control of epedemics and family planning programmes and recognition for the special services in the hospitals which are now lacking and at the same time to promote medical research, better in Graduate and Post-Graduate Medical Education and also to create a sense of confidence in the Civil Assistant Surgeons and provide job satisfaction as well. This will account only for about Rs. 2.88 lakhs in the first year for 600 posts and the expenditure when the scheme matures at the end of five years comes to Rs. 14.4 lakhs. Now the expenditure for each year is also not much So, let the Government not make a mistake in thinking. If that were so, much of the funds would lie unused and actually the needed amount is not much. I would therefore request the Chief Minister to take immediate steps on the lines of the Resolution putforth at that meeting. He has already assured. The Departmental heads like the D.M.S., and the Secretary have also agreed and I am expecting that he would expedite the creation of the intermediary posts between Civil Surgeons and Assistant Surgeons.

The Chief Minister (Sri J. Vengal Rao):—

The Civil Assistant Surgeons' Association, among other things have represented that some intermediary posts between Civil Assistant Surgeons and Civil Surgeons may be created to give an incentive to the Civil Assistant Surgeons.

2. The matter has been examined in consultation with the Director of Medical Services. With a view to affording better avenues of promotions to Civil Assistant Surgeons, it has been decided to create 100 intermediary posts between Civil Assistant Surgeons and Civil Surgeons and to designate the posts as Deputy Civil Surgeons in the scale of pay of Rs. 600—1,000. It has also been decided to upgrade the scale of pay of 6 posts of Principals of Government Medical Colleges and 8 posts of Superintendents of Teaching Hospitals and equate them to that of Additional Director of Medical and Health Services in the scale of pay of Rs. 1,300—1,700. Orders were accordingly issued in G.O. Ms. No. 67, Health, dated 28th January 1975.

3. On the occasion of the inauguration of the annual conference of the Civil Assistant Surgeons' Association a representation was made that the number of posts in the intermediate cadre may be raised to 15 per cent of the total number of Civil Assistant Surgeons since this would involve an expenditure of only Rs. 2 lakhs. In response to this the Chief Minister stated that if the commitment was only Rs. 2.00
9-50 lakhs Government would have no objection to the proposal; but if the commitment was higher the matter would have to be considered.

శ్రీ సి. వి.. రావు.—100 పోస్టులు కాదు. 600 పోస్టులు వస్తాయి.

శ్రీ జె. వెంగళరావు.—మొదట వంద ఇచ్చారు. తరువాత 15 శాతం రైజు చేస్తే రెండు లక్షల కంటె ఎక్కువ కాదన్నారు. అది ఒప్పుకుందామన్నాము.

శ్రీ సి. వి. కె. రావు.—రెండు లక్షలకు ఒప్పుకుంటున్నారు. 2.80 లక్షలకు 600 పోస్టులు వస్తాయి.

Sri J. Vengal Rao:—It is under the consideration of the Government.

re:—Payment of compensation for lands and houses under Srisailam Hydro-Electric Project.

శ్రీ కె. రంగదాసు.—అధ్యక్షా, శ్రీశైలం జలవిద్యుచ్ఛక్తి ప్రాజెక్టు వలన మునిగిపోయే గ్రామాల విషయంలో భూములకు కాంపెన్‌జేషను ఇవ్వడానికి ప్రజెంటు మార్కెటు వాల్యుకు మారుగా తక్కువ రేటు నిర్ణయించి 600 రూపాయల నుంచి 1900 రూ.ల వరకూ రేట్చు నిర్ణయించి లిస్టు తయారు జేస్తున్నారు. ఈ విషయంలో ఆయా గ్రామాలవారు చాలా అలజడిగా ఉన్నారు. ఈ విషయాలు ముఖ్యమంత్రిగారి దృష్టికి

రెవిన్యూ మంత్రి గారి దృష్టికి తెచ్చారు. ఫిబ్రవరి నెలలో ఈ విషయంపయిన చర్యలు తీసుకుని మార్కెట్ వాల్యు ప్రకారంగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తామని ముఖ్యమంత్రి గారు హామీ ఇచ్చారు. కాని ఇప్పటి పరిస్థితులలో అధికారులు లెక్కలు వేస్తూ రూ. 600 లు నుంచి రూ. 1900 ల వరకూ కొన్ని గ్రామాలకు నష్టపరిహారం ఇవ్వడానికి నిర్ణయించారు ఇది చాలా ఘోరమైన విషయం. హరిజనులకు ఇతరులకు ఎక్కడయినా ఇళ్ల స్థలాలు ఇచ్చేటప్పుడు లాండు అక్విజిషను ఆక్టు ప్రకారంగా కనీస ధరలు నిర్ణయిస్తున్నారు. ఈ విషయంలో మార్కెటు రేటు కంటె తక్కువ నిర్ణయిస్తున్నారు. అక్కడి వారు వారి గ్రామాలు భూములు వదలుకుని ఇతర ప్రదేశాలకు వెళ్లే పరిస్థితులలో వారికి తక్కువ కాంపెన్సేషను నిర్ణయించడం మంచిదికాదు. ఒక చెట్టు కొట్టినేస్తె ఆ చెట్టునుంచి మరొక చెట్టుపయిని పునరావాసం కల్పించుకునే పక్షులు తహతహలాడాయి. రాష్ట్రానికి సౌకర్యం చేస్తున్నామని అక్కడ వున్నవారికి నష్టం కలిగించడం ఒంటె కాలును కొట్టి గెద్దలకు వేసినట్లుగా ఉంటుంది ప్రజల కష్టాలు ఆలోచించి 1973 లో నోటిఫికేషను విడుదల చేసినారు కాబట్టి అప్పటి నుంచి అప్పటున్న ధరల ప్రకారంగా కాంపెన్సేషను ఇచ్చే పద్ధతి ఉండాలి కాని అలాగ గాకుండ తక్కువ రేట్సు ఇచ్చి ప్రజలను బాధలు పెట్ట వద్దు. ఈ విషయంలో స్పెషల్ కలక్టరు గారు దారుణంగా రేట్సు నిర్ణయించారు. వారికి ఈ విషయంలో సంబంధం లేక పోయిన ఆర్.డి.ఒ. కు ఇచ్చిన అధికారాలలో ఈ కలక్టరు జోక్యం చేసుకుని ఆర్ డి. ఒ. తయారు చేసిన రికార్డులు మారుస్తూ చాలా తక్కువ రేట్సు నిర్ణయించారు. ప్రభుత్వం వారు వారికి మార్కెటు వాల్యు ఇవ్వడానికి రెండు సంవత్సరాలు ముందుగా వారికి పునరావాసం కల్పించడానికి హామీ ఇచ్చారు. 1977 లో కొన్ని గ్రామాలు మునిగిపోతాయి. ఇప్పటికి కూడా అక్కడ ఒక సెంటు భూమి కూడా క్లియరు చేసి అక్కడ వారికి పునరావాసం కల్పించే సౌకర్యం చేయలేదు. ఇంత ఉదాశీనత చూపించడం మంచిది కాదు. 1977 లో మునిగి పోయె భూముల ప్రజలకు పునరావాసం కల్పించి మునిగి పోయే గ్రామాలకు మార్కెటు వాల్యు ప్రకారంగా కాంపెన్సేషను ఇవ్వాలి. ఈ విషయంలో స్థానిక యం. యల్. ఎ.ల సలహాలు తీసుకుందామని ముఖ్యమంత్రిగారు హామీ ఇచ్చారు. రెవిన్యూ మంత్రిగారు పవరు మంత్రి గారితో ఒక కమిటి వేసి ఈ రేటు విషయంలోను, పునరావాసం విషయాలలోనూ ఒక నిర్ణయం చేయాలని దీనిపయిన ఒక స్టేటుమెంటు చేయాలని కోరుతున్నాను.

The Minister for Medium Irrigation (Sri V. Krishnamurthy Naidu):—

According to the present programme of Srisailam Project, the first generating Unit will have to start functioning from June, 1977. Hence, acquisition of submergible lands has to be completed and compensation is to be paid well in advance of submersion. An extent of 19,736 acres of patta lands liable for submersion in 1977 was programmed to be acquired by May, 1975 and remaining [illegible] acres of patta lands was programmed to be acquired by May, 197[illegible]. Since the required quantum of funds year after year are not made available, the original programme of work could not be adhered to. However,

the Government are taking all possible steps to pay the compensation to the affected persons sufficiently in advance of actual submersion.

2. As per the quantum of compensation to be paid for acquisition of lands is concerned, the market value is taken into consideration on the date of publication of notification under section 4 (1) of the Land Acquisition Act. The valuations are made based on the registered sales during the period of 3 years preceeding the date of publication of the said notification. It is not correct to say that the lands and houses are undervalued. The provisions of the Land Acquisition Act are being adhered to scrupulously and valuations are being made based on the registration statistics during the period of 3 years prior to date of publication of the Draft Notication as required under section 23 (1) of the Land Acquisition Act and also as per the instructions contained in the Land Acquisition Manual and not on adhoc basis.

10-00

3. As far providing rehabilitation facilities to the affected families under the Srisailam Project is concerned it is an enormous problem. In order to rehabilitate the displaced persons of the Srisailam Project certain forest areas both in Kurnool and Mahaboobnagar districts were inspected by the Rehabilitation Committee. The Committee finally suggested to de-reserve Velugode reserve forest in Kurnool district and Malachintapally forest in Mahaboobnagar district. The Board of Revenue has recommended for the dereservation of 13,000 acres in Kurnool district (Velugode forest) and 5,000 acres in Mahaboobnagar district (Malachintapally forest) subject to Irrigation facilities being possible in the forest areas before rehabilitation centres are established by the Government. For this, the Board suggested a study to be made. Since establishing the rehabilitation centres without irrigation facilities, will be of no use to the displaced persons, the question of providing irrigation facilities or other alternatives such as payment of compensation in lieu of rehabilitation are being examined by the Government. ఇప్పుడు రంగదాసుగారు చెప్పిన విషయం వాస్తవమే. ఇప్పుడు వారికి డిస్ప్లేస్డ్ పెర్సన్సు అందరికీ ముందుగా రిహాబిలిటేట్ చేయాలి. ఆ రిహాబిలిటేషను కమిటి రెకమెండేషన్సు కూడా రెండు సంవత్సరాల లోపల చేయాలని ఉంది. దీనికి కట్టుదిట్టమైన ఆదేశాలు ఇవ్వడం జరిగింది It is not as per rules, but it is a suggestion. Government is now trying to adhere to that suggestion. ఈ సంవత్సరం రెండు కోట్లు ప్రొవైడ్ చేయడం జరిగింది. ఇది నోటిపై చేసిన తేదీకి ఏదైతే మార్కెట్ వాల్యూ ఉంటుందో ఆ వాల్యూ ఇవ్వడం ధర్మం. అది చేయాలనే ప్రభుత్వం చూస్తుంది. ఏమైన కంప్లయింట్సు ఉంటే ప్రభుత్వం తగిన యాక్షను తీసుకొంటుంది.

In addition to that compensation, displaced families shall be granted free of cost, land equvallent to the extent acquired from them subject to a maximum of 5 acres of dry land or 2 acres of wet land for family. Only familes who are living by cultivation for atleast 3 years prior to the displacement, shall be eligible for such free grant. No further land will be assigned to the displaced families lies even on payment of market value.

(2) Displaced families who desire to get themselves rehabilated in the Centres established by the Government will be granted 10 cents of land in such centres free of cost as house-site in case of those lands have been acquired and 5 cents of land in the case of those whose lands have not been acquired.

(3) Displaced families who desired to get themselves rehabilitated in places other than the rehabilitate Centres established by the Government, will be allowed a cash grant of Rs. 500 per family in case whose lands, but not house properties, were acquired; and in case whose house-proproperties were acquired a cash grant equivallent to 50 per cent of the compensation paid for such properties subject to a minimum of Rs. 500 and a maximum of Rs 2.000 for the families. These are the facilities provided to the displaced persons వారు చెప్పింది కూడా దృష్టిలో పెట్టుకొని చేస్తాము. ఇప్పుడు కలెక్టరును ఇక్కడకు రమ్మని చెప్పాము. We will issue instructions to see that proper steps are taken and the market value be paid to them.

శ్రీ కె. రంగదాసు:—అధ్యక్షా, రిహేబిలిటేషను కమిటీ మహబూబ్‌నగర్ జిల్లా చింతపల్లి ప్రాంతంలో 5 వేల ఎకరాలు అని ఏదైతే చెబుతున్నారో అది యదార్థమైన విషయం కాదు. 11 వేల ఎకరాలు కమిటీ సిఫార్సు చేసింది. కమిటీ రిజల్యూషను చేసింది. చింతపల్లి ఏరియాలో 5 వేల ఎకరాలు, బొచారం ఫారెస్టులో 4 వేల ఎకరాలు ఈ రకంగా స్పష్టంగా ఉంటే డిపార్టుమెంటు నుంచి ఎలాగ పొరపాటు ఇన్‌ఫర్మేషను వచ్చిందో తెలియదు. అది తెలుసుకోవాలి నోటిఫికేషను 2 సార్లు వచ్చింది. మొట్ట మొదట శ్రీశైలం ప్రాజక్టు నిర్మానిణాకి పూనుకున్నప్పుడు ఒక సారి వచ్చింది. కాంపెన్సేషను తగాదాలు వచ్చినప్పుడు నిర్మాణం కావడం లేదు కదా నోటిఫికేషను రద్దు చేస్తే బాగుంటుందని చెబితే శ్రీ బ్రహ్మనంద రెడ్డిగారు దానిని రద్దు చేసారు. తరువాత ఈ నిర్మాణానికి పూనుకుంటే 1973 నవంబరులో నోటిపై చేసారు. ఈ నోటిఫికేషనును ఆధారంగా చేసుకొని ఆ డేటునుంచి రేటు నిర్ణయం చేస్తారా? మొట్టమొదటి నోటిఫికేషను తీసుకొని ఇస్తారా? రిజిస్ట్రేషనును బట్టి ఇస్తామని అంటున్నారు. ఈ రోజున కలెక్టరుగారు వస్తారని అంటున్నారు. మల్లేశ్వరి గ్రామంలో రిజిస్ట్రేషను చేసుకొని డాక్యుమెంట్సు చూపించిన వాటిని నిరాకరించి ఆ రేటు కాకుండా 1/4 రేటు కలెక్టరు గారు చేయించారు. మంచాల కట్టలో కూడా రిజిస్ట్రేషనును త్రోసి రాజని 2/3 కొట్టివేసి 1/3 మాత్రమే పెట్టేట్లు చేసారు. అది దారుణమైన విషయం. మీ కలెక్టరు గారిని పిలిచి మీరు మాట్లాడే సందర్భంలో ఆ ఏరియాకు సంబంధించిన లెజిస్లేటర్సును కూడా పిలచి వారి సమక్షంలో ఆ విషయాలు నిర్ణయం చేస్తే బాగుంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. కృష్ణమూర్తి నాయుడు.—అందులో అభ్యంతరములేదు. తప్పకుండా రెజిస్ట్రేషను పీస్ కలెక్టరును దగ్గర పెట్టి చేయమని పవరు మినిస్టరుగారితో చెబుతాను, వారు తప్పకుండా అలాగ చేస్తారని వారికి హామీ ఇస్తున్నాను. నేను పవరు మినిష్టరుగా ఉన్నప్పుడు డినోటిఫై చేసాము. ఆ రేటు ఇప్పుడు వర్తించదు. 1973 లో చేసిన నోటిఫికేషను నాటికి ఉన్న మార్కెట్ వాల్యూను కన్సిడరేషనులోకి తీసుకుంటారు.

## re: Extension of Godavari Express upto Palasa

శ్రీ కె. నరసయ్య.—అధ్యక్షా, హైదరాబాదు నుంచి పలాసకు 1000 కిలోమీటర్ల దూరం ఉంటుంది. ఇటు పూరి ఎక్స్ప్రెస్ తప్ప ఇంకేమీ లేదు. అది కూడా ప్యాసింజరు పద్ధతిలో పోతున్నది. ఈ గోదావరి ఎక్స్ప్రెసును వైజాగ్‌లో కాచ్ చేయడానికి బస్సులు కూడా మాకు లేవు. కాబట్టి అక్కడి ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారు. కాబట్టి ఆ గోదావరి ఎక్స్ప్రెసును విశాఖపట్టణం నుంచి పలాసవరకు పొడిగించవలసిన అగత్యం ఎంతైనా వుంది. 1938 వరకు పలాసలో లోకో షెడ్ ఉండేది. పంగొజిన్ మద్రాసు స్టేటులో వుండేది. తరువాత అక్కడ తీసివేసి వైజాగ్‌లో పెట్టడం జరిగింది. శ్రీకాకుళం నుంచి హైదరాబాద్ రావాలంటే 2 రోజులు పడుతుంది. ప్రజలు చాలా ప్రయాణం చేయవలసి వస్తున్నది. కాబట్టి ఏ పద్ధతులలోనైనా సరే వెంటనే గోదావరి ఎక్స్ప్రెసును పలాస వరకు నడిచేట్లు చేయాలని కోరుతూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ జి. సూర్యనారాయణ:—అధ్యక్షా, శ్రీకాకుళం జిల్లా మన రాష్ట్ర సరిహద్దు. అక్కడి నుంచి హైదరాబాద్ రావాలంటె 2 రోజులు పడుతుంది. ఈ గోదావరి ఎక్స్ప్రెసుకు రావాలని అంటే వైజాగ్ వచ్చి కాచ్ చేయవలసి ఉన్నది. అక్కడికి వచ్చుటకు కూడా సరిగా బస్ ఫెసిలిటీసు లేవు. ఈ గోదావరి ఎక్స్ప్రెస్ ఉదయం 8½ గంటలకు వైజాగ్ వస్తున్నది. 8½ గంటలనుంచి 6–40 గంటల వరకు అక్కడే ఉంటున్నది. అందువేత పలాసవరకు నడపడానికి అవకాశం ఉంది. ఈ గోదావరి ఎక్స్ప్రెసుకు చాలా రద్దీ ఉన్నది. ఆ రైలు ఇంజను గంటగంటకు చెడి పోతున్నది. అందుచేత డీసెల్ ఇంజను వేస్తే బాగుంటుంది ఇంకా 3 గంటలు ముందుగా చేరవచ్చు. విజయవాడ హైదారాబాద్ కృష్ణా ఎక్స్ప్రెసుకు డీసెల్ ఇంజను వేసారు. అది అనుకున్న టైముకు వస్తుంది. వర్కర్స్ జీతాలు చాలటం లేదని సమ్మె చేస్తున్నారు. అందువల్ల ప్రభుత్వం తాలూకు కార్యక్రమాలు జరగటానికి ఆలస్యం జరుగుతున్నది. ట్రయిన్స్‌లో లైట్స్ ఉండవు వాటర్ ఉండదు. ఎవరికి రిపోర్టు ఇచ్చినా లక్ష్యపెట్టరు మాకు యూనియన్ ఉంగి అని చెబుతారు. రైల్వే సిబ్బందిపైన వర్కర్సుపైన ప్రభుత్వానికి కంట్రోలు ఉండేటట్లు చూడాలి. ఇందుకు మన ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంకు గట్టిగా రిప్రజెంటేషన్ చేయాలని కోరుతున్నాను. శ్రీకాకుళం, విజయనగరం ప్రజల ఇక్కట్లు తొలగించడానికి
10-10 గోదావరి ఎక్స్ప్రెస్‌ను పలాస వరకు పొడిగించాలని కోరుతున్నాను.

**Sri Ch. Venkata Rao**: It has been reported by the South Central Railway that on an average only 24 tickets per day are issued to stations beyond Waltair up to Palasa from Hyderabad/Secunderabad

and thus the through traffic does not justify the extension of Godavari Express up to Palasa. Besides there are no terminal facilities available at Palasa Station to handle this train even if it is extended.

However, in view of the popular demand the possibility of providing a through coach service between Hyderabad and Palasa is under detailed examination of the South Central Railway in consultation with the authorities of South Eastern Railway.

గా. సభ్యులు చెప్పినది మేము గోదావరి ఎక్స్‌ప్రెస్ ఇనాగురేట్ చేసినపుడు రైల్వేవారికి చెప్పటం జరిగింది. అది సౌత్ ఈస్టరన్ రైల్వే సెపరేట్ జోన్‌కాబట్టి—ఈ గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను పలాసావరకు ఎక్స్టెండ్ చేయడానికి అవకాశం ఉండదేమో. అయితే ఇక్కడ నుండి పలాసాకు ఒక త్రూ కోచ్ వేయటానికి ఆలోచిస్తున్నారు. గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు కనెక్షను ఇస్తూ సౌత్ ఈస్టు రైల్వేజోన్‌లో ఒక ఫాస్ట్ ట్రయిన్ వేస్తే, శ్రీకాకుళం జిల్లా ప్రజలకు ఇబ్బంది లేకుండా పోతుంది. అది సౌత్ ఈస్టరన్ జోన్‌వారు టేకప్ చేస్తున్నారు. అది రైల్వే బోర్డువారికి కూడ వ్రాశాము. అది పరిశీలన చేస్తున్నారు. డీసిల్ ఇంజన్ వేయాలని అన్నారు డీసిల్ ఇంజన్ వేయాలనే ఆలోచన ఉంది. అయితే డీసిల్ లోకొమోటివ్స్ తక్కువ ఉన్నవి. ఇపుడు హైదరాబాద్ నుండి విశాఖపట్నంకు 14 గంటలు ప్రయాణం ఉన్నది. అది 12 గంటలకు తగ్గించాలనే ఆలోచన ఉంది.

శ్రీ కె. నరసయ్య:—గోదావరి ఎక్స్‌ప్రెస్‌కు శ్రీకాకుళం జిల్లా వారికి కోటా లేదు. లెజిస్లేటర్స్‌కు కూడ కోటా లేకుండా బాధపడుతున్నారు. తక్కువమంది పాసింజర్స్ ఉన్నారు అని చెబుతున్నారు. అది సరైనదికాదు. మెయిల్‌లో సీట్స్ దొరకక చాలామంది పాసింజర్స్ బాధపడుతున్నారు పలాసా ఒరిస్సా బోర్డరులో ఉంది. కాబట్టి ఒరిస్సా వెళ్లే ప్యాసెంజర్స్ అందరికి—పలాసావరకు గోదావరి ఎక్స్‌ప్రెస్ పొడిగిస్తే—సౌకర్యంగా ఉంటుంది. శ్రీకాకుళం జిల్లా ఒరిస్సాకు సంబంధించిందా? ఆంధ్ర ప్రదేశ్‌కు సంబంధించిందా? తప్పనిసరిగా గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను పలాసా వరకు ఎక్స్టెండ్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ సి. హెచ్. వెంకటరావు:- శ్రీకాకుళం జిల్లా ఆంధ్రలోనే ఉన్నది. అయితే రైల్వేజోన్ వేరుగా ఉంది. అందువల్ల ఈ డిఫికల్టీస్ ఉన్నవి. రైల్వే బోర్డుకు వ్రాశాము. వారు పరిశీలిస్తున్నారు. రైల్వేవారు కరెక్ట్ స్టేటస్టిక్స్ వేస్తారు. 24 టికెట్స్ ఉన్నవి అని చెప్పారు. గోదావరి ఎక్స్‌ప్రెస్‌ను పలాసా వరకు ఎక్స్టెండ్ చేయటానికి ఇబ్బందులు ఉన్నవి. All possible steps will be taken to provide amenities to the Srikakulam people.

re: Raising the height of the anicut across Rallavagu.

శ్రీ ఎం. నాగిరెడ్డి:—అధ్యక్షా, గుంటూరు జిల్లా పల్నాడు తాలూకా వేమవరం విలేజిదగ్గర ఉన్న రాళ్ళవాగులో 365 రోజులు నీరు ఉంటున్నది. నాగార్జునసాగర్‌లో నీరు వదలిన డ్రయినేజి వాటర్ అంతా అందులోకి వస్తుంది. అక్కడ ఇది వరకు ఒక ఆనకట్ట కట్టారు. ఆ ఆనకట్ట క్రింద 200 ఎకరాల పారుదలకు లోకలైజేషన్ చేసినట్లు ఉంది. అసలు దాని క్రింద 350 ఎకరాల పారుదలకు అవకాశం ఉంది. దాని క్రింద 200 ఎకరాల పారుదలకు లోకలైజేషన్ చేసినా, ఆ మేరకుకూడా పారుదల కాకుండా ఈనాడు 80 ఎకరాల కంటె ఎక్కువ పారుదల కావటంలేదు. రెండు మూడు సం॥ రాలనుండి వరినాట్లు పైర్లు ఎండిపోవడం, రైతుల నుండి మాత్రం బలవంతంగా శిస్తు వసూలు చేయుటం జరుగుతున్నది. ఇందులో నీరు లేకనా—కాదు. ఆనకట్ట ఎత్తును ఇంకో రెండు అడుగులు పెంచితే, ఆనకట్ట నుండి తీసిన కాలవలను కొంచెంలోతు వెడల్పు చేసినట్లయితే, దాదాపు 300, 400 ఎకరాలు పారుదల కావటానికి అవకాశం ఉంది. నాగార్జునసాగర్ డ్రయినేజి వాటర్ అందులోకి రావటంవల్ల అక్కడ 365 రోజులు నీరు వస్తుంది. అక్కడ నీళ్ళు గ్యారంటీ ఉంది. దానిని గురించి మంత్రి గారికి వ్రాయటం జరిగింది. ఈ సంవత్సరం యాక్చ్యువల్‌గా 80 ఎకరాలలో కంటె వాట్లు పడలేదు. ఆనకట్ట రెండు అడుగులు పెంచటానికి పెద్దఖర్చు కాదు. మైనర్ ఇరిగేషన్ మినిష్టర్‌గారు రెండువేల మైనర్ ఇరిగేషన్ వర్క్సు చేస్తున్నామని ఉపన్యాసం చెబుతుంటే రైతులు సంతోషపడుతున్నారు. కొత్తవి చేయటం విషయం వేరు. ఇపుడు ఉన్నదానిని రెండు అడుగులు ఎత్తు పెంచి కాలవలు వైడెన్ చేసి, డీపెన్ చేస్తే 400 ఎకరాలకు నీరు పారుదల అవుతుంది. మంత్రిగారు దీనిపైన తగిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం తరపున మంత్రిగారు స్టేట్‌మెంట్ ఇవ్వాలని కోరుతున్నాను.

Sri A. Venkata Reddi:—

The estimate amounting to Rs. 1,16,000 for the work pertaining to the construction of anicut across Rallavagu at Rami Reddi Katwa and supply channel of 2 miles, 6 furlongs length to feed the lands of Vemavaram village, Palnad taluk, Guntur district was sanctioned in the year 1963-64. The work was completed in 1968

As against the irrigation potential of 190 acres created, the ayacut actually developed is 111.00 acres. It is not correct to say that 200 acres were localised as wet and water is supplied to 80 acres only under the scheme.

The ryots in the upper reaches of the channel are reported to be resorting to breach irrigation. Due to this, there is diminution of flow in the channel and the tail end land could not receive water for irrigation. The Public Works Department has taken up the matter with the Revenue and Police authorities against the unauthorised breaches.

The supply channel is designed as Contour channel and it is mostly running in cutting for the proposed irrigation of 190 acres. As such,

raising the banks is not required except at a few places where F.S.L., is above ground level, if necessary

However, action is being taken to close the breaches and to remove the bed silt, wherever necessary and also to widen the tail-end channel to 3 ft. for free flow. Restoration of channel to the designed standards and improvements to the tail end channel are in progress. The works are expected to be completed by March 1975.

It is hoped that after completion of the works there will be free flow of water in the channel to benefit the area contemplated under the scheme.

దీనిలో నీరు పారని కారణం ఏమిటంటే—అనాధరైజ్డ్‌గా బ్రీచ్ చేసి నీరును 10-20
వ్యవసాయానికి వాడుతున్నారు అందువల్ల ఫ్లో తగ్గిపోయింది. కాలవలలో కూడ కొంత సిల్ట్ ఉంది. ఆ సిల్ట్ తీసివేస్తున్నాము. మార్చి లోపల కాలవలు వెడల్పు చేసి స్టాండర్డ్ మెయిన్‌టెయిన్ చేస్తాము. అది చేసిన తర్వాత నీరు ఫ్రీగా పారుదల అవుతుంది. దానికొరకు ఆనకట్ట రెయిజు చేయవలసిన అవసరం లేదని అనుకొంటున్నాము. దీని క్రింద ప్రిస్క్రయిబ్ చేసిన ఆయకట్టు పారటానికి ఇబ్బంది అయినపుడు—దానిని పరిశీలిస్తామని గౌ. సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎమ్. నాగిరెడ్డి:— మంత్రిగారికి డిపార్ట్‌మెంట్ పంపిన సమాధానంలోనే కొంచెం కాంట్రడిక్టరి యున్నది. తమరు కూడ గ్రహించి ఉంటారు. ఒక వైపున ఆనకట్ట రెయిజు చేయాల్సిన అవసరం లేదన్నారు. ఎఫ్. ఎస్. ఎల్. కు లోపలకొన్ని ప్రదేశాలు ఉంటే అని మాత్రము చూస్తాము అన్నారు. అది ఈవెన్‌గా లేదన్నమాట. సరిపోను కూడ లేదు అనేది ఒకటి. కాలవ 190 ఎకరాల పారుదలకు యిస్తే బ్రీచెస్ అంటున్నారు. నేను ఎరుగుదును. ఐ. డి., డ్రై. వెట్ మూడు రకాలు ఉండి బ్రీచెస్ పెట్టుకోవలసిన అవసరం ఉంటుంది. బ్రీచెస్ అంటే అడ్డుకట్టలు వేసి పారించుకోవడం జరిగి ఉండవచ్చు. దానికి కూడ కారణం, నీరు యిచ్చిన కాలువలో నీళ్ళు సరిపోవు. నీరు లెవెల్‌కు రావడం లేదు. వరి పైరు ఎండి పోతుందని చేస్తే చేసి ఉండవచ్చు అన్నారు. ఎందువల్ల జరుగుతున్నది అంటే కాలవలో నీళ్ళు సరిగా రాకపోవడమే. రెండు అడుగులు పెంచితే యింకా 200 ఎకరాలు వస్తుందని నేను షూర్‌గా చెబుతున్నాను. నాకు తెలుసు. ఊట ప్రదేశం. డ్రెయినేజువాటర్ వస్తుంది. ఫుల్ సప్లయి ఉన్నది. రెండు అడుగులు పెంచారు. పునాదికూడ అవసరంలేదు. వారు చెప్పిన దాని ప్రకారం సిల్ట్ అని వెడల్పు చాలా లేదని. అందువల్ల చివరికి పోలేదని అన్నారు. కాబట్టి నీళ్ళు సరిపోవడం లేదనేది లేదు. కాలవ డీపెన్‌చేయాలి, వైడెన్ చేయాలి. రెండు అడుగులు పెంచితే అడిషనల్ ఆయకట్టు వస్తుంది. బ్రీచెస్ అనే సమస్య ఉండదు. ప్రభుత్వం పునఃపరిశీలించమని తమ క్రింది ఉద్యోగస్థులకు వ్రాసి చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎ. వెంకటరెడ్డి:—కాలవలో నీరు పారని దానికి కారణాలు చెప్పాను. పైన ఉండే రైతులు యిరెగ్యులర్‌గా బ్రీచ్ చేసి నీళ్ళు తీసుకొని పారించుకొన్న పద్ధతిలో

సరిగా చాలడం లేదని చెప్పాను. పూడిక ఉండినా, దాని స్పెసిఫికేషన్స్ ప్రకారం ఈ మార్చిలోనే బహుశః అయిపోయి ఉంటుంది. ఏదైనా కొదవ ఉంటే 1975 మార్చిలో కంప్లీట్ అవుతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లు యింకా ఎక్కువ పొరుదలకు అవకాశం ఉన్నది. పనికి వస్తుంది అన్నప్పుడు అది పరిశీలిస్తానని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. నాగిరెడ్డి: --ఏ కారణాంవల్లనైనా యిప్పటికి సప్లయి చేయలేక పోయామన్నారు. కాబట్టి యిప్పటివరకు వేసిన డబుల్ వెట్ ఎసెస్‌మెంట్ తగ్గించే దానికి తమ డిపార్ట్‌మెంట్ తరపున రెవెన్యూ మినిష్టర్‌గారికి రికమెండ్ చేస్తారా?

శ్రీ. ఎ. వెంకటరెడ్డి :- పారించలేకపోయినామని కాదు. ఆయకట్టు పూర్తిగా సాగు కాలేదని చెప్పాను. పట్టా నంబర్లతో సహా 111 ఎకరాలు సాగు అయినట్లు లెక్కలు ఉన్నాయి. కంప్లీటుగా సాగుకాలేదు అనేదానికి కారణాలు యిచ్చినాను. ఇంకా ఎక్కువ భూమి సాగులోకి వస్తుందన్నప్పుడు ఆ స్కీమును పరిశీలిస్తానని చెపుతున్నాను

## VOTING OF DEMANDS FOR GRANTS FOR 1975-76.

Demand No. XXXIV—Agriculture.
Demand No. XXXIX—Forests.
Demand No. XXXIII—Co-operation.
Demand No. XXXVIII—Fisheries.
Demand No. XXXVI Animal Husbandry.
Demand No. XXXVII—Dairy Development.

శ్రీ ఎస్. నాగిరెడ్డి: అధ్యక్షా, నిన్న అగ్రికల్చర్ డిమాండ్ మీద కొంత మాట్లాడి ఉన్నాను. ఒకటి రెండు సూచనలు మాత్రం చెప్పి ఆ డిమాండ్ విషయం ముగిస్తాను. నేను కోరినట్లుగా నీటి సౌకర్యాలు అభివృద్ధి చేసేందుకు చేయవలె. పరపతి సౌకర్యాలు కూడ ఎక్కువగా పెంచేందుకు ప్రయత్నం చేయవలె. ఎరువులు 1972--73 లెక్కలు 1973–74 లో యిచ్చినారు. బాగా తెచ్చాము అన్నారు. 1974-75 లో ఎన్ని తెస్తారో వారు చెప్పవలసి ఉంటుంది. అయినప్పటికి కూడ కొరత అనేది స్పష్టముగా కనబడుతున్నది. కేంద్రప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి, అందులో ఆంధ్రదేశంలో కమర్షియల్ క్రాప్స్, ప్రత్తి, మిర్చి, టోబాకో పండే ప్రాంతాలు కాబట్టి ఎక్కువ వచ్చేటట్లు చూడవలసిన అవసరం యున్నది. వీటి అన్నిటికి మించి గిట్టుబాటు ధరలు అనే సమస్య మీద మంత్రిగారు ఎప్పటికప్పుడు అంగీకరిస్తున్నా దానిమీద ఏమి లేదు. ప్రత్తి ధరలు పడి పోతున్నాయి. పొగాకు ధరలు పడిపోతున్నాయి. మిర్చి ధరలు పడి పోతున్నాయి అన్ని వ్యాపార పంటల ధరలు పడిపోతున్నాయి. కాబట్టి దీని మీద శ్రద్ధ తీసుకొని రైతాంగానికి గిట్టుబాటు ధరలు అందేటట్లుగా, రైతాంగానికి వ్యవసాయ పనిముట్లు తదితర నిత్య జీవితావసర వస్తువులు సక్రమంగా అందేటట్లు చేసినప్పుడే రైతుల పరిస్థితి బాగు పడతాయని దృష్టికి తెస్తున్నాను. అదే సందర్భములో మార్కెటింగ్ మినిష్టర్‌గారి దృష్టికి కూడా ఒక విషయం తీసుకువచ్చాను. ప్రత్తి విషయంలో, పొగాకు విషయంలో మార్కెటింగ్ యార్డ్‌లో చేర్చడం వల్ల రైతులకు యిబ్బందులు అని. ముఖ్యంగా వర్జీనియా పొగాకు విషయంలో మార్కెటింగ్ యార్డ్‌లో పెట్టి ఆక్షనింగ్ సమస్య

వస్తే అక్కడ యార్డ్ సరిపోయేది లేదు. దానికి తగిన ప్లాట్‌ఫారమ్స్ ఉండవు. దానికి తగిన గోడౌన్స్ ఉండవు. దానికి తగిన రూఫింగ్ ఉండదు. రెండు రోజులు వర్జీనియా పొగాకు ప్లాటుఫారం మీద పడి ఉన్నది అంటే అది నశ్యానికి కూడ పనికి రాకుండా పోయేటటువంటి పరిస్థితి. అందుకని చివరకు విసుగుపుట్టి పొగాకు ట్రేడర్స్, రైతులు హైకోర్ట్‌కు వెళ్లడం జరిగింది. వారికి తగిన ఫెసిలిటీస్ కలిగించేటంత వరకు ఈ పన్ను వేయడానికి వీలు లేదు కాబట్టి తగిన వసతులు కలిగించారా లేదా అనే విషయాన్ని లోయర్ కోర్ట్స్ చూడాలి. చూచిన తరువాత వేయాలని చెప్పినారు. అయినప్పటికి గుంటూరు మార్కెటింగ్ సొసైటి వారు, ఒంగోలు మార్కెటింగ్ యార్డ్ వారు మొన్న పెంచిన పన్నులతో సహా 100 రూపాయలు 20 పైసలు చొప్పున పన్నులు కట్టాలని డిమాండ్ నోటీసులు, పినలైజేషన్ నోటీసులు యిస్తున్నారు. దానిని గురించి చీఫ్ మినిష్టర్‌గారికి కాంగ్రెస్ తరపున, కమ్యూనిస్టు తరపున స్వతంత్రుల తరపున అందరము వెళ్లి రిప్రజంట్ చేసినాము. దీని విషయములో వెంటనే పరిశీలించి లోయర్ కోర్ట్స్ పరిశీలించేంతవరకు మార్కెట్ యార్డ్ నుంచి 100 రూపాయలు 20 పైసలు పడకుండా చూడవలసిన అవసరం ఉంటుంది.

కోఆపరేషన్ మంత్రిగారు యిక్కడ లేరు. కోఆపరేషన్ మంత్రిగారు చాల శ్రద్ధగా బలహీన వర్గాలకు సహాయం చేయాలని, లారీలు టాక్సీలు యిలాంటివి కొన్ని పెట్టాలని చేస్తూనే ఉన్నారు. సంతోషం. అయితే వారి సంతోషంలో ఎక్కువ రిజిష్టర్ చేస్తూ ఉంటే లారీలకు యిచ్చే డబ్బు 10 శాతం సరిపోవడం లేదు. అదనముగా పెంచాలి. అలాగే చేసిస్ లాంటివి కూడ లారీలకు సప్లయి చేయగలగాలి. ట్రాన్స్‌పోర్ట్ మినిష్టర్‌గారి దృష్టికి కూడ తీసుకువచ్చాము. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ పర్మిట్స్ ఉన్నప్పుడే ఇవి ఏమైన వయబుల్‌గా ఉంటాయి. ఇంటర్ స్టేట్ ట్రాన్స్‌పోర్ట్ లేకపోతే మన స్టేట్‌లోనే లారీలు తిరగాలనేటట్లయితే ముఖ్యంగా కోఆపరేటివ్ సెక్టార్‌లో ఉన్న వాటికి, పన్నులు పెంచిన తరువాత లాస్‌కు గురి కావడం, అవి పని చేసే పరిస్థితులులేవు. ఇవ్వాళ 500 కు వస్తున్నాయి అంటున్నారు. వాటిలో కోఆపరేటివ్ బేసిస్ మీద ఏ లారీలు అయితే రిజిస్టర్ కాబడి ప్రభుత్వం బ్యాంకులు ఋణాలు యిచ్చినాయో వీటన్నిటికి యింటర్ స్టేట్ పర్మిట్స్ యివ్వాలని, ఆ రకంగా ఆదుకోవాలని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. సైకిల్ రిక్షాల విషయంలో కూడ డ్రైవరే సైకిల్ రిక్షాలు త్రొక్కాలనేటప్పటికి పోలీసు డిపార్ట్‌మెంట్, యితర డిపార్ట్‌మెంట్స్ లైసెన్స్‌లు యివ్వడం లేదు. అవన్ని ప్రైవేటుగా 20, 30, పిల్లల పేర భార్యల పేర, కూతుళ్ల పేర, మేనగోడళ్ల పేరున తెచ్చుకుంటున్నారు. అలా కాకుండా త్రొక్కేవాడికే సైకిల్ రిక్షా అనే బేసిస్‌తో పోలీసు డిపార్ట్‌మెంట్‌ను కన్‌సల్ట్ చేసి రిక్షా డ్రైవర్‌లకు యివ్వాలని మనవి చేస్తున్నాను.

Demand No XXXIV—Agriculture
Demand No XXXIX—Forests
Demand No XXXIII—Co-operation
Demand No XXXVIII—Fisheries.
Demand No XXXVI—Animal Husbandry
Demand No XXXVII—Dairy Development

ఫిషరీస్ విషయంలో ఒక విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తాను. మనం ఎంత దిగజారుడుతనంలో ఉన్నామో ఈ ఫిషరీస్ యిండస్ట్రీలో ఉదాహరణ చెపుతాను 1970 లో 2,500 పడవలు మహారాష్ట్రంలో ఉన్నాయి. గుజరాత్‌లో 1,874 పడవలు ఉన్నాయి కేరళలో 1804 పడవలు ఉన్నాయి. మద్రాసులో 1166 పడవలు ఉన్నాయి ఆంధ్రలో 300 పడవలు మాత్రమే ఉన్నాయి కేరళకు 400 మైళ్ళ కోస్తా ఉంటే ఆంధ్రప్రదేశ్‌కు 600మైళ్ల కోస్తా యున్నది 600 మైళ్ళ కోస్తా ఉన్న దానిలో ఏ రాష్ట్రానికి కంపేర్ చేసినా తక్కువే. ఎలక్ట్రిసిటిలో తక్కువ. రోడ్లలో తక్కువ అన్నిటిలో తక్కువ చేపలలో విటమిన్ కంటెంటు ఎక్కువగా ఉండడానికి అవకాశం వున్నది. 600 మైళ్ల కోస్తా ఉండే దానికి తక్కువే. వైజాగ్ పోర్టులో 50 మంది బోట్లు వెళ్ళవలసి ఉండడానికి అవకాశం లేదనే నిషేధం పెట్టినారు. 2,000 పైన ఫిషింగ్ బోట్స్ ఉన్నాయి. 300 ఫిషింగ్ బోట్స్ వరకు ఆంధ్రదేశంలో ఉన్నాయి. మిగతా ఫిషింగ్ బోట్స్ అన్నీ ఎక్కడ పని చేయాలి కాకినాడ రేవులో పని చేయాలి ఇప్పటికే అక్కడ ఉండే అవకాశాలు తగ్గిపోయినాయి. సరిపోవడం లేదు ప్రభుత్వం. తరఫున చెప్పిన బడ్జెట్‌లో నిజాం పట్టణం, నరసాపూర్, కాకినాడ సెకండ్ స్టేజి పూర్తి చెయడం ద్వారా చేస్తామని షిపింగ్ బోట్స్‌కు అవకాశం యిస్తామని అన్నారు. అది కూడ యిప్పటేటు ఇప్పటికైనా చేయకపోయినట్లయితే ఫిషింగ్‌లో బ్రతికే వారందరు అనేక యిబ్బందులకు గురి కావలసి వస్తుంది.

10-30 a.m. అలాగే ఫిషింగ్‌లో ట్రెయిన్ అయిన వారిని 200 అప్లికేషన్సు పెండింగులో వుంటే ఈ బడ్జెట్‌లో 8·5 లక్షలు మాత్రం కేటాయించరు. దానికి నాలుగైదు బోట్లు కంటే ఎక్కువ రావు. వారి గతేమిటి? వారి జీవనోపాధి గురించి ఏమి ఆలోచిస్తున్నారు? ప్రభుత్వానికి ఫిషింగ్ అంటే ఎంత అలసత్వమో దీనినిబట్టి అర్థమవుతున్నది. సబ్సిడీ విషయంలో కూడా మన ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకంటే, దీనిపై ఎక్కువ శీతకన్ను వేస్తున్నది. ఆయిల్ ధరలు బాగా పెరిగిపోతున్నవి ఈ ఫిషింగ్ ఇండస్ట్రీలో మెకనైజుడు బోట్లుపనిచేయడానికి రాష్ట్రప్రభుత్వం 25 పర్సెంట్ సబ్సిడీ యిస్తే కేంద్ర ప్రభుత్వం 25 పర్సెంట్ యివ్వడానికి తయారుగావున్నది. ఇతర రాష్ట్రాలు కేంద్రం యిచ్చే ఈ సబ్సిడీని బాగా వుపయోగించుకుంటున్నాయి. ఆ విధంగా ఫిషర్‌మన్‌ను ఆదుకుంటున్నాయి. మన రాష్ట్రంలో మాత్రం దాని గురించి ఏమీ చెయ్యడం లేదు. దానిని వెంటనే ఇక్కడ కూడా వుపయోగించుకొనవలసిన అవసరమున్నది

ఇంక, ఫిషర్‌మన్‌కు ప్రొవైడ్ చేయవలసిన బేసిక్ ఎమినిటిస్ విషయమున్నది. వారి జీవితాలు ఏ విధంగా వున్నాయో మనకు తెలుసు. సముద్రపు ఒడ్డున వున్న వారికి మంచినీటి వసతి లేదు మంచి గుడిసెలు లేవు. కంపులో ఉంటున్నారు. వారికి సోషల్ వెల్ఫేర్ నుంచి డబ్బు యిచ్చి, ఇళ్ళు కట్టడం, బావులు త్రవ్వడం చెయ్యాలి,

స్కూల్సులో హైస్కూలు మిడిల్ స్కూలు కాలేజ్ ఎడ్యుకేషన్‌కు సంబంధించి ఫుల్ కన్‌సెషన్ వారికి అమలు జరగడం లేదు. అది అమలు జరుపవలసిన అవసరమున్నది.

ఇంక, వైద్యం విషయమున్నది. కనీసం మొబైల్ వాన్స్ అయినా పెట్టి, ఈ కోస్తా ప్రాంతంలో వుండే ఫిషర్‌మన్‌కు వైద్య సౌకర్యం కలిగించాలి. అలాగే, ఈ ఫిషింగ్ విలేజెస్ కోస్తా పొడవునా అక్కడొకటి అక్కడొకటిగా ఉంటున్నాయి వాటికి కమ్యూనికేషన్స్ అసలు లేవు. ఈ రోడ్సు, కమ్యూనికేషన్స్ సౌకర్యం కల్పించవలసిన అవసరం ఎంతయినా వున్నది. ఫెయిర్ ప్రైస్ షాప్సుద్వారా వారికి ఆహారధాన్యాలు అందజేయాలి. లేకపోతే వారి జీవితం గడవడమే కష్టమవుతుంది. బంజర్లు వుంటే వాటిని వారికి యివ్వడంద్వారా కూడా సహకారం చేయవలసిన అవసరమున్నది.

ఇంక, ఫారెస్టు విషయంలో ఒక మాట చెబుతాను. అనేకచోట్ల ఫారెస్టు అని ఎక్కౌంటులో వుండడమే తప్ప అక్కడ ఫారెస్టు అసలు వుండదు. పిచ్చి తంగేళ్లు, పిచ్చిచెట్లు మొక్కలు తప్ప అక్కడ యింకేమిలేదు. అడవులు లేకపోతే వర్షాలు రావనే ప్రభుత్వ ఆశయం మంచిదే. అడవులు వుండడం అవసరమే. వున్న అడవులను సంరక్షించుకోవడం అవసరమే. కాని, అడవి అని ఎకౌంటుగా వుంది. అక్కడేమీ లేకుండా, సాగుకు లాయకీ అయిన భూమి, ఊరికి ఆనుకొని వున్న వాటి గురించి ఆలోచించాలి. వినుకొండ తాలూకాలో మాలవాడ అనే ఊరు వుంది, అగ్నిగుండాల దగ్గర. అక్కడ వారికి వేరే జీవనాధారంలేదు. ఇటువంటి హరిజనులు వున్నచోట, సాగుకు లాయకీ అయిన భూమి వున్నచోట, అక్కడ ఏ విధంగాను ఫారెస్టు పెంచడానికి అవకాశం లేనిచోట, రెవిన్యూ డిపార్టుమెంటు, ఫారెస్టు డిపార్టుమెంటు జాయింట్ ఇనస్పెక్షన్ కండక్టు చేసి, లోకల్ ఎం. ఎల్. ఏ. స్ ను కలుపుకుని, వాటిని వన్స్‌ఫర్ ఆల్ పరిష్కారం చేస్తే బాగుంటుంది. ప్రతి సంవత్సరం మేము రావడం, మీరు యివ్వమనడం, వారు జొరబడుతున్నారని పరెస్టుచెయ్యడం, ఈ విధంగా జరుగుతున్నదని మీరు వెళ్లి పైర్లు ధ్వంసం చేయడం, ఇట్లాగాకుండా, వన్స్‌ఫర్ ఆల్ దీనిని పరిష్కారం చెయ్యాలని చెబుతున్నాను. నేను ఎన్నిసార్లుగానో ఈ విషయం చెబుతున్నాను. నిన్ననే ఫారెస్టు ఎడ్వయిజరీ బోర్డులో చన్నాయపాలెంకు సంబంధించి, 30 ఏళ్లబట్టి సాగుచేసుకుంటూ వుంటే యివాళ యిచ్చారు. అట్లాగే అన్నీ వన్స్‌ఫర్ ఆల్ పరిష్కారం చెయ్యాలని నేను తమ దృష్టికి తీసుకు వస్తున్నాను.

ఇంక, కోఆపరేషన్ విషయంలో మంత్రిగారు ఎంత ఉత్సాహంగా అయితే బలహీన వర్గాలకు, పేద వర్గాలకు ఎంతయితే కృషి చేయాలనుకుంటున్నారో, క్రింద మాత్రం ఆ విధంగా జరగడం లేదు. అందువలన, ఈ క్రింద వున్న ఆఫీసర్లు వీటికి సంబంధించి తీవ్రంగా కృషి చేయడానికి గాను, వారిపై అవసరమైన చర్యలు

తీసుకుని, వీటిని అమలు జరుపడానికి పూనుకుంటారని ఆశిస్తున్నాను. అంతేగాక, ఈ బలహీన వర్గాల సంక్షేమానికి సంబంధించి యిస్తున్న గ్రాంట్సు యింకా హెచ్చు చేసి, ఈ లారీన్‌కు ఏది పర్సెంటుగాని, ఇంటర్‌స్టేట్ ట్రాన్స్‌పోర్టు విషయంలోగాని, సైకిల్ రిక్షాలకు పర్మిషన్ విషయంలోగాని, యితరత్రా, ఈ కార్యక్రమాలన్ని చేపట్టవలసివుంది. ఇప్పుడు, ఈ ఎరుకల, యానాది, మంగలి, చాకలి ఈ వర్గాల వారు సొసైటీస్ ఏర్పాటు చేసుకుంటున్నారు. వారికి ఎక్కువగా గ్రాంట్సు యివ్వడానికి ప్రయత్నించాలి. అంతేగాక, ఈ విషయంలో అన్ని డిపార్టుమెంట్సుతోను సరియైన కోఆర్డినేషన్ అవసరం. అన్ని డిపార్టుమెంట్సు సమన్వయంతో ఈ కార్యక్రమాలను చేబడితే అనుకున్నవి అమలుజరగడానికి అవకాశముంటున్నదని మనవి జేస్తున్నాను. ఈ అన్ని డిపార్టుమెంట్సు యొక్క కోఆర్డినేషన్‌కు మంత్రిగారు పూనుకుంటారని ఆశిస్తూ, నాకీ అవకాశం కలగజేసిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుతూ యింతటితో విరమిస్తున్నాను.

శ్రీ వై. వెంకట్రావు: అధ్యక్షా, ఈ డిమాండ్సును బలపరుస్తూ తమద్వారా కొన్ని సూచనలు వారికి అందజేయాలనుకుంటున్నాను. ఇప్పుడు, ముఖ్యంగా, అగ్రికల్చర్ డిమాండుకు సంబంధించి భారీఎత్తున కేటాయింపులు జరిగితే బాగుండేది. ఆ కేటాయింపులు భారీఎత్తున జరగలేదని నేను బాధపడుతున్నాను. దీని ప్రాముఖ్యతను కేంద్ర ప్రభుత్వంకూడా గమనించినట్లుగా విదితమవుతున్నది. అగ్రికల్చరకు, పవర్‌కు టాప్ ప్రయారిటీ యిచ్చినట్లు ఇటీవల కేంద్ర బడ్జెట్‌లో కూడా అది పొందుపరచినట్లు మనం గమనిస్తే, తెలుస్తుంది. ఈనాడు ధరలు విపరీతంగా పెరిగిపోతున్నవి. ఈ ధరలను అదుపులో పెట్టాలంటే ఒకటే మార్గం వున్నది. అధికోత్పత్తి సాధించడం, తద్వారానే సామాన్యప్రజానీకానికి అందుబాటులో వుండేటట్లుగా ధరలను స్థిరీకరణ చెయ్యడానికి, అదుపులో పెట్టడానికి అవకాశం వుంటుందని నేను భావిస్తున్నాను అధికోత్పత్తి సాధించడానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది గాని, ఆ కృషి చాలదని నేను మనవి జేస్తున్నాను.

ఫెర్టిలైజర్స్ విషయమున్నది. గత సంవత్సరం ఫెర్టిలైజర్స్ సరఫరా సరిగా లేక, రైతాంగం బాధపడిన విషయం తమకు కూడా తెలుసు. కాని, మన వ్యవసాయశాఖా మంత్రిగారికి ఆ విషయం తెలియజేసిన తరువాత, వారు తగిన శ్రద్ధ తీసుకోవడం, ఫెర్టిలైజర్స్ సరఫరా బాగు పడడం, కార్డుసిస్టమ్ ప్రవేశపెట్టడం జరిగింది. ముఖ్యంగా, రబీ పంటలకు, దాళ్వా పంటలకు ఫెర్టిలైజర్ చాలా నిండుగా సరఫరా అయినందుకు నేను వ్యవసాయశాఖామాత్యులను ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. కాని, అది చాలదు.

ఫెర్టిలైజరే కాదు. అధికోత్పత్తికి తోడ్పడాలంటే, ముఖ్యంగా కావలసినది—వాటర్, 'వాటర్ ఈజ్ లిక్విడ్ గోల్డ్' అన్నారు. దాని ప్రాముఖ్యత చెప్పడానికి

వీల్లేదు. మోడరనైజేషన్ ఆఫ్ డెల్టా చెబుతూ వచ్చాము. ఈనాడు కాస్ట్ ఆఫ్ కల్టివేషన్ పెరిగింది, ఫెర్టిలైజర్– 28·28 కోరమాండల్ తయారు జేసేది, 60, 70 రు.లు వుండేది రు. 150 లు అయింది. యూరియాకు రెట్టింపు కావడం జరిగింది. వ్యవసాయ కూలీకి పది రు.ల దాకా మేము రబీపంటలో యివ్వడం జరిగింది. ఇవాళ, వారికి పది రు.లు యిచ్చినా చాలని పరిస్థితులు వున్నాయి. మాపై డ్రెయినేజుకు సంబంధించిచేపినా ఫర్వాలేదు, అడిషనల్ వెట్ ఎసెస్‌మెంట్ అడిగినా ఫర్వాలేదు. కమర్షియల్ టాక్సు వేసినా బాధలేదు. కాని, మాకు సౌకర్యాలు కల్పిస్తున్నదా? లేదా? అన్నది గమనించాలి. రైతులకు గిట్టుబాటయిన ధర లేదు. నేషనల్ అగ్రికల్చర్ ప్రైస్‌కమిషన్ వారి మీద మీరు వత్తిడి తీసుకు వచ్చి రైతుకు గిట్టుబాటయిన ధర యివ్వాలని మీరు ఒత్తిడి తీసుకురావాలి. సన్నకారు రైతు, మార్జినల్ ఫార్మర్ల వారి ఆర్థిక పరిస్థితి బాగా వుండాలంటే, సన్నకారు రైతు, వ్యవసాయకూలీ బాగుపడాలంటే ముఖ్యంగా, వారు పండించుకున్న తరువాత, ప్రొడ్యూసర్స్ లెవీ యిచ్చిన తరువాత కూడా రబీకి పంటవెయ్యాలంటే వారు విత్‌హోల్డ్ చేసే పరిస్థితి లేక కాస్తోకూస్తో డిస్ట్రెస్ సేల్సుకు అమ్ముకునే పరిస్థితి ఏర్పడింది.

సన్నకారు రైతులను ఆదుకోవాలి. మార్జినల్ ఫార్మర్సును ఆదుకోవాలి. అప్పుడే అధి 10-40
కోత్పత్తిని సాధించగలుగుతారు. ప్రొడ్యూసరుకూ, కన్స్యూమరుకూ మధ్య మిడిల్ క్లాసు–మధ్య దళారీవర్గం లాభం పొందుతున్నారు. ఆ వర్గాన్ని ఎలిమినేట్ చేయగలిగితే రైతాంగానికి, ప్రజానీకానికీ సేవ చేసినవారమవుతాము అని మనవి చేస్తున్నాను. ఫర్టిలైజర్సు విషయంలో బేసల్ డ్రెసింగ్ సమయంలో సరైన మోతాదులో కాంప్లెక్సు ఎరువులు రావడం లేదు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి కూడా తెచ్చాను. ఆ సమయంలో యూరియా వస్తుంది. ఈ విషయాలను మంత్రిగారు దృష్టిలో పెట్టుకొని సవరించ వలసివుంటుంది. ఫర్టిలైజర్సు సరఫరా చేసే విధానం కూడా–ఖరీఫ్ పంటలసమయంలో ఎక్కువగా యిస్తే అధికోత్పత్తి సాధించడానికి అవకాశం ఉంటుంది. దానితోపాటు సస్య రక్షణ చర్యలు కూడా తీసుకోవాలి. కొత్తకొత్త వరివంగడాలతో పాటు కొత్తకొత్త జబ్బులుకూడా వస్తున్నాయి. కనీవినీ ఎరుగనంతటి రోగాలు వస్తున్నాయి. సస్య రక్షణ చర్యలు చాలా అవసరం. స్ప్రేయర్సు కావాలి. అన్ సర్వీసబుల్ స్ప్రేయర్సు తప్ప సమితి హెడ్‌క్వార్టర్సులో కూడా మంచి స్ప్రేయర్సు లేవు. వాటిని కండిషనులో పెట్టమని అడుగుతున్నప్పటికి యింతవరకూ జరగలేదు. క్రిమికీటక మందులు తయారు చేయడానికి కొంతమందికి లైసెన్సులిచ్చారు. వారు తయారుచేసిన అన్నిటి లోనూకూడా ఎడల్ట్రేషను ఉన్నది. ప్యూర్ పాయిజన్ కూడా దొరకనంతగా ఎడల్ట్రేషను అంతటా వున్నది. వారినుంచి మేము మందులు కొనినప్పుడు మంచి వాసన వస్తాయి. తీసుకవెళ్లి గోడౌనులో పెట్టుకొని పొలంలోకి తీసుకువెళ్లేటప్పటికి వాసన వుండదు. వాటి ఎఫెక్టు ఉండదు. పురుగులుకూడా వాటినుంచి యిమ్యూనిటీ పొందుతున్నాయి.

ఎడల్ట్రేషను లేకుండా చూడవలసిన బాధ్యత వున్నదని మనవి చేస్తున్నాను. తరువాత స్టోరేజి ఫెసిలిటీస్, క్రెడిట్ ఫెసిలిటీస్ కూడా అవసరం. కో ఆపరేటివ్ సెక్టారులో సి. ఎల్. ఎం. బి. రైతుకు సహాయం చేయడానికి వస్తున్నది. వారు ఎన్‌కంబరెన్సు సర్టిఫికేటు లేకుండా యిస్తామంటున్నారు. స్టాంపు డ్యూటీ కూడా అవసరం లేదన్నారు, సంతోషం. ఈజీ ఫ్లో ఆఫ్ క్రెడిట్‌కు వున్న అనుబంధాలు తొలగించి సన్నకారు రైతాంగానికి క్రెడిట్ సప్లయి అయ్యేటట్లు చేయాలి. ప్రభుత్వం ఫర్టిలైజర్సు విషయంలో తీసుకుంటున్న శ్రద్ధ సీడ్స్ విషయంలో తీసుకోవడంలేదు. వారి పాలసీ నోటులో పదిశాతం సీడ్సు మాత్రమే తయారు చేయగలిగాము అన్నారు. కృష్ణా వెస్టరన్ డెల్టాలో, గుంటూరు, కృష్ణా జిల్లాలలో ఈ సంవత్సరం 6 లక్షల ఎకరాలలో లోకలైజుచేస్తే 4 లక్షల ఎకరాలలో దాళవా వేయడం జరిగింది. అందులో దాదాపు సగం హై ఈల్డింగు వెరైటీస్ వేశారు. డిపార్టుమెంటల్ అధికారులు యిచ్చిన లెక్కల ప్రకారమే 1500 టన్నుల విత్తనాలు యిచ్చారు. రెండు వేల టన్నులు యితర చోట్ల నుంచి తెచ్చుకోడానికి ఏర్పాటు చేశారు. 6 లక్షల ఎకరాలకు విత్తనాలు కావాలంటే 7,500 టన్నులు కావాలి. రైతుఎక్కడ నుంచి తెచ్చుకోవాలి? ఫుడ్ అండ్ అగ్రికల్చరు సెక్రటరీ, వ్యవసాయ శాఖ డైరెక్టరు వచ్చి మీటింగు పెట్టితే మేముకూడా అందులో పాల్గొన్నాము. సీడ్సు సప్లయి చేస్తామన్నారు. కానీ కాలేదు. నెల్లూరు జిల్లా నుంచి సీడ్సు తెచ్చుకుంటే జర్మినేషను లేక సీడ్‌బెడ్స్ అన్నీ నాశనమైపోయాయి. లేటుగా సీడ్ బెడ్స్ రెయిజు చేయడం, ఇబ్బందిపడడం జరిగింది. సీడ్స్ విషయంలో సెల్ఫ్ సఫిషియంటుగా వుండేందుకు వీలుగా సీడ్‌ఫారమ్సు స్ట్రెన్దెన్ చేయాలి. అగ్రికల్చరు డైరెక్టరుగారు కూడా సిఫార్సు చేశారు. నేషనల్ సీడ్స్ కార్పొరేషను వారిని తీసుకువచ్చి ఆ క్షేత్రాలను చూపించడం కూడా జరిగింది. సీడ్స్ సక్రమంగా అందేటట్లు చూడాలి. కాటన్ పరిస్థితికూడా యిట్లాగే ఉంది. ఎక్కువ ఖర్చుపెట్టి కాటన్ తయారు చేసిన తరువాత కాటన్ కార్పొరేషను పెద్దెత్తున మార్కెటులోకి ఎంటర్ అవుతామన్నారు కానీ యింతవరకూ జరగలేదు. వ్యవసాయశాఖామాత్యులు, కేంద్రమంత్రి రఘురామయ్యగారు, ముఖ్యమంత్రిగారు— వీరంతా తగు శ్రద్ధ తీసుకుంటున్నారు. కన్సల్టేషను జరుపుతున్నారట. కానీ త్వరితగతిన కాటన్ కార్పొరేషను మార్కెటులోకి ఎంటరయ్యి ఈ స్టాక్సు త్వరగా విడుదల అయ్యేటట్లు చూడాలని కోరుతున్నాను. హై ఈల్డింగు వెరైటీలున్నాయి క్రాస్ ప్రోగ్రాము వున్నది. గుంటూరు జిల్లాలో ఏరోడ్డున వెడుతున్నా ఎక్కువగా దిగుబడినిచ్చే వరివంగడాలు — జయ, రత్న, హంస వంటివి వున్నాయి. ప్రచార సాధనాలున్నాయి. కానీ విత్తనాల సప్లయి సరిపడునంతగా లేదు. మనకు ఆంధ్ర ప్రదేశ అగ్రికల్చరల్ యూనివర్సిటీ వున్నది. మార్టేరు రిసెర్చి స్టేషనులో అనేక రకాల వరివంగడాలు తయారు చేయడం జరిగింది. అగ్రికల్చరల్ యూనివర్సిటీలో టీచింగు, రిసెర్చిస్టేషన్సు చాలా వున్నాయి. వాటికి భారీ ఎత్తున కేటాయింపులు జరగాలి. ఈ సంవత్సరం 55 లక్షల రూపాయలవరకూ కేటాయింపు వున్నట్లున్నది, కానీ

అగ్రికల్చరు యూనివర్సిటీకి ఎడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్సు ఏమీ లేని పరిస్థితి వున్నది. ప్రక్కన వున్న మదరాసు రాష్ట్రంలో మూడు సంవత్సరాల క్రితం అగ్రికల్చరల్ యూనివర్సిటీ పెట్టితే వారికి బిల్డింగు కాంప్లెక్సు వచ్చింది. లూధియానా, హిస్సారులలో పెద్ద పెద్ద బిల్డింగ్సు వున్నాయి. ఇక్కడకూడా ఎడ్మినిస్ట్రేటివు బిల్డింగ్సు యితర సౌకర్యాలూ కలుగచేయాలని మనవి చేస్తున్నాను.

కో ఆపరేషన్ శాఖద్వారా సమాజంలో అట్టడుగునవున్నవారికి సహాయం చేయాలనేది ప్రభుత్వ విధానం. ఈనాడు వీకర్ సెక్షన్సుకు ఎక్కువగా కేటాయింపులు జరిగాయి. మంత్రిగారు తగు శ్రద్ధ తీసుకొని రిక్షాలవారికి, ఆటోరిక్షాలవారికి, టాక్సిడ్రైవర్సుకూ, రజకులకూ — యిటువంటివారందరికి చాలా సహాయం లందేటట్లు చేస్తున్నారు. కాని ఆ సహాయం చాలదు. ఇంకా ఎక్కువగా ఫండ్సు ప్రొవైడ్ చేసి, అవసరమైతే స్పెషల్ ఎసిస్టెన్సు తీసుకొని కో ఆపరేటివ్ సెక్టారులో ఎక్కువగా సహాయం చేయాలని కో ఆపరేషన్ మంత్రిగారిని కోరుతున్నాను.

డెయిరీ డెవలప్‌మెంటుగురించి ఒకమాట చెప్పాలి. నాగిరెడ్డిగారు చెప్పినట్లు హాస్పిటల్సులో మందులు లేవు. సన్నకారు రైతులకు మిల్క్ యానిమల్స్‌ను పంపకం చేస్తున్నారు. కాటిల్ ఫీడ్ కావాలి. కృష్ణా జిల్లాలో ఫీడ్ మిక్సింగ్‌ప్లాంట్సు 1–2 ఉన్నాయి. వాటిని అదనంగా నెలకొల్పవలసిన అవసరమున్నది. కొన్ని ప్రాంతాలలో ఫ్లష్ సీజనులో మిల్క్ ప్రొక్యూర్ చేయడం లేదు. రైతుల నుంచి మిల్కు తీసుకొని రైతుకు గిట్టుబాటుగా వుండేటట్లుగా ధర పెంచాలి. హాస్పిటల్సులోని పశువులకు వైద్య సౌకర్యం కలుగజేసినా, కలుగజేయకపోయినా, సన్నకారు రైతులకు వ్యవసాయ కూలీలకు యిచ్చిన పశువులకైనా తగిన మందులు సౌకర్యం కలుగజేస్తారని ఆశిస్తూ నేను సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎమ్. బాగారెడ్డి :— అధ్యక్షా, నేను ముఖ్యంగా చెరుకు వుత్పత్తి చేసే 10-5
రైతుల ఇబ్బందులను గురించి మాట్లాడదలచుకున్నాను. గత కొన్నిరోజులలో అంతర్జాతీయ మార్కెట్లలో చక్కెర ధరలు పదింతలు కంటె ఎక్కువ పెరిగాయి. గతంలో క్వింటాలు రు. 60–80 లుంటే ఈ రోజున వెయ్యి రూపాయిలు కంటె ఎక్కువైనది. యూరపియన్ మార్కెటులో టన్ను 40 పౌనులుండేది ఈ రోజున 600 పౌండ్లు ఐనది. భారత దేశం ఇంతకు పూర్వం కూడా చక్కెర ఎగుమతిచేసేది. స్థానిక మార్కెటు కంటె అంతర్జాతీయ మార్కెటులో తక్కువ ధరకు నష్టం మీద ఎగుమతి చేసేది. అదృష్ట వశాత్తు ఈ సంవత్సరం చక్కెర ఎగుమతుల వల్ల 360 కోట్ల రూపాయిలు భారత ప్రభుత్వం సంపాదించింది. ఈ డిమాండు చిన్నది అని చెప్పడానికి లేదు. అంతర్జాతీయ మార్కెటులో 8 మిలియన్ల టన్నుల డిమాండు వుంది. ఐదు లక్షల టన్నులు మాత్రమే మనం ఎగుమతి చేస్తున్నాం. నిపుణులు చెప్పిన దానిని బట్టి ఈ డిమాండు 1980 వరకు ఇదే విధంగా కంటిన్యూ అవుతుందని

తెలుస్తున్నది. భారత ప్రభుత్వం వెయ్యి కోట్ల రూపాయిల విలువ కలిగిన చక్కెర ఎగుమతి చేయాలి అనుకుంటున్నది. వెయ్యి కోట్లు కంటె ఎక్కువ చేస్తే పెట్రోలు, డీసెలు ఆయిలు వంటి వాటిపై మనం వెచ్చిస్తున్న ఫారిన్ ఎక్స్చేంజి చక్కెర ఎగుమతుల రూపంగా సర్దుబాటు చేసుకోవచ్చు, చక్కెర ఎగుమతి ఎక్కువ చేయాలంటే వుత్పత్తి ఎక్కువ చేయాలి. చక్కెర వుత్పత్తి ఎక్కువ కావాలంటే చెరుకు వుత్పత్తికూడా ఎక్కువ కావాలి. చెరుకు వుత్పత్తి ఎక్కువ చేయడానికి మనం ఏమి చేస్తున్నామని ఆలోచించాలి. గతంలోని బెల్లం ధరలతో కాని చక్కెర ఫాక్టరీల వారు ఇచ్చే ధరలతో కాని లెక్క చూస్తే ఎక్కువ చేయలేదు. వ్యవసాయ ఖర్చులు పెరిగాయి. ఎరువుల ధరలు 100 శాతం పెరిగాయి. పన్నులు పెరిగాయి. వ్యవసాయ ఖర్చులు 50 శాతం కంటె ఎక్కువ పెరిగాయి చెరుకుకు ఇచ్చే ధర మాత్రం – గత సంవత్సరం రు. 140 లు టన్నుకు ఇస్తే ఈ సంవత్సరం రూ. 120 లు చేసారు. బెల్లం ధరకూడా గత సంవత్సరం క్వింటాలు రూ. 200 లుంటే ఈ సంవత్సరం రూ. 100 లు కంటె తక్కువైనది. ఈ పరిస్థితులలో రైతులు ధార్మిక బుద్ధితోనే చెరుకు పండించాలంటే జరిగేదికాదు. ఎవరైనా ఏ పంట వల్ల ఎక్కువ ఆదాయం వస్తే దానిని ఎక్కువ పెడతారు. ఈ పరిస్థితులలో చెరుకు పండే ఏరియా తగ్గిపోయే ప్రమాదం వుంది. తగ్గిపోతున్నది కూడా. మద్రాసులో ఇటీవలనే 50 శాతం చెరుకు ఏరియా తగ్గిపోయిందని ఎనౌన్స్ చేసారు. మన రాష్ట్రంలో కూడా తగ్గిపోయే సూచనలున్నాయి. మన దేశానికి వెయ్యి కోట్ల రూపాయిల విలువైన ఫారిన్ ఎక్స్చేంజి వచ్చే అవకాశం వున్నప్పుడు దానిని చూచుకుని ఎక్కువ ఇన్సెంటివ్స్ చెరుకు వుత్పత్తిదారులకు ఇస్తే తప్ప పంట కాన్‌స్టెంటుగా వుండదని మనవి చేస్తున్నాను. ప్రస్తుతం బెల్లం ధర క్వింటాలు రూ. 100 లు కంటె తక్కువ వుంది. దానిని తేలికగా చక్కెర చేయవచ్చును. క్వింటాలు రు. 170 లకు కొన్నప్పటికి చక్కెర రు. 300 లకు తయారవుతుంది. మన మంత్రిగారికి వ్యవసాయం తెలుసు. వ్యవసాయదారులంటే సానుభూతి కలవారు. రూ. 350 లు క్వింటాలు పెట్టి రూ. 170 లు చొప్పున బెల్లం కొన్నప్పటికి చక్కెరగా కన్వర్ట్ చేస్తే అది ఎక్స్ట్రాగా వుంటుంది. దీనిపై సెంట్రల్ ఎక్సైజు చేయకుండా వుంటే అంతర్జాతీయ మార్కెటు ధర కంటే తక్కువ వుంటుంది. స్థానిక ధరల కంటే తక్కువగా వుంటుంది. దీనిని పూర్తిగా ఎగుమతి చేయడం కాని లేదా మార్కెటులో చక్కెర ఫాక్టరీలకు మాదిరి లెవీ లేకుండా అమ్మకోడానికి స్వేచ్ఛ ఇస్తే రైతులకు ప్రభుత్వానికి లాభదాయకంగా వుంటుంది. మద్రాసు ప్రభుత్వం ఈ విషయంలో నిర్ణయం తీసుకున్నారు. బెల్లం కొని చక్కెరగా చేయాలని నిర్ణయం తీసుకున్నారు. అంతకుముందుగానే మన ప్రభుత్వం నిర్ణయం తీసుకుని కేంద్ర ప్రభుత్వం మంచి పర్మిషన్ తీసుకోవాలని కోరుతున్నాను. మార్చి, ఏప్రెలు నెలల్లో చక్కెర ఫాక్టరీలు క్లోజు అవుతున్నాయి. చెరుకు నష్టయి ఇబ్బంది అవుతుంది.

అందువల్ల దీనికై ఎడిషనల్ మెషినరీ కన్వర్ట్ చేయవలసిన అవసరం లేదు. ఇదే స్టాఫ్‌తో ఏప్రెలు, మే, జూన్ నెలల్లో ఈ పనికి పూనుకుంటే దేశానికి కొన్ని కోట్లు లాభం చేసినట్లు అవుతుందని మనవిచేస్తున్నాను. మెదకు జిల్లాకు సంబంధించి చెప్పాలంటే మాకు ఖండసారి ఫ్యాక్టరీలు ఎక్కువగా వున్నాయి. అక్కడ ఇంకా అదనంగా పెట్ట కూడదని నిర్ణయం చేసుకున్నట్లు తెలుస్తున్నది. అటువంటి నిర్ణయం ఎప్పుడు చేసారో, ఎందుకు చేసారో తెలియదు. లిమిటెడ్‌గా ఖండసారి ఫాక్టరీలు పెట్టినందువల్ల రైతులు వారి వద్దకు పోయి చెరుకును వారు ఇచ్చిన ధరకే అమ్మవలసి వస్తున్నది. ఈవిధంగా ప్రభుత్వం నిర్ణయం చేయడంవల్ల ఖండసారి ఫ్యాక్టరీ యజమానులను సపోర్ట్ చేసినట్లు అవుతున్నది. రైతులకు నష్టం చేసినట్లు అవుతున్నది ప్రభుత్వం తమ నిర్ణయాన్ని మార్చుకుని ఖండసారి ఫ్యాక్టరీలకు ఎక్కువగా అవకాశం ఇచ్చి వారిలో కాంపిటీషన్ పెట్టినట్లయితే రైతులకు ఎక్కువగా ఆదాయం వస్తుందని మనవి చేస్తున్నాను. నిజాంసాగర్ ఫ్యాక్టరీ ఒకటి జహీరాబాదులో పెట్టారు. అక్కడ చెరుకు లేదని క్రషింగ్ కెపాసిటి కంటె ప్రాసెసింగ్ కెపాసిటీ తక్కువగావున్నందువల్ల రైతులకు ఇబ్బందిగా వుంది. దానిని పెంచి రైతుల ఇబ్బందులు దూరం చేయాలని కోరుతున్నాను. 1966 లో రీజినల్ కమిటీ వారు జహీరాబాదులో దావూనీ కాటిల్ బ్రీడింగ్ కొరకు 14 లక్షలు శాంక్షన్ చేసారు. ఆ డిపార్టుమెంటు వారు ఆ డబ్బును ఉపయోగించుకోలేదు. పూర్వం హైదరాబాదు రాష్ట్రంలో ఈ రకం పశువులకు మంచి పేరు వుండేది. ఈ రోజులలో తెలంగాణా ప్రాంతంనుంచి లక్షల రూపాయిలు పెట్టి ప్రతి సంవత్సరం మహారాష్ట్ర, మైసూరు పోయి పశువులు కొనుక్కు వస్తున్నారు. ఎక్కడ నుంచో లక్షలు ఖర్చుచేసి తెచ్చుకునే బదులు ఇక్కడనే మెదకు జిల్లాలో కాటిల్ బ్రీడింగ్ ఫారం పెట్టి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరుతున్నాను. ఎరువుల విషయంలో చాలా రిలాక్సేషన్ వచ్చింది. రైతులకు తేలికగా దొరుకుతున్న మాట నిజమే. ఫర్టిలైజరు వుంది కాని కార్డు తేవాలని రైతులను ఇబ్బంది పెడు తున్నారు. యు.పి. వంటి రాష్ట్రాలలో ఐదు బస్తాల వరకు కార్డు అవసరం లేదు. రిలాక్సేషన్ చేస్తే దొరకదనే భయంలేదు. ఎవరు పోయినా దొరికే అవకాశం వుంది. ఈ రిస్ట్రిక్షన్స్ తీసివేసి ఫ్రీగా ఇచ్చే అవకాశం ఇవ్వాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రామచంద్రారెడ్డి :—అధ్యక్షా, ఈ పద్దులను బలపరుస్తూ నేను కొన్ని విషయాలు మనవిచేయదలచినాను. వ్యవసాయ శాఖకు సంబంధించి వివరాలు మంత్రి గారి నోట్‌లో ఇచ్చారు. ఇన్‌పుట్స్ అన్నప్పుడు సీడ్స్, ఫర్టిలైజర్సు, పెస్టిసైడ్స్ ప్రధానమైనవి. సీడ్స్‌కు సంబంధించినంతవరకు క్రింది స్థాయిలో వస్తున్న ఇబ్బందులు మంత్రిగారి దృష్టికి తీసుకురాదలచాను. సీడ్ కావాలని ఇండెంట్స్ పెడతారు. క్రింది మంచి ఇస్తారు. ఇండెంట్సు ప్రకారం ఎంత కోరుతారో అంతకూ విత్తనాలు రావు. వచ్చినా కార్తెలు ఐపోయిన తరువాత లేటుగా వస్తూంటాయి. అప్పుడప్పుడు సర్టిఫైడ్ సీడ్ కొన్నప్పటికి మొలకలు సరిగా రాని ఉదంతాలు చూస్తున్నాం. ఇటువంటి

ఇబ్బందులు లేకుండా వుండాలనే వుద్దేశంతో రాష్ట్ర స్థాయిలో స్టేటు సీడ్ కార్పొరేషన్
11-00 ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రిగారు నోటులో సెలవిచ్చారు. అందుకు నేను మంత్రి గారిని ప్రభుత్వాన్ని అభినందిస్తూ సీడ్ కార్పొరేషనుద్వారా సీడ్ ప్రొడక్షను డిస్ట్రిబ్యూషనులో అవకతవకలు లేకుండా సకాలంలో సమర్ధవంతంగా సరియైన విత్తనాలు రైతులకు అందేటట్లు చూడాలని మనవిచేస్తున్నాను. ఎరువులను గూర్చి మంత్రిగారు తీసుకున్నటువంటి ప్రత్యేక శ్రద్ధ కృషివల్ల యిబ్బందులు లేకుండా పోయినందుకు నారు సంతోషిస్తున్నారు అనేక ఏజెన్సీస్‌ద్వారా యివ్వడం జరుగుతున్నది. ఏజెన్సీస్ యిన్ని వుండడం బాగులేదు. పుష్కలంగా ఎరువులు దొరుకుతున్నవని సంతృప్తి కరంగా వున్నా చాల చోట్ల సంచికి 80 కిలోల కంటె తక్కువ వుండడం తీసివేయడం జరుగుతున్నది. కొరత కనిపిస్తున్నది. అటువంటి నేరం చేసినవారి మీద కటినమైన శిక్ష విధించేటట్లు శ్రద్ధతీసుకోవాలి. కెమికల్ ఫెర్టిలైజర్సు తప్ప గ్రీన్ మెన్యూర్స్ గురించి కంపోస్టు ఎరువులనుగురించి మాత్రం అగ్రికల్చరు డిపార్టుమెంటు క్రింద సిబ్బంది ఎంత శ్రద్ధ తీసుకోవాలో అంత శ్రద్ధ తీసుకోవడం లేదు అశ్రద్ధ చేస్తున్నారు. దాని విషయం ప్రత్యేక శ్రద్ధ తీసుకునేటట్లు చూడవలసినదని మనవి చేస్తున్నాను. పెస్టిసైడ్సుకు సంబంధించి ప్లాంటు ప్రొటెక్షను శాఖవారు సరిగా పని చేసేటట్లు చూడాలి. Agriculture Extension Officers are responsible for implementation. The Department is responsible for giving assistance for implementation and for inputs and outputs అన్నారు. కండ్లారా చూస్తున్నాం.

అగ్రికల్చరు ఎక్స్‌టెన్షన్ ఆఫీసరు ఎరువులను పంచడంతోనే సరిపోతున్నది కాని రైతులకు ఊర్లలో తిరిగి ఏ విత్తనం ఎప్పుడు వెయ్యాలి ఏ మందు వాడాలి, అనే టెక్నికల్ నో హౌ సలహాలు యివ్వడం జరగడంలేదు. వారి నుంచి ఎరువుల పంపకం దూరం చేసి టెక్నికల్ నో-హౌను రైతులకు యివ్వడానికి మాత్రమే వారిని వినియోగించాలని మనవిచేస్తున్నాను. సహకార రంగం గురించి కొద్దిగా చెప్పదలచుకొన్నాను. సహకార సంఘాలనుంచి లభించే అప్పులు పెద్ద అప్పర్ క్లాసెస్ రైతులకు ఉపయోగపడు తున్నాయి కాని మార్జినల్ స్మాల్ ఫార్మర్సుకు ఉపయోగపడడం లేదు. వారికే కాకుండా మంగలివారికి చాకలి వారికి టాక్సీస్ నడుపుకొనే వారికి అనేక మంది బలహీన వర్గాలవారికి సహకార సంఘాలద్వారా వారి జీవిత పరిస్థితులు మెరుగు పరచ డానికి కృషిజరుగుతున్నది గత మూడు నాలుగు సంవత్సరాలనుంచి వారికి అప్పులు ఎల్. ఎం. బి. ద్వారా, కో ఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ ద్వారా యిస్తున్నారు. జిల్లా స్థాయిలో అపెక్సు బ్యాంకులద్వారా వుండాలి. తాలూకా స్థాయిలో ఎల్. ఎం. బి. మాత్రం అప్పులు యిస్తున్నారు. బలహీన వర్గాల కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుని కృషి చేస్తున్నప్పటికి ఆ సంఘాలు పని చేయడంలో అవకతవకలు జరుగుతున్నవి. వాటిని సరిదిద్దాలి. కరప్షను అరికట్టాలి. కరప్షను చేసిన వారిపైన కటినమైన చర్యలు తీసుకోవాలి. యానిమల్ హజబెండరీకి సంబంధించి సిద్దిపేటలో చిల్లింగ్

సెంటరు ఏర్పాటు చేయాలి. పౌల్ట్రీ ఫారమ్స్ వున్నాయి కాని వాటికి మార్కెటింగ్ సౌకర్యం లేకుండా పోతున్నది. అక్కడ మార్కెటింగ్ సెంటరు పెట్టాలి. చిన్న ఫార్మర్స్ మార్జినల్ ఫార్మర్స్‌కు సంబంధించిన ఒకటిన్నర కోట్ల రూపాయల పథకం పని త్వరగా పూర్తి చేయాలి అని కోరుతూ ఈ పద్దును బలపరుస్తూ శలవుతీసుకుంటున్నాను.

* Sri Syed Hasan: Sir, I would start with the Co-operation Department. There are two aspects to be seen in this. One is about its functioning and the other is service matters. I would start with the service matters. Those of Telangana who finally became the Ministers are the champions for the cause of Telangana. They had done nothing for the services, whose assistance and help they could get to have these elevated posts. I would like to set before you certain anomalies of the services in the Co-operation Department.

The set up in Hyderabad, I hope the Minister would try to understand to the best and I would insist on a reply also from him. The set up in Telangana is as follows:—

Junior Inspector of Telangana and Andhra was in the scale of Rs. 80—130 and Rs. 45—60 respectively.

Senior Inspector (Telangana) Rs. 154—275.

Senior Inspector (Andhra) Rs. 90—130.

Assistant Registrar (Telangana) Rs. 255—500.

Co-operative Sub-Registrar Rs. 150—200.

Here they equated the Co-operative Sub-Registrar's position to that of Assistant Registrar here. A large number of gazetted officers in Telangana were deprived. I find no voice from any side. These champions are not bothered with the service matters. As I happened to be a person elected from Telangana and happened to be a person in Telangana, I feel it is my duty to take up service matters of those unfortunate persons. Now justice was not done as they were expected to do. This is the unfortunate fact that has to be taken note of.

Now on the six point formula. It has been said that up to first or second gazetted posts are to be localised. First is a must. At certain places, in certain instances and in a certain department, after the first gazetted one, it should be to the district level and the second gazette post should be localised. This is the position. 45 posts of Deputy Registrars are taken in Telangana and they are not being filled not being recommended. For the last one year the Registrar of Co-operative Societies also happened to be a Telanganite. The blame goes to us and not to the Andhra People. They have done nothing in

Demand No. XXXIV—Agriculture.
Demand No. XXXIX—Forests.
Demand No. XXXIII—Co-operation.
Demand No. XXXVIII—Fisheries.
Demand No. XXXVI—Animal Husbandry.
Demand No. XXXVII—Dairy Development

this regard. What they did was to look after their own interests. But it is a matter which should have been followed by us also. They were deprived. 45 posts are vacant. In Adilabad and in different districts of Telangana, 6 gazetted posts, 3 gazetted posts and some where 5 gazetted posts are vacant. The Department of Industries and Department of Co-operation. They need dynamic persons. The heads of the Departments should be dynamic persons with perspective and drive. I am sorry to say that the present incumbent *i.e.*, the Registrar is a horrible person who has no interest for the department.

11-10 He is interested in becoming the Secretary to Government as he claims to be senior. He should be removed from this department immediately. This is what I demand. Sir. During the office hours you would find him elsewhere. On Wednesday last he was supposed to be present to look after the work of the department, but he was present in the race course. Had anybody taken note of it? Whether anybody is aware of his whereabouts? It is an important department and it is the backbone of the Country's policy. This department was left to the hands of the wretched fellows, dishonest fellows and corrupt fellows. There are so many big and small details about the past of the present Registrar. He was a Collector in Chittoor. Being corrupt he was removed from Chittoor, He was also the Collector Nagarjunasagar and most of time he was found in Bangalore for attending the races. He was removed from there. He came to Hyderabad. If you remember, this matter was brought in the Assembly and it was admitted by the Minister that he has violating the orders of the Government, he had allotted 112 fair price shops thereby making lakhs of rupees. The Anti Corruption Bureau had taken cognizance of this matter and I don't know whether the A.C.B's reports was received by the Government. Why I am referring all these things is that I am very much interested in Co-operation Department. Only through this department we could help persons. The Registrar owns a jeep. First of all he had given the jeep on rent (in the name of his brother-in-law) to the Central Co-operative Bank. It was registered in his name. He gave it at the rate of Rs. 50 per day. The same jeep has been transferred in the name of his brother-in-law. There is a person in the department, called Osman Hussain who provides him money. He is a clerk having an Ambassador Car and it is also engaged in the Land Mortgage Bank. It is given to the Land Mortgage Bank at the rate of Rs. 50 per day. Similar corrupt practices are being continued. I wonder how this could be tolerated. The interest of our State should be seen. In other States of our Country we find every year increase in the allotment in co-operation budget, but here, it was about Rs. 11.55 crores during the last year and this time it is Rs. 10.10 crores. Why it is happening? The reason is that there is no fast and drive. There is no person who could follow the schemes who would pursue the Government of India. There is no person like that. So, this horrible

wretched condition is exist. How long it would continue it has to be seen. To-day the Minister had admitted that a crore of embezzlement existed in the department. Are you going to form Rajamallu type Vigilance Cell? Sri Rajamallu formed a Vigilance Cell with some persons of his choice? Are you going to form a Vigilance Cell of that type?

Super Bazars, should be run on commercial basis. Why a person working there, should take interest? They are getting petty salaries. For Rs. 150 salary, even educated persons are supposed to deposit Rs. 750. It is impossible for the unemployed to take any interest in the matter. There should be some incentive for commercial institutions, for commercial organisation. There is a big racket about the rice mills. It would be divulged some time later. Now about the Forest Department, I don't say that the Minister is corrupt, but this is an admitted fact that he is incapable. No doubt that his Private Secretary is a corrupt person. Chief Minister knows it and also everybody else, about his corruption. The Joint Secretary to the Forest Department is a corrupt person, who was till recently incharge of Weights and Measures. I wrote to the Government. The Government had written back to me stating that the enquiry is being instituted against that corrupt person So far nothing is done, on the contrary he is brought to this Forest Department where there is plenty of wealth and more chances of corruption. The other day it was admitted by the Minister that about Rs. 17 lakhs of destruction was made in the forest at Khammam district. What action has been taken by him? Some enquiry was instituted, and the matter was not referred to the Police. Similarly, at Adilabad a subordinate person was slapped by the District Forest Officer and no action has been taken against this person and the Minister comes forward to defend that District Forest Officer. If this be the case, what would be the protection of these persons, who work more than the gazetted officers and who are paid less for their work. This is the point to be considered. In the pillar construction for boundaries at Adilabad there was lot of embezzlement. No action was taken. If a Minister is a lawyer he is never given the portfolio of Law or Courts, because of some complication. Similarly doctor is not given, the portfolio of Health or Medical. But it is surprising that the Minister, who started his career as Ranger is made Minister for Forest. We are seeing that things are getting deteriorated and going from bad to worse. How long this will continue. My repeated pointing out about corruption is based on this reasoning. If we are honest, after the Britishers had left, even without Five-Year Plans we could have done better that what we are supposed to do now. This is my point. Thank you.

Sri E. Ayyapu Reddy: Sir, our State is called river State and some of us have been taking pride that Andhra Pradesh is Annapurna. Unfortunately our claim is baseless and it is unfounded. I would

only speak from facts and figures and request the Hon. Ministers to take note of these figures which are published in the hand-book of Statistics 1973-74. The total crop in hectares under cultivation in Andhra Pradesh is 8,808 hundreds of hectares, production is 6,707.7 hundreds of tons. Let us compare it with Tamilnadu. Tamilnadu total acreage is 6,943.1 hectares under cultivation, production is 6,962.1 *i.e.,* nearly 200 hundred tons over Andhra Pradesh, but what is surprising is, let us compare it with a State like Punjab. Punjab's total extent is 3,915 hectares and production is 7,677 *i.e.,* 1,000 hundred tons more than Andhra Pradesh. Per capita, the consumption of electricity as given in the book is lowest so far as Andhra Pradesh is concerned. It is 57, Madhya Pradesh is 168 per capita, Punjab is 169, Tamilnadu is 135 per capita. Our rural economy is in doldrums. It does not require much graphic expression. Especially this year the rural economy is facing a grave crisis.

11-20 Last year I had cautioned against the craze going for Long Stapel Cotton. I had requested the then Agriculture Minister in this House, to take suitable steps for regulating this craze, otherwise, I said, that would upset the rural economy. That is now what is actually happening. Lakhs of rupees have been invested in growing this long staple cotton, not only in Rayalaseema but in Sirkar and Telangana areas. Hundreds of thousands acres which were meant for paddy have been converted to cotton. Then, what is the position with regard to cotton. There is no market for cotton. No efforts are being made to solve this problem of glut. Of course, we may have any number of explanations and excuses, for not having solved this problem, but the fact remains that there is now glut in cotton. Let our Government assess what is the effect and impact on our rural economy. Some crores of rupees which had to flow into the rural economy is blocked up. In that case, will the cultivators be in a position, next year, to invest on another crop. Will he be in a position to purchase fertilisers required for paddy-growing. The position is absolutely alarming, if not abysmal.

Nothing has been done to study our Rural Economy in depth. There has been no plan and there has been no solid foundation laid for the growth of healthy economy. We have been making tall promises. We have been living on adhocism and instant promises, not knowing that we are not able to fulfil even one per cent of our promises.

If we compare our State to that of Punjab, we are nowhere in the picture. I would request the Hon'ble Members to read one important article that has appeared in. The Illustrated Weekly (dated February 9, 1975), which has recorded the march of Punjabis to progress and Punjab as number one State. The picture shows a Punjabi happy, hale and healthy with a mug of beer in his hand.

I would like some excerpts from that article just to compare where we stand and what we have been doing for Agricultural Sector.

"Every sizeable village has not only a gas station at either end but invariably a complex of enormous cold-storage sheds. At some intersections they are putting up milk booths and ice-cream parlours. By some kind of arithmetical jugglery, the peasant finds it cheaper to drink milk at the State milk-bar than get it from his own buffalo. It is likely that these milk-bars are heavily subsidised. I do not know of a better way of propogating temperance than by providing people with wholesome milk at a throw-away price."

So, this is Punjab. I ask, whether it is possible in any village of Rayalaseema to get a cup of milk as that. Not only a cup of water would be available easily. There are hundreds of thousands of villages where there is no drinking water available.

"Then there is the Agricultural University, probably the very best in India. The money and the brains were American. The brawn and the drive, Punjabi. P.N. Thapar laid the foundations for research into new varieties of seeds, fertilizers and pesticides. The present Vice-Chancellor, Dr. M. S. Randhawa, spread the fruits of the research through extensive extension contacts with the pesantry. Any village you go to Punjab the more successful farmers will tell you that the credit for doubling and then trebling the produce of their lands goes to the Agricultural University. Randhawa has left his indelible imprint in every farm and orchard as he has left his name in every rose garden and park in the The Punjab."

Then, the other changes that have taken place:

"All the houses are pucca brick, the mud-huts with thatched roofs are gone. All the lanes, albeit crooked as corkscrews, are paved and have electric lights. Threshers, choppers, grinders are no longer hand-manipulated; it is either diesel or electricity. I count three Fiat and Ambassador Cars and over a dozen trucks parked in peasant courtyards.

"Many families have acquired western style of dress and living sofa sets, chinaware, foreign watches and transistors. They have a large co-operative storing, besides seeds, fertilizer, pesticides, a selection of textiles and a large assortment of cups, saucers, plates and canteenware to be loaned for weddings."

"The most portentous change in this Mangat village is that of its over 200 children, there is not a boy or girl, Jat or Harijan, who is not going to School. If this pattern obtains in the rest of the State, Punjab will achieve 100 per cent literacy within a decade. Can there be a greater revolution?"

(Bell).

11-20 Sir, I have not been able to complete my introduction the views what I want to put before the House. In this very short time it is highly impossible to go in any depth.

Therefore, I put this question, where do we stand compared to this 'revolution' of Punjab? Let our Leaders and others who are at the helm of affairs think twice before they talk of anything

Thank you.

శ్రీ వై. సత్యనారాయణ: అధ్యక్షా, నేడు ప్రవేశపెట్టిన డిమాండ్సును అన్నింటిని బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మన రాష్ట్రములో మత్స్య పారిశ్రామికులు చాలా వెనుకబడి వున్న విషయం ప్రభుత్వానికి తెలుసు షెడ్యూల్డ్ కాస్ట్, షెడ్యూల్డ్ ట్రైబ్స్ కంటే కూడా చాలా వెనుకబడి వున్నారు. అటువంటి వారి క్షేమం కొరకు 44 లక్షలు ప్లానులో పెడితే వారి బ్రతుకుతెరువు వారి ఆర్థిక పరిస్థితిని మెరగుపరచడానికి ఎట్లా సరిపోతుంది, యింత తక్కువ కేటా యించినందుకు ప్రభుత్వాన్ని ఏమనాలో తెలియడం లేదు. ఇకమీదనైనా వారికొరకు బడ్జెటులో ఎక్కువ కేటాయింపుచేసి కొన్ని స్కీమ్సు ప్రవేశపెట్టి వారి ఆర్థిక పరిస్థితిని మెరగు పరచడానికి ప్రభుత్వం యోచన చేయాలని కోరుతున్నాను. మత్స్య పారిశ్రామికులకు కేటాయించిన 44 లక్షలు ప్రభుత్వ వుద్యోగస్తుల సాలరీస్‌కే పోతున్నవి. అభివృద్ధి పథకాలు ఏమీ లేవు. 4 లక్షలు మొత్తం యిన్‌ల్యాండు ఫెసిలిటీస్‌కు ఫిష్ సీడ్స్ పెట్టడానికి కేటాయించారు రాష్ట్రము మొత్తానికి 4 లక్షలు ఏమి సరిపో తుంది? ఒక చిన్న పాండు డెవలప్‌మెంటుకు సరిపోదు. ఇటువంటి తక్కువ బడ్జెటు పెట్టడం సమంజసముగా కనబడడం లేదు. రీజియన్‌వైజు ఫిష్ సీడ్స్ కొరకు వాటి ప్రొటక్షన్ కొరకు బడ్జెటు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మార్కెటులో ఫిష్ దొరకడం లేదు. కె జి. పది 15 రూపాయల చొప్పున అమ్ముతున్నారు, సామాన్య ప్రజలకు దొరకడం లేదు. ఇక్కడ పట్టిన ఫిష్‌ను కలకత్తాకు పంపిస్తున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఫిషరీస్ కార్పొరేషన్ ద్వారా రిజర్వాయర్సు కట్టించి ఫిషరీస్‌ను బాగా పెంచి ఆంధ్ర ప్రదేశ్‌లో వున్న సామాన్య ప్రజలకు కూడా సప్లయి చేయాలని కోరుతున్నాను.

అంతేకాకుండా సబ్‌సిడి రాష్ట్రం మొత్తం పయిన 1,50,000 రూ.లు ఇచ్చారు. ఈ నాడు నైలాను దారం 50 రూ.ల నుంచి 150 రూ.లు వరకు పెరిగిపోయింది. రాష్ట్రం మొత్తం పయిన ఆ సబ్‌సిడి చాలదు. నైలాను దారం పరికరాలకు ఎక్కువగా వాడవలసి ఉంది కాబట్టి ఈ సబ్‌సిడి ఎక్కువగా ఇప్పించాలని కోరుతున్నాను. మత్స్య పారిశ్రామికులకు మన రాష్ట్రంలో చాలా అన్యాయం జరుగుతుంది. చెరువులు గ్రామ పంచాయితీల అదీనంలో ఉండడంవలన సర్‌పంచిలు ఆక్షను పెట్టడం వలన మత్స్య పారిశ్రామికులకు దొరకకుండా మధ్య దళారీలకు ఆక్షను పోతుంది. కాబట్టి ఈ ఆక్షను

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు దక్కేట్లుగా చూడాలని కోరుతున్నాను. మనకు మూడు మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలున్నాయి. వాటిలో ఒక దానిలోనూ నాన్-అఫీషియల్ మెంబర్సు లేరు వారు బస్సులోవచ్చి మైలేజి తీసుకుంటారు కాని ఏమి చేస్తారనే అపోహ ఉంది. మాకు కెపాసిటి లేదనుకుంటున్నారు. Poor knowledge of the non-officials of the Presidents of the said societies in regard to Fisheries. నాన్-అఫీషియల్ మెంబర్సులో ఎఫిషియంటు వారున్నారు. ఇప్పుడు డైరెక్టరు ఆఫ్ ఫిషరీస్ చైర్మనుగా ఉండి ఏమి అభివృద్ధి చేశారో చెప్పమనండి. ఈ సొసైటీలలో రెండు మూడు సొసైటీలు పూర్తిగా అడుగంటిపోయి ఆర్థిక సహాయం లేకుండా ఉన్నాయి. ఆ సొసైటీలకు ఆర్థిక స్తోమత కల్పించాలని కోరుతూ తమకు ధన్యవాదాలర్పిస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: అధ్యక్షా, ఈ డిమాండు మూవ్ చేస్తున్నప్పుడు కన్‌సరన్డ్ మంత్రిగారు ఇక్కడ ఉండగా అగ్రికల్చరల్ మంత్రి చొక్కారావుగారు మూవ్ చేస్తే నేను అబ్జక్షన్ తెలుపుతున్నాను. ఒక మంత్రి ఇక్కడఉండగా మరొక మంత్రి ఎందుకు మూవ్ చేయాలి?

శ్రీ జె. చొక్కారావు: ఒకే డిమాండు.

శ్రీమతి జె. ఈశ్వరీబాయి: ఆ మంత్రి ఇక్కడ ఎందుకు ఉన్నట్లు? 11-30
In this connection, so far, not a single Survey Report or Brochure published by this Marketing was supplied. I want that copies of the same be supplied or placed on the Table of the House అగ్రికల్చరల్ మంత్రిగారు కూడా రైతే. కాని రైతుల పయిన దయాదాక్షిణ్యాలు మాత్రం వారికిలేవు. పంటలు బాగా పండించాలంటే రైతులకు నీరు, ఎరువులు పనిముట్లు సరఫరా చేయాలి. ఈ పెరిగిపోతున్న ధరలలో రైతు తన కుటుంబాన్ని పోషించుకోలేని స్థితిలో ఉండగా దేశానికి పంట ఏమి అందించగలడు? ఆంధ్ర ప్రదేశ్ అన్నపూర్ణ అంటున్నారు. కాని మనం పండించె పంట మనకే దొరకడంలేదు. రైతులు దినదినం కృంగిపోతున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో చర్య తీసుకోవాలి. ఇప్పుడు ఫారిన్ కంట్రీస్‌లో చూస్తె రైతు కారులో వచ్చి తన పనులు చూసుకుంటాడు. ఇక్కడ సమానత్వం లేకపోయినా రైతుకు తినడానికి కూడు, ఉండడానికి ఇల్లు, కట్టుకో డానికి గుడ్డ ఉండాలికదా. అవి అయినా వారికి సప్లయి చేస్తే రైతులు సంతోషంగా ఉంటారు. ఎక్కువ పంటలు పండిస్తారు మన ప్రభుత్వముకు ఎక్కువ ఆదాయం వస్తుంది. అవేమీ లేకుండా ఊరికే పన్నులు పెంచుతూ రైతులపయిన మోయలేని భారం వేస్తున్నారు. తరువాత రైతులకు ఎరువులు వారి ఊళ్లకు రావు. ఎక్కడి నుంచో ఏ పది పదిహేను కొన్ని చోట్ల 50 మైళ్ల నుంచి తెచ్చుకోవాలి. అక్కడికి పోయినా ఎరువులు దొరకవు. సమితిలలో బి. డి. ఒ. లు గాని సమితి ప్రసిడెంటులుకాని

పెద్ద భూస్వాములకే ఆ ఎరువులు సరఫరా చేస్తారు. కాని చిన్న రైతులకు మాత్రం అందనివ్వరు. నా నియోజకవర్గంలో మంత్రి చొక్కారావుగారు ప్రతి గ్రామముకు ఎరువులు వచ్చేట్లుగా చూస్తానని హామీ ఇచ్చారు. ఆ హామీ ఎంతవరకూ నిలబెట్టుకున్నారు అని అడుగుతున్నాను. ఎంతవరకూ ఎన్ని గ్రామాలకు వారు సమితులద్వారా రైతులకు వారి వారి గ్రామాలకు ఎరువులు సరఫరా చేశారో సమాధానంలో చెప్పాలని కోరుతున్నాను. తరువాత ఇప్పుడు పుగాకు ఉంది. మాకు ఎన్నో టెలిగ్రాములు వస్తున్నాయి. వేల రూపాయలు ఖర్చుచేసి పుగాకు పండిస్తుంటె వారికి సరయిన మార్కెటు సౌకర్యాలుగాని గొడవున్నగాని లేవు. ఈ విషయం కూడా అగ్రికల్చరల్ మంత్రిగారు చూడాలి. తరువాత కో-ఆపరేటివ్ డిపార్టుమెంటు ఉంది Co-operative Dept. is nothing but a den of corruption. రిజిస్ట్రారు సూపరు బజారులలో పని ఎలాగ జరుగుతుందో చూడాలి. మంత్రిగారు సూపరు బజారులలో పని జరిగేతీరు చూడాలి. ఐ. ఎ. యస్. ఆఫీసర్లు అక్కడున్నారు. వారు మోస్టు కరప్టెడ్ ఆఫీసరు అని చెప్పాము. ఆ విషయం ముఖ్యమంత్రిగారికి తెలుసు. వారు కలెక్టరుగా ఉన్నప్పుడు ఏమి చేసింది తెలుసు. అలాంటి వారిని అక్కడ ఎందుకని పెట్టాలి? కరప్టు చేసుకుంటూ లక్షల రూపాయలు ఇంకా సంపాదించుకునేదానికి వారిని అక్కడ పెట్టారా అని అడుగుతున్నాను. సూపర్ బజారులలో టైరులు ట్యూబులు కంట్రోలు ధరలకు అమ్మడం లేదు. వారి ఇష్టానుసారంగా అమ్ముకొంటున్నారు. ఈ విషయంలో చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. నా ప్రశ్న ఒకటి ఈనాడు వస్తే మంత్రిగారు ఇలాంటి ప్రశ్నలు డబ్బు కాజేస్తున్నట్లుగా వస్తున్నాయన్నారు. సుమారు ఒక కోటి రూపాయలు రాబట్టుకోవచ్చు. ఈ డబ్బు ఎక్కడెక్కడ ఎలాగ సంపాదిస్తున్నారో చూసి రాబట్టుకోవాలి కాని పేద ప్రజలపయిన టాక్సులు వేసి వారి ప్రాణాలు తీసి వసూలు చేస్తున్నారు. ఆ డబ్బు రాబట్టుకోవడానికి ఏమీ చేయడంలేదు. తరువాత సైకిలు రిక్షాలు ఆటో రిక్షాలు కారులు ఇస్తున్నారు. వారు నాలుగు నెలలు వాడుకొని తరువాత పారేస్తున్నారు డబ్బు పోతున్నది. ఇలాంటి విషయాల పయిన చర్యలు తీసుకోవాలి. సైకిలు రిక్షాలు ఎవరు నడుపుకుంటారో వారికి ఇవ్వాలి కాని పెద్ద భూస్వాములకు 20-30 సైకిల్ రిక్షాలు ఇచ్చి వారు బిజినెస్ చేయకుండా ప్రభుత్వం చూడాలి. తరువాత సూపర్ బజారులకు ఇంతవరకూ ఎలక్షనులు కాలేదు. ఫిషరీసు డిపార్టుమెంటుకు మేము వెళ్లినా మాకు ఫిష్ దొరకడం లేదు. మాకు
11-40 తెలిసినంత వరకు మంత్రుల ఇళ్లకు పోతున్నది. మిగిలినది అంతా హోటల్సుకు పోతున్నది. ఆ డిపార్టుమెంటులో అటువంటి కష్టాలున్నాయి. అక్కడికి ఎవరు పోయినా దొరికేట్లు చూడాలి, ఫిష్ మంత్రులకు పంపివేయడం బాగుండలేదని మనవి చేస్తున్నాను. డిస్ట్రిక్టులలో బెస్తవారికి చాలా బాధలున్నాయి. కుంటలు, చెరువులు అన్నీ పంచాయతీలకు ఇచ్చారు. అవి అక్కడ ఆక్షను పెడతారు. ఆ ఆక్షనులో బెస్తవారికి వచ్చేట్లు చేయాలని మనవి చేస్తున్నాను వారు నైలాను దారాలు కొనాలి. దానికి డబ్బు ఇంట్రెస్టుకు తెస్తారు. ప్రభుత్వం వారి ఎడల ఉదారమైన మనస్సుతో వ్యవహరిం

చాలి. వారికి 10% ఉద్యోగాలు ఇవ్వాలని ఉంది. కాని ఆ విధంగా జరగడం లేదు. వారికి ఇళ్ల స్థలాలుఇవ్వాలి. ఇళ్లు కట్టుకొనడానికి డబ్బుకూడా కేటాయిస్తే బాగుంటుంది. ఆంధ్రలో బోర్డులున్నాయి. వాటికి లక్ష రూపాయలు ఇస్తున్నారు. లక్ష ఇచ్చి 47 వేల రూపాయలు మాఫీ చేస్తున్నారు. ఇక్కడ ఆ విధంగా లేవు కాబట్టి కోఆపరేటివ్ సొసైటీలకు ఆ విధంగా ఇస్తే బాగుంటుందని మనవి చేస్తున్నాను. నా ఏరియా ఫారెస్టు ఏరియాలో ఉంది. ఎల్లారెడ్డి, నిజాంసాగర్ ఏరియాలలో ఫారెస్టు ఏరియా ఉంది. I am not against these forest lands. నేను పదేపదే చెబుతున్నాను. ఫారెస్టు ఉండడంలో నేను వ్యతిరేకించను. ఫారెస్టు ఉండాలి. ఫారెస్టు డిపార్టుమెంటు ఒక కరప్షను డిపార్టుమెంటు ఫారెస్టు ఆఫీసర్సు డబ్బులు తీసుకొని ఫారెస్టును కొట్టుకోమంటారు. వారు అవినీతికి పాల్పడుతున్నారు. అక్కడ అసలు చెట్లు చేమలు లేని భూములున్నాయి. పోరంబోకు లాండ్సు కూడా ఫారెస్టులో ఉన్నాయని చుట్టూ రాళ్లు పెట్టారు. అది విడగొట్టి బీద ప్రజలకు ఇవ్వాలని కోరుతున్నాను, మా ఎల్లారెడ్డి తాలూకా చాలా వెనుకబడిన తాలూకా. అది వెనుబడిన తాలూకా అని గవర్నమెంటు డిక్లేర్ చేసింది. అక్కడున్నటువంటి లాండును బీద ప్రజలకు ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

సికింద్రాబాదులో బోయిగూడలో ఒక వెటర్నరీ హాస్పిటలు ఉంది. అక్కడ డాక్టరు 10 సంవత్సరాల నుండి ఉన్నాడు. అక్కడ మందులు ఉండవు. అక్కడ ఇన్‌జక్షను చేస్తే డబ్బులు ఛార్జి చేస్తున్నాడు. మందులకు డబ్బులు ఛార్జి చేస్తున్నాడు. గవర్నమెంటు మందులు డాక్టరు అమ్ముకొని తినడం ఏమిటి? 3 సంవత్సరాలకంటే ఎక్కువ ఒక ప్రదేశములో ఉంచకూడదని మనం పాస్ చేసుకున్నాము. Any officer or Doctor should not be retained in one place for more than three years. మనం పాస్ చేసుకున్న తరువాత ఆ డాక్టర్సు ఎన్నాళ్లు అయినా అక్కడే ఎందుకు ఉంటున్నారు? డిస్ట్రిక్టులలో వెటర్నరి హాస్పిటల్సు ఎక్కడో ఉంటాయి. రైతులు పశువులను 10 మైళ్లు తీసుకొని రావాలంటే కష్టం అవుతుంది. 4, 5 గ్రామాలు ఉన్నచోట పెడితే వారికి కష్టం లేకుండా ఉంటుంది. తరువాత గ్రామాలలో ఉండేటటువంటి డాక్టర్సుకు పెసిలిటీసు ఏమి లేవు. వారు హాస్పిటల్సుకు వెళ్లడానికి వెహికిల్సు ఏమీ ఉండవు. కాబట్టి వారికి స్కూటర్సు ఇస్తే టైముకు రావడానికి, పోవడానికి అవకాశం ఉంటుంది. తరువాత పౌల్ట్రీ విషయం చెప్పవలసి ఉంటుంది. గ్రామాలలో బరడ్సు పెట్టుకుంటున్నారు. బరడ్సు పెట్టుకున్న తరువాత రోగాలు వస్తున్నాయి. చచ్చిపోతున్నాయి. ఇప్పుడు గుడ్ల ఖరీదు తగ్గిపోయింది. ఫీడ్ ధర పెరిగిపోయింది. కాబట్టి ఫీడ్ ధరలు తక్కువ చేయాలి. డాక్టర్సు పౌల్ట్రీ ఉన్న చోటకు వెళ్లి టైముకు ఇన్‌జక్షన్సు ఇవ్వాలి. వాటికి మందుకు వ్రాపి ఇస్తారు, వాటికి 15, 20 రూపాయలు అవుతుంది. పేదవాడు ఎక్కడ నుంచి తెస్తాడు?

ఇటువంటి ఇబ్బందులన్ని ప్రభుత్వం చూడాలని మనవి చేస్తున్నాను. తరువాత బాటిల్ మిల్కు మంచిది ఎక్కడా దొరకడం లేనిని మనవి చేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ పి. లక్ష్మణరావు: అధ్యక్షా, మత్స్య పారిశ్రామికశాఖా మాత్యులు ప్రవేశ పెట్టిన డిమాండును సమర్థిస్తూ కొన్ని విషయాలు చెప్పదలచాను. ఈ డిమాండులో 2 కోట్ల చిల్లర మత్స్య పారిశ్రామికాభివృద్ధికి ఏర్పాటు చేయడం చాల విచారకరమైనటువంటి విషయమని మనవిచేస్తున్నాను. ఇప్పుడు శ్రీ నాగిరెడ్డిగారు చెప్పినట్లు ఇతర రాష్ట్రాలలో వేలాది మెకనైజ్డు బోట్సు ఫంక్షను చేస్తూఉంటే మనకు 300 కంటె ఎక్కువ దాటలేదు. అది చాలా విచారకరమైన విషయం. మనకు 600 మైళ్ల కోస్టల్ ఏరియా ఉంది. మత్స్య సంపద చాలా ఉంది. 9 మత్స్య హార్బర్సును ఏర్పాటు చేస్తామని ప్రతి డిమాండులోను ఉండేది. ఇప్పుడు ఈ డిమాండులో లేదు. ఆ 9 లోను ఇప్పటికి ఒకటి కూడ నిర్మించలేకపోవడం చాలా విచారకరం. ఒక్క కాకినాడలో ఫిషింగు చేయడానికి అవకాశం ఉంది మిగిలిన చోట చేసుకొనడానికి అవకాశాలు లేవు. ఒక్కొక్క బోటుకు ఒక లక్ష 75 వేల రూపాయలు ఇన్‌స్టాల్‌మెంట్సులో కట్టాలి. అది కాకుండా ఇన్స్యూరెన్సు రూపంగా 2 వేల రూపాయలు కట్టాలి. దానికి 7 సంవత్సరాలు నిర్ణయించారు. అది ఎటూకాని వ్యవహారం. కట్టకపోతే ప్రభుత్వంవారు సీజు చేస్తున్నారు. ఈ ఫిషింగు బోట్సుకు ఇన్‌స్టాల్‌మెంటు 7 సంవత్సరాలనుంచి 10 సంవత్సరాలు చేస్తే వారు లేలికగా కట్టడానికి అవకాశం ఉంటుందని మనవిచేస్తున్నాను. తరువాత మన రాష్ట్రంలో 14 వేల టాంక్సు ఉన్నాయి. ఫిషర్‌మెన్‌కు ఎక్కువ అవకాశాలు కలుగజేయాలని అంటూ ఈ టాంక్సు పంచాయతీ రాజుకు ఇచ్చారు. దీనినిబట్టి చూస్తే వారిమీద ఎంత అభిమానం ఉందో తెలుస్తుంది. ఈ టాంక్సు అన్నింటిని ఆక్షను పెడుతున్నారు. ఆక్షనులో వీరు కూర్చుంటే అందకుండా చేస్తున్నారు. పంచాయతీ ప్రసిడెంట్సు వారిని ఇబ్బందులు పెడుతున్నారు. ఈ విషయం మంత్రిగారికీ, డిపార్టుమెంటుకు తెలియజేయడం జరిగింది. కాని ఇంత వరకు యాక్షను ఏమీ తీసుకోలేదు. కాబట్టి ఈ టాంక్సు అన్ని మళ్లీ తిరిగి ఫిషరీసు డిపార్టుమెంటుకు ట్రాన్స్‌ఫర్ చేయడానికి యాక్టును అమెండు చేసినా సరే లేకపోతే పంచాయతీ రాజులో ఉంచి ఫిషరీసు కోఆపరేటివ్ సొసైటీలకు 3 సంవత్సరాల లీజు మీద 6 సంవత్సరాల లీజుమీద ఇచ్చే ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాను.

11-50 బాక్‌వర్డ్ ఏరియా అని నిర్ణయం చేయటానికి యార్డ్‌స్టిక్ ఏమిటి? శ్రీకాకుళం జిల్లానుండి నెల్లూరు జిల్లావరకు ఉన్న కోస్టల్ ఏరియాలో సీషోర్ నుండి టౌన్ ఏరియా వరకు గల 10,8 కిలోమీటర్స్ ప్రాంతాన్ని బాక్‌వర్డ్ ఏరియాగా డిక్లేర్ చేసినట్లయితే ఆ ఏరియాలో ఉన్నటువంటి ఫిషర్‌మెన్‌ను బాగా డెవలప్ చేయటానికి అవకాశం ఉంటుంది. ఆ సముద్రతీర ప్రాంతంలో ఫిషర్‌మెన్‌కు లైట్లు లేవు

రోడ్స్ లేవు. హౌసింగ్ స్కీమ్సు లేవు. ఆ ప్రాంతం సబ్‌మర్జ్‌డ్ ఏరియాగా ఉంది. ఆ ప్రాంతాన్ని బాక్‌వర్డ్ ఏరియాగా డిక్లేర్ చేయాలని తమరు డెవలప్‌మెంట్ బోర్డు చైర్‌మన్‌గా ఉన్నప్పుడు తమరికి మెమోరాండం సబ్‌మిట్ చేశాము. దానిని గురించి ఏమి చేశారో తెలియదు. హరిజనులకు, గిరిజనులకు హవుసింగ్ స్కీమ్సు అమలు జరుపు తున్నారు. మంచిది, సంతోషము. ఈ ఫిషర్‌మెన్ తరచు తుఫాన్ వాతావరణంవల్ల ఇళ్లు కూలిపోయి ఇబ్బందులపాలు అవుతున్నారు. కాబట్టి వారికి కూడ హవుసింగ్ స్కీము ఏర్పాటు చేయాలని కోరుతున్నాను. ఈ ఫిషర్‌మెన్‌ను ట్రయిబ్స్‌లో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం రికమెండ్ చేశారు. ఆ విధంగా వారినిచేర్చి, వారికి తగు సౌకర్యాలు కలుగ జేయాలని కోరుతున్నాను.

శ్రీ జి. సైదయ్య :— అధ్యక్షా. వ్యవసాయము చాలా ప్రధానమైనది. వ్యవసాయం అంటే అందరికి ఆశ ఉన్నది. అన్నిటికంటె ముఖ్యమైనది వ్యవసాయము. వ్యవసాయం గురించి మనం అశ్రద్ధ చేస్తే రైతుకు చాలా నష్టము. మెదక్ జిల్లా గజ్వేల్ తాలూకాలో ఒక సుగర్ ఫ్యాక్టరీ ఉంది. అక్కడ సుగర్ ఫ్యాక్టరీ ఉన్నది అని ఆ ఏరియాలో ప్రతి రైతు వేలఎకరాలలో చెరకువేశారు. అయితే ఆ చెరకువేసిన రైతులందరి నుండి ఆ చెరకు సుగర్ ఫ్యాక్టరీ వారు తీసుకొనటంలేదు. కాబట్టి అక్కడ ఇంకా ఎక్కువ సుగర్‌ఫ్యాక్టరీలకు లైసెన్సు ఇస్తే బాగుంటుంది. ఇపుడు మార్చి నడుస్తున్నది. ఏప్రియల్ మే, జూన్ దాకా కూడ ఈ చెరకు ఒడిసేటట్లు లేవు. ఒక్కొక్క రైతు వందల రు. లు ఖర్చు పెట్టి ఎరువులు వేసి చెరకులు వేసుకొన్నారు. ఇపుడు వారంతా ఆ చెరకులు ఏమి చేసుకోవాలనే ఆలోచనలో పడ్డారు. కాబట్టి ఇంకొక సుగర్ ఫ్యాక్టరీకి తప్పకుండా ప్రభుత్వం వారు లైసెన్సు ఇచ్చి, అక్కడ సుగర్ ఫ్యాక్టరీ ఇంకొకటి పెట్టి రైతులకు లాభం చేయాలని కోరుతున్నాను. మనమందరం వ్యవసాయం మీద ఆధారపడి బ్రతికేవారమే. ప్రతి వారికి డబ్బు అంటే ఆశ. ప్రతి వాడు—ఎకరం ఉన్నవాడు చెరకు పండించు కొందాము అనుకొంటున్నాడు. 10 ఎకరాలు ఉన్నవాడు చెరకు పండించు కొందాము అనుకొంటున్నాడు. మాకు పోచంపాడు, నాగర్జునసాగర్‌లాంటి ప్రాజెక్టులు లేవు. మా ప్రాంతంలో బావులు త్రవ్వకొన్నారు. ప్రతిఊళ్లో కరెంట్‌వచ్చింది. కరెంట్ బిల్లు కట్టు కొని, డబ్బు ఖర్చు పెట్టి ఎరువులు తెచ్చుకొని చెరుకు వేశారు. ఆ చెరకు వేసి 6 మాసాలు అయినది. ఆరు మాసాల నుండి చెరకు రైతుల నుండి తీసుకోకపోతే రైతులకు నష్టము చేసినవారము అవుతాము. వారి చెరకు తీసుకునేటట్లుగా అక్కడ ఎక్కువ సుగర్ ఫ్యాక్టరీలు పెట్టటానికి లైసెన్సులు ఇవ్వాలని కోరుతున్నాను. గ్రామాలలో వెనుకబడిన వర్గాలవారికి, గొల్లవారికి, చాకలి వారికి, కుమ్మరివారికి, ఇండ్లు కట్టుకోటానికి భూములు లేకుండా ఉన్నవి. హరిజనులు ఇండ్లస్థలాలు కావాలని కోరుతున్నారు. వారందరికి ఇండ్ల స్థలాలు వెంటనే ప్రభుత్వం ఇప్పించాలనికోరుతున్నాను. చేపలుపట్టే బేస్తవారు ఉన్నారు. వారికి చేపలు పట్టే హక్కు ఉంది కాబట్టి ప్రభుత్వం చేపలు పట్టటమును ఇతరులకు హర్రాజు చేయకుండా బెస్తవారికే చేపలుపట్టుకొనే హక్కుకలుగజేయాలని కోరుతున్నాను.

Demand No. XXXIV—Agriculture.
Demand No. XXXIX—Forests.
Demand No. XXXIII—Co-operation.
Demand No. XXXVIII—Fisheries.
Demand No. XXXVI—Animal Husbandry.
Demand No. XXXVII—Dairy Development

శ్రీ టి. రాజశేఖరరెడ్డి :— అధ్యక్షా, ఎగ్రికల్చర్ డిమాండును నేను బలపరుస్తున్నాను. ఈ సంవత్సరం హైబ్రీడ్ కాటన్ ఎక్కువ వేసినారు. మహబూబ్‌నగర్ జిల్లాలో 15 వేల ఎకరాలలో హైబ్రీడ్ కాటన్ వేశారు. వరలక్ష్మి, గిరిజ, ఎక్స్ 4 వెరైటీస్ వేసినారు. ఇదివరకు గిరిజకు 562, వరలక్ష్మికి 900, ఎక్స్ 4 కు 525 రేటు ఉంటె, ఈ సంవత్సరం వాటి ధరలు పడిపోయినవి. గిరిజ 420, వరలక్ష్మి 520, ఎక్స్ 4 - 400 రేట్ మాత్రమే ఉంది. రైతులు పండించిన ఆ కాటన్ అంతా ప్రభుత్వం కొనిపించాలని కోరుతున్నాను· వరలక్ష్మి విత్తనాలు ఇదివరకు మైసూరు స్టేటు నుండి మన గవర్నమెంటు కొనేది. ఇపుడు మన దగ్గరే ప్రొడక్షన్ చేశాము. మన గవర్నమెంట్ చేయకున్నా, రైతులు ప్రొడక్షన్ చేశారు. ఆ విత్తనాలు మన ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ తప్పక తీసుకోవాలని నేను కోరుతున్నాను. అలంపూర్ తాలూకాలో సుగర్‌ఫ్యాక్టరీకి లైసన్సు ఇష్యూ చేయటం జరిగింది. అయితే అక్కడ ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్ ఎంత తొందరగా వీలైతే అంత తొందరగా సుగర్‌కేన్ కొరకు లాండ్ ఎలాట్‌మెంట్ చేసి అమలుజరపాలని ఎగ్రికల్చర్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను.

12-00 అలంపూర్ తాలూకాలో తుంగభద్ర నది యున్నది. చెరువులు ఉన్నాయి. దాని మీద పంచాయితీవారు ఆక్షన్‌చేసి ఫిషర్‌మెన్‌ను చాలయిబ్బంది పెడుతున్నారు. అటువంటివి గవర్నమెంట్ తీసుకొని ఫిషర్‌మెన్‌కు కొంత పని కల్పించి కొంత డబ్బు ఎలాట్ చేసి వారి వృత్తులు వృద్ధి చేయవలసిందని ఫిషరీస్ మినిస్టర్‌గారిని కోరుతున్నాను. అలంపూర్ తాలూకాలో బోట్లు అరిగిలి యున్నది. దీనిమీద కూడ పంచాయతీ వారు వేలం వేసి ఫిషరీస్ వారిని యిబ్బంది పెట్టి వారి వృత్తులు సరిగా నడపకుండా చేయుచున్నారు. ఇది కూడ గవర్నమెంట్ తీసుకొని ఫిషరీస్ వారికి కోఆపరేటివ్ బేసిస్‌లో యివ్వాలని నేను కోరుచున్నాను. యానిమల్ హజ్‌బెండరి విషయంలో అలంపూర్ తాలూకాలో 85,000 ఎకరాలు ఆరుతడి, పుల్ తరీ భూమి యున్నది. ఇక్కడ పచ్చిగడ్డికి ఎప్పుడూ అవకాశం యున్నది. డెయిరి ఫారం అక్కడపెట్టి చిల్లింగ్ సెంటర్స్ ఏర్పాటు చేయాలని కోరుచున్నాను. మొత్తం 127 గ్రామాలకు వెటరినరి హాస్పిటల్స్ 1, 2 కన్న ఎక్కువ లేవు. వెటరినరి సెంటర్స్ ఎక్కువ వృద్ధి చేయాలని కోరుతూ ఉన్నాను దీనికి బడ్జెట్ ఎక్కువ చేయాల్సిందిగా నేను మంత్రిగారిని కోరుచున్నాను. ఫారెస్ట్ విషయంలో యితర రాష్ట్రాలలో కార్పొరేషన్స్ ఏర్పాటు చేశారు. మన రాష్ట్రంలో కూడ ఫారెస్ట్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఫారెస్టులను కాపాడాలని కోరుచున్నాను. ఇంతవరకు 98,500 ఎకరాలు రిజర్వ్ ఫారెస్టు నుంచి తొలగించివేశారు. తొలగించకుండా రిజర్వ్ ఫారెస్ట్ అట్లాగే ఉంచినట్లయితే మన దేశంలో సమృద్ధిగా వర్షాలు పడి మనకు చాలా బాగుగా ఉండును. కనుక రిజర్వ్ ఫారెస్ట్‌ను కాపాడాలంటే పోలీసుకు రెవిన్యూ డిపార్టుమెంటుకు కూడ కొంత సహకరించేటట్లు చేయవలసియున్నది. బీడి ఆకు నేషనలైజు చేసినట్లు కేకు యితర క్రాప్ కూడ నేషనలైజు చేస్తే ప్రభుత్వానికి ఎక్కువ డబ్బురావచ్చు. ఇప్పుడు కొన్ని ప్రాంతాలలో నిజామాబాద్, ఖమ్మం, కర్నూలు, తూర్పుగోదావరి, వరంగల్ మిగతా

Demand No. XXXIV—Agriculture.
Demand No. XXXIX—Forests.
Demand No. XXXIII—Co-operation.
Demand No. XXXVIII—Fisheries
Demand No XXXVI—Animal Husbandry.
Demand No. XXXVII—Dairy Development.

జిల్లాలలో నేషనలైజు చేశారు. మొత్తం స్టేట్‌లో టేకు క్రఅ నేషనలైజు చేసినట్లయితే మనకు బీడి ఆకులకు ఏ విధంగా డబ్బువచ్చునో అదేవిధంగా దీనికి కూడ స్టేట్‌కు ఎక్కువ డబ్బు రావడానికి అవకాశం యున్నది. వైల్డ్ లైఫ్ ప్రొటెక్షన్ అని 1972 లో సెంట్రల్ యాక్ట్ చేసినది. 1973 లో ఈ యాక్ట్‌ను అమలు పరచడానికి ప్రయత్నం చేసినది. కాని తగుసిబ్బందిలేదు. కనుక అమలు పరచలేకుండాఉన్నారు. తగుసిబ్బందిని యిచ్చి ఈ శాఖను అభివృద్ధి చేసి వైల్డ్ యానిమల్ ప్రొటెక్షన్ చేయాలని కోరుచున్నాను ఫారెస్ట్ డిపార్ట్‌మెంటులో నాన్ గెజెటెడ్ ఆఫీసర్సుకు జీతాలు తక్కువ ఉన్నాయి. వీరు అడవులలో ఉంటారు. వీరికి యిళ్ల వసతి లేదు. హాస్పటల్ వసతి లేదు. విద్య వసతిలేదు. వీరికి ఎక్కువ జీతాలు, రేంజర్‌కు తాశీల్దారు గ్రేడ్ అని, డిప్యూటి రేంజర్‌కు నాయబ్ తాసిల్దారు గ్రేడ్, మిగతా వారికి రెవెన్యూ యిన్‌స్పెక్టర్ గ్రేడ్ యిస్తూ వారికి మంచి అవకాశం కల్పించినట్లయితె వారు పని చేయడానికి బాగా ఉంటుంది. వారు అడవులలో ఉంటారు. వారిని అడిగే దిక్కులేదు. వారికి మందులు లేవు. ప్రభుత్వం యిది దృష్టిలోకి తీసుకొని తప్పక వారికి సదుపాయాలు కలుగజేయాలని నేను కోరుచున్నాను. ఇవన్నీ ప్రభుత్వం దృష్టిలో పెట్టుకొని చేస్తారని ఆశిస్తూ విరమిస్తున్నాను.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్షా, అన్నిరాష్ట్రాల కంటె వెనుక బడిన రాష్ట్రం అని అర్థం చెప్పకుంటూ మన రాష్ట్రాన్ని అన్నపూర్ణ అని పిలుచుకున్నాం. అభ్యంతరం ఏమి లేదు. ప్రభుత్వం వారు యిచ్చిన లెక్కల ప్రకారం చూసుకున్నా ఆంధ్ర రాష్ట్రం చాలా వెనుకబడియున్నది. ఒక్కొక్కదానిలో కొన్ని సూచనలు చేస్తాను. చక్కెర యున్నది. మనది మరీ వెన్నుముక లేని పాలసీగా కనబడుచున్నది చక్కెర మన రాష్ట్రానికి చాలా అధిక లాభం వచ్చేపంట ఇటువంటిదానిని తీసుకుపోయి సెంట్రల్ గవర్నమెంటులో పెట్టి తిరిగి మన వారు సెంట్రల్ గవర్నమెంట్‌ను అడుక్కునే పరిస్థితిలో యున్నది. ఈ చక్కెరను స్టేట్ గవర్నమెంట్ సబ్జక్ట్‌గా తీసుకొనే ప్రయత్నం చేయవలసిన అవసరం ఎంతైనాయున్నది. కాన్‌స్టిట్యూషనల్‌గా కూడ కరెక్ట్. ఈ విషయం ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం యున్నది. ఖండసారి చక్కెర మీద కూడ సెంట్రల్ ఎక్సైజు యింతవరకు 8 పర్సంట్, 9 పర్సెంట్ ఉంటె, ఇప్పుడు 48 పర్సంట్ వరకు పెంచారు. గ్రోయర్‌కు యిది వరకు రు. 40 యిచ్చేది. యిప్పుడు 120 కంటె యివ్వడం లేదు. ఈ రకంగా గ్రోయర్‌కు దెబ్బతగులుతున్నది. ఈ విషయంకూడ ప్రభుత్వం ఆలోచించవలసిన అవసరం యున్నది. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో యిప్పుడు ప్రభుత్వం కరప్షన్ ఉన్నదనే చేస్తున్నారు కాబట్టి కరప్షన్ ఉన్నదని మనం అనవలసిన పని లేదు. కో ఆపరేటివ్ డిపార్టుమెంట్‌లో విపరీతంగా కరప్షన్ యున్నది. సుబ్బారావుగారు వచ్చిన తరువాత అది కాస్త బాగుపడిందని నేను అనుకుంటున్నాను. లక్ష్మారెడ్డిగారితో కూడ నాకు అదే అనుభవం. వీరు వచ్చిన తరువాత కాస్త స్ట్రీమ్ లైన్ అవుతున్నది డిపార్ట్‌మెంట్. కాని యింకా జరుగుతూనే యున్నది. అఫీషియల్స్, నాన్ అఫీషియల్స్ కలపినటువంటి డిపార్టుమెంటు ఇది. ఏమైన వచ్చేటట్లయితే జనరల్‌గా

నాన్ అఫిషియల్స్ మీద పోతున్నారు. కాబట్టి వారు ప్రొటెక్షన్ లేని వారు. అఫిషియల్స్ మీదకు పోవడం జరగడం లేదు. ఈ కోఆపరేటివ్ దానిలో సుబ్బారావుగారు ఎంత ఆనెస్ట్‌గా ట్రై చేస్తున్నా చాలా లోపాలు జరుగుతున్నాయి. ఒకటి మాత్రం ఉదహరణ చెపుతాను. బెజవాడలో బాపూజీ కో ఆపరేటివ్ హౌసింగ్ సొసైటి అని ఒక ప్రబుద్ధుడు పెట్టి ప్రభుత్వం దగ్గర నుంచి చాలాడబ్బు తీసుకున్నాడు. ఇప్పుడు ఆ హౌసింగ్ కాలని ఏరియాలో పైరులు తప్ప యింతవరకు యిల్లు లేవలేదు. పైగా ఆయనను ఫెడ రేషన్‌లో మెంబరుగా వేశారు. ఇటువంటివి అనేకం ఉన్నాయి. మార్కెటింగ్ యున్నది. ఇది చాలా దారుణమైనచట్టం. దారుణమైన డిపార్టుమెంట్. ప్రపంచంలో ఎక్కడా లేదు. అసలు మార్కెటింగ్ సిస్టమ్‌లోనే చాల పెద్ద లోపం యున్నది. మోస్ట్ అన్‌డెమొక్రాటిక్ యాక్ట్. ఎలక్ట్ అయిన మెంబర్సు ఒక్కొక్క సొసైటిలో నలుగురు ఉంటె నామినేటెడ్ మెంబర్స్ 9, 10 ఉంటారు. ఇది ఏ డెమొక్రాటిక్. సెటప్‌లో, ఏ చట్టం ఒప్పుకుంటుందో మనకు అర్థంకాకుండా ఉంటున్నది. ఎలక్టెడ్‌మెంబర్సు తక్కువ. నామినేటెడ్ మెంబర్స్ ఎక్కువ, దీనివల్ల యిదంతా పొలిటికలైజ్ అయిపోతున్నది. మన యిష్టం వచ్చిన వారిని వేసుకోవడం. మా గుంటూరు సొసైటీలో 10 మందిలో ఏడు గురిని ఒకే కమ్యూనిటీ వారిని వేసుకొన్నారు. నామినేషన్ కాబట్టి యిదేమిటి అని అడగ డం లేదు. అట్లాగే ప్రెసిడెంట్‌ను. ఎలక్షన్‌లో ఓడిపోయిన ప్రెసిడెంట్. దానినేదో తారుమారుచేసి మళ్లీ నామినేటెడ్ చేర్మన్‌గా రావడానికి ఉపయోగించుకున్నారు. ఇదంతా యాక్ట్‌లో ఉన్నలోపం. యాక్ట్‌సవరించవలసిన అవసరం యున్నది. మార్కెటింగ్ సెస్ వసూలు చేస్తున్నారు. ఇదొక లోపం, మార్కెటింగ్‌కు ఏవోకొన్ని సర్వీసెస్ యిచ్చినందుకు మార్కెటింగ్ సెస్ వసూలు చేస్తున్నారు. ఇప్పుడు మార్కెటింగ్ సొసైటి ఎవరికి సర్వీస్ చేయడంలేదు. ఎవరికి ఏమి చేయడంలేదు గాని కలెక్షన్సుమాత్రం చేస్తు న్నారు. సేల్స్‌టాక్సు ప్రక్కనే అగ్రికల్చర్ మార్కెట్‌వారి గేట్ కూడ ఉంటుంది. వీరు ప్రతివారి దగ్గరనుంచి యాక్ట్‌లో వచ్చే ప్రతి ఐటంమీద బలవంతంగా వసూలు చేస్తు న్నారు. ఎందుకు పే చేయాలి. మార్కెటింగ్ సొసైటివారు ఏ రకమైన ఫెసిలిటిస్ యివ్వడం లేదు. టొబాకో మీద కూడ సెస్ వసూలు చేస్తున్నారని నా దృష్టికి వచ్చినది. టొబాకొ మార్కెటింగ్‌కు వెళ్లదు. టొబాకొ కంపెనివారు వాళ్లయార్డులో పెట్టుకొని అమ్ముకుంటున్నారు. దానిమీద ఒక్క నయాపైస ఖర్చు చేయడం లేదు. వారి దగ్గర నుంచి టాక్స్ వసూలు చేస్తున్నారు. అట్లాగే పసుపు. అనేక రకాలైన ఐటమ్స్ ఉన్నాయి. మార్కెటింగ్ యార్డుకురాని ఐటమ్స్ మీదకూడ మార్కెటింగ్ వారు వసూలు చేస్తున్నారు. ఎందుకు వసూలు చేస్తున్నారంటే కమిటీస్ నిర్మాణం చేయడానికి, మంత్రులకు సన్మానం చేయడానికి నానా రకాలైన ఐశ్వర్యాలు అనుభవించడానికి తప్ప రైతు లోకానికి ఏరకమైన సహాయం లేదు. కాటన్ విషయం కూడ చర్చకు వచ్చినది. కాటన్‌కు అక్కడ అసలు యార్డ్ లేదు. అసలు అక్కడకు తీసుకు వెళ్లే పనే లేదు. మన మినిష్టర్‌గారు దానికి లక్ష 90 చెప్పారు. పెద్ద యార్డు యున్నది. దానికి

అప్రోచ్ రోడ్ యున్నది. రైల్వే కనెక్షన్ యున్నదని. ఏ కనెక్షన్ లేదు. ఏమి లేకుండానే విపరీతంగా సంపాదిస్తున్నటువంటి డిపార్టుమెంట్ యిది.

డెయిరీ డెవలప్‌మెంట్ మనకు చాలా క్రొత్తగా వచ్చినది. ఇందులో ఒక సూచన చేయవలసియున్నది. కొంత టైమ్‌లో యిది సర్‌ప్లస్ ఉంటుంది. కొంత టైమ్‌లో డెఫిసిట్ ఉంటుంది. సర్‌ప్లస్ ఉన్న టైమ్‌లో యిప్పుడున్నటువంటి సిస్టమ్ ప్రకారం కొన్నివేల లీటర్స్ పారబోస్తున్నాము. డెఫిసిట్ టైమ్‌లో రేట్ ఎక్కువ చేస్తున్నారు. దానికి ఒక రీజన్ యున్నది. సర్‌ప్లస్ మిల్క్‌ను పౌడర్ చేసే ప్లాంట్స్ హైదరాబాదులో, విజయవాడలోయున్నాయి. సర్‌ప్లస్ టైమ్‌లో 24 గంటలు పనిచేయించినా కూడ దానికి పౌడర్‌గా కన్‌వర్టు చేసే కెపాసిటీ చాలడంలేదు. అందువల్ల పౌడర్‌గా కన్‌వర్టుచేసే యూనిట్స్ చాలా పెంచవలసిన అవసరం యున్నది. అలా పెంచి నందువల్ల వేల లీటర్సు లక్ష లీటర్స్ గట్టర్సులోకి పోయే ప్రమాదం లేకుండా ఉంటుంది.

మరొక ప్రాబ్లెమ్ మిత్రులంతా చెప్పారు. ఫిషింగ్, పంచాయితీలలో ప్రాక్టికల్‌గా ప్రతి చెరువులో నుంచి వచ్చేది. పంచాయితిలో వాళ్లకు ఉన్నటువంటి రిసోర్సెస్ మొబిలైజు చేసుకోడానికి వాళ్లకు చాలా కష్టంగా యున్నది. దాని యొక్క సిస్టమ్ ఎంత బాడ్‌గా యున్నది. మన అందరికితెలుసు. హరిజనులు ఎక్కువ ఫిషింగ్ కోఆపరేటివ్ సొసైటీలలో ఉంటారు. వారికివీరుయివ్వరు. పంచాయితీవారే మేనేజు చేస్తూఉంటారు. ఆ సర్‌పంచ్ వాళ్లు వాళ్ల చేతి క్రింది వారికే యిస్తారు. ఇదికూడ మినిష్టర్ గారు చాలా సానుభూతితో ఆలోచించి ఫిషింగ్ ఫిషరీ సొసైటీస్‌కు యిచ్చేటట్లు, అవసరం అయితే యాక్టులో మార్పు చేసి తీసుకురావలసిన అవసరంయున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. అప్పుడుదొర :—అధ్యక్షా, ఈ అగ్రికల్చర్ తదితర డిమాండ్సును బలపరుస్తూ తమద్వారా కొన్ని సూచనలు చేస్తాను. ఎరువులకు సంబంధించి, ఈ సంవత్సరం ఆఖరులో, మంత్రిగారు కొన్ని ఉత్తర్వులు జారీ చేసిన దానిపై యిలోధి కంగా సప్లయ్ చేసిన మాట వాస్తవమే. అయితే ఇందులో కొన్ని లోపాలు మాత్రం వున్నాయి. రైతులకు — పంచాయితీ సర్‌పంచులు, గ్రామాధికారుల ద్వారా కార్డు సిస్టమ్‌ను ప్రవేశపెట్టారు. దానిలో చాలా అవకతవకలు వున్నాయి. ఇది ఏవిధంగా నయినాసరే అరికట్టి, రైతులకు సకాలంలో ఏ తరుణంలో వ్యవసాయం చేస్తారో అంతకుముందు అధమం 15 రోజులకు ముందుగా ఎరువులు అందేట్లుగా సరియైన నిర్ణయం తీసుకోవాలి. 12-10

రెండవది — విశాఖపట్నం జిల్లా విషయంలో తమకందరికీ తెలుసు — కరువుతు లోనైన విషయం తమకు తెలుసు గత సంవత్సరం పంటలు పోవడం, వరి విత్తనం కూడా లేనిపరిస్థితి ఏర్పడింది. ప్రభుత్వం మంచి సీడ్ సప్లయ్ చేయాలని తమద్వారా

మనవిజేస్తున్నాను. అదేమి ఘోరమో, డిపార్ట్‌మెంటల్ సీడ్ నూరు గింజలలో పది పదిహేను గింజలు మొలవడం కష్టం. డిపార్టుమెంటు వారు ఆ విషయంలో ఎంత జాగ్రత్తగా పరిశోధన చేస్తారో నాకు అర్థం కాలేదు. ఆ సందర్భంలో, నేను ప్రభుత్వంతో మనవిజేసేదేమంటే — ఇందుకు సంబంధించిన అధికారులకు సరియైన ఉత్తర్వులు యిచ్చి, ఆ సీడ్‌లో కల్తీ వగైరా లేకుండా వుండేందుకు సరియైన చర్యలు తీసుకుని సప్లయ్ చేయించాలని తమద్వారా మనవిజేస్తున్నాను. మరొకటి — రైతులకు పంటలు పోవడంవల్ల చాలా దీనావస్థలో వున్నారు. ప్రభుత్వం వ్యవసాయరంగానికి సంబంధించి ఉదారంగా వ్యవహరించి, మందులకు, సబ్సిడీ లోన్సు మొదలయిన అవకాశాలు విశాఖపట్నం జిల్లాకు కల్పించి ఈ సంవత్సరం అక్కడి రైతులను ఆదుకోవలసినదిగా కోరుతున్నాను. రైతులు చాలా బాధలో వున్నారు. ఈ సంవత్సరం వ్యవసాయం చేయడానికి చాలా కష్టపడవలసిన పరిస్థితిలో ఉన్నారు.

ఇంక, ఈ కో ఆపరేటివ్ సంస్థల విషయంలో — మన కో ఆపరేటివ్ శాఖామాత్యులు యిటీవల అనేక బలహీనవర్గాలకు, వీకర్ సెక్షన్స్‌కు అనేక సొసైటీస్ కూడా కలగజేసినమాట వాస్తవమేగాని, తగిన ధనం చేకూరకపోవడంవల్ల కుంటుపడే పరిస్థితిలోకి వస్తున్నవి. తగినంత ధనం యిచ్చి — వీకర్ సెక్షన్స్ — అనేక రంగాలలో వున్న బార్బర్స్, ధోబీస్, కమ్మరి, కుమ్మరి — అనేక వర్గాలు వున్నాయి, మత్స్యపారిశ్రామికులున్నారు, వీరంతా చాలా ఈతిబాధలకు గురిఅవుతున్నారు. మిత్రులు నాకంటే ముందు చెప్పారు, వారికి యిచ్చినది చాలా తక్కువ. ఇదేవిధంగా కొండజాతులకు, హరిజనులకు గృహాల కల్పన మొదలయినవి చేస్తున్నారు. మత్స్య పారిశ్రామికులు అంతకంటే హీనాతిహీనస్థితిలో ఉన్నారు. సముద్రపు ఒడ్డున వుండి, తరచు వరదలకు గురికాబడి, తరచు కొంపలు పోవడం, చాలా హీన స్థితిలో వున్నారు. వారికి కూడా గృహకల్పన చేయాలని తమద్వారా మనవిజేస్తున్నాను.

రెండవది — కో ఆపరేటివ్ సెక్టరులో ఈ లోన్స్‌యిచ్చే పద్ధతిలో, గ్రామాలలో ఎరువులుగాని, రైస్‌గాని యితరత్రా సప్లయ్ చేయడానికి, పంపకానికి సంబంధించి ప్రతి గ్రామంలో సొసైటీస్ ఏర్పాటు చేయాలి. వీటికి ఇతోధికంగా ధనసహాయం చేయాలని తమద్వారా మనవిజేస్తున్నాను.

ఇంక, పాడి పరిశ్రమ విషయంలో ఒక సంగతి తమద్వారా మనవిజేస్తున్నాను. దీనికి సంబంధించి కూడా ఎక్కువ డబ్బు కావాలి. చాలా బలహీనవర్గాలు వున్నాయి. వారికి ఈ భూసంస్కరణలద్వారా వారికి భూమి లభ్యం కావడం చాలా దుర్లభం. అటువంటివారికి గొర్రెలు, పశువులు పెంపకం చేసుకోవడానికి, తద్వారా జీవించడానికి యితోధికంగా ధనసహాయం ఏ సంస్థలద్వారా చేస్తారో చెయ్యవలసినదిగా కోరుతున్నాను

ఫారెస్ట్సు విషయం ఒకటి మనవిజేస్తాను. ఫారెస్టుకు పనికిరాని ప్రదేశాలు చాలా వున్నాయి. అక్కడ అనవసరంగా ప్రభుత్వధనం వెచ్చించి వృధాగా ఖర్చు చేసి, ఆ ప్రాంతాలలో వుండే ప్రజానీకానికి అనేక ఇబ్బందులు కలిగజేయడం మంచిది కాదు. ముఖ్యంగా, కలిమెళ్ల, గిరజాల మొదలయిన కొండలున్నాయి. ఆ ప్రాంతాలలో వున్న ప్రజలను ఫారెస్టు డిపార్టుమెంటు వారు దినం అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రభుత్వానికి లాభసాటి అయినదేమీ కాదు. కనీసం చువ్వలు కూడా అక్కడ కనబడవు. అటువంటివి కూడా ఫారెస్టు అని చెప్పడం చోద్యం. ఇంక, ఇందాక మిత్రులు చెప్పారు — ఫారెస్టులకు సంబంధించి కరప్షన్. అందులోకి నేను ఎక్కువ పోను. అది అందరికి తెలిసినదే దినదినం దీనిపై వాపోవడం తప్ప యింకేమీ కనబడడం లేదు దీనిని గురించి చర్యలు తీసుకోవాలి. ఈ ఇబ్బందులన్నీ తొలగించ డానికి ప్రయత్నించాలి. తమరు నాకీ అవకాశం యిచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె. నారాయణ :—అధ్యక్షా, ఈ దినం ప్రవేశపెట్టిన ఈ డిమాండ్సును నేను బలపరుస్తూ రెండు మూడు సూచనలు చేయదలచుకున్నాను. ముఖ్యంగా, మన ఈ విశాలమైన దేశంలో పాడిపంటలు చాలా ముఖ్యమయినవి. ఇదే ప్రధానమైన సమస్య. ఎక్కువ జనాభా ఈ వ్యవస్థపైన బ్రతకడం జరుగుతున్నది. ఇదివరకు వున్న కాలంలో ఎవరికి తోచిన వృత్తిలో వారు వుండేటప్పుడు ఈ పాడిపంట వృత్తిపై ప్రధానంగా బ్రతకడం జరిగింది. ఇప్పుడు కొంతకాలంగా నిర్లక్ష్యం వేయబడుతున్నందు వల్ల, కొత్త తరంలో వారికి దీనికి సంబంధించి తగిన సహకారం యివ్వలేకపోయినందు వల్ల మనం ఆశించిన ఫలితాలు రావడంలేదని నేను తమద్వారా మంత్రిగారికి మనవి జేస్తున్నాను.

ముఖ్యంగా, పశు సంపద గురించి నేను చెప్పదలచుకున్నాను. పశు సంపదలో గొర్రెలు మన ఆంధ్రదేశంలో ముఖ్యమైన పరిశ్రమ. వీకర్ సెక్షన్స్‌కు సంబంధించి 44 లక్షల మంది ఉన్నిపైన, గొర్రెలపైన ఆధారపడి జీవించేవారు వున్నారు ఆంధ్ర ప్రదేశ్‌లో. ఇటీవల మూడు సంవత్సరాలుగా తిరుపతిలో జరిగిన రిసెర్చిలో అనేకమైన విషయాలు వెల్లడించారు వారు. తమకు కూడా తెలుసు. గొర్రెల పెంపకానికి సంబంధించి, ఉన్ని ఉత్పత్తికి సంబంధించి — భారతదేశంలో రెండవ స్టేట్ మనది. మన ఆంధ్రప్రదేశ్‌లో ఈ మాంసం ద్వారా పదకొండున్నర కోట్ల రూపాయల ఆదాయం, ఉన్ని ద్వారా కోటి రు.ల ఆదాయం వస్తున్నది. తోళ్లద్వారా కోటి 85 లక్షల ఆదాయం వుంది. కాని, రోజురోజుకూ ఈ గొర్రెలపెంపకం ఎట్లా తరిగిపోతున్నదో ప్రభుత్వానికి తెలుసు. ప్రభుత్వం వద్ద అంకెలువున్నాయి. ఈ వృత్తి తరిగిపోవడమేగాక, ఈ వృత్తిపై ఆధారపడిన వీకర్ సెక్షన్‌పీపుల్ వేరే వృత్తులలోకి వెళ్లిపోతున్నారు. ఈ వృత్తి మన దేశంలో ఆర్థిక సంక్షోభానికి గురి అవుతున్నది. వేస్ట్‌గా వుండే భూములలో,

మేపుకొనడానికి అవకాశాలు కల్పించి ఈ గొర్రెల పెంపకాన్ని రక్షించవలసిన అవసర మున్నది. ఇది జాతీయ స్థాయిలో ఆదాయం పెరగడానికి, వీకర్ సెక్షన్స్‌ను బాగు చెయ్యడానికి వుపయోగపడుతుంది. కాని, ఊళ్లలో చూస్తున్నాం – నిమోనియా జబ్బుతో ఈ గొర్రెలు వేల సంఖ్యలో చచ్చిపోతున్నాయి. వారి గతికి వారు బ్రతుకు తున్నారుగాని వారిని గౌరవించడం, వారికి అవసరమైన సహకారం యివ్వడం లేదు. వారికి స్వంతంగా విజ్ఞానం లేదు. ప్రభుత్వ పక్షాన ఆదరణ లేదు. అందుచేత ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోకపోతే ఈ వృత్తి బ్రతకదు. వడ్డీవ్యాపారుల క్రింద నలిగిపోతున్నారు. ఇటీవల వరంగల్లు జిల్లాలో 130 కోఆపరేటివ్ సొసైటీలు పెట్టుకుని ఆర్థిక సహకారం కావాలని కోరారుగాని, ఎక్కడకు వెళ్లినప్పటికి, వారిని నమ్మడానికి వీల్లేదు అని కొంతమందికి విచిత్రమైన సందేహాలున్నాయి. వీలుపడదు అంటారు. ఈ గొర్రెలకు మార్కెట్ ఎక్కడ వుంది? అంటారు. హైదరాబాద్, సికింద రాబాద్ మార్కెట్లో రోజు 2 వేల గొర్రెలు నరకబడుతున్నవి. కనీసం వెయ్యి మంది ఆ స్లాటర్ హౌసులో బ్రతికేవారువున్నారు. ఈ విషయం తెలియని అధికారులు మనకువున్నారు. అసలు ఈ వృత్తియెడల ప్రభుత్వానికి ఎంతవరకు ఆదరణ వున్నదని నేను అడుగుతున్నాను. ఈనాడు ఈ 44 లక్షల జనానికి సంబంధించిన వీకర్ సెక్షన్సుకు సంబంధించిన
12-20 వృత్తిని ప్రోత్సహించడానికి స్టేటు లెవెలులో ఉన్న అభివృద్ధికి, గొర్రెల పెంపకం అభివృద్ధికి ప్రత్యేకంగా ఒక బోర్డును వేయవలసిన అవసరమున్నది. వారికి తగిన ఆర్థిక సహకారం యిప్పించి మిల్లులు ఏర్పాటు చేసినట్లయితే ప్రభుత్వానికి లాభం వుంటుంది. అటు వారికి లబ్ధివుంటుంది. మంత్రిగారే దానికి అధ్యక్షులుగా వుంటూ ఒక బోర్డు వేయవ లసిన అవసరమున్నది, ఈనాడు మనం సోషలిస్టు పంథాలో ముందుకుపోతున్నప్పుడు మన కోఆపరేటివ్ వ్యవస్థ ఒక మజిలీ వంటిది. ప్రభుత్వ ఉద్దేశంకూడా యిదేకావచ్చును. కానీ వాస్తవంగా ఈ సహకార శాఖ పనిచేస్తున్న తీరునుబట్టి చూస్తే యిది కోర్కెలను కలి గించే దశలోనేవున్నది కాని కోర్కెలను తీర్చే దశలో లేదు. కోరికను కలిగించి తీర్చజాలకపోతే అసంతృప్తికి కారణమవుతోంది. దోపిడీ వ్యవస్థకూ, గుత్తవ్యాపారస్తుల వ్యవస్థకూ సహాయపడేవిధంగా వున్నది కాని సామాన్య ప్రజలకు తోడ్పడే స్థాయికి రాలేకపోతున్నది. మార్కెటింగు సొసైటీలు అన్ని జిల్లాలలోనూ వున్నాయి. దాదాపు 111 మిల్లులు వున్నాయి. తాడేపల్లిగూడెములో అధునాతనమైన ధాన్యపు మిల్లు వున్నది. రైసు మిల్లులను జాతీయం చేయాలని తీర్మానం పెట్టుకున్నాము. ఉన్న మిల్లులతో ఎందుకు పని చేయించలేకపోతున్నాము? రైతులకు మార్కెటులో న్యాయం కలిగించాలి. గుత్త వ్యాపారులు యిష్టంవచ్చినట్లు, రైతులు మార్కెటుకు ధాన్యం తెచ్చినప్పుడు, తక్కువ ధరలకు కొంటున్నారు. వారు కొన్న తరువాత రెండు నెలలకు ప్రతి క్వింటాలుకూ 50 రూపాయలు పెంచి అమ్ముతున్నారు. అయితే కో ఆపరేషన్ ఉద్దేశమేమిటి? మార్కెటింగు సొసైటీలు 112 మిల్లులను మార్కెటులోకి తెచ్చినట్లయితే ఓపెన్ మార్కెటులో సరసమైన ధర వుంటుంది. ఈ 112 మిల్లులద్వారా సేకరించిన

Demand No. XXXIV—Agriculture.
Demand No. XXXIX—Forests.
Demand No. XXXIII—Co-operation.
Demand No. XXXVIII—Fisheries.
Demand No. XXXVI—Animal Husbandry.
Demand No. XXXVII—Dairy Development.

బియ్యాన్ని రిలీజుచేస్తే ఈనాడు బజారులో క్వింటాలు ధర 300 రూపాయలున్నది ప్రతి క్వింటాలుకూ కనీసం 50 రూపాయలు తగ్గిపోతుంది అసెంబ్లీలో ప్రవేశపెడుతున్నాము అని చెప్పుకోవడం తప్పులు దిద్దుకోడానికని చెప్పుకోడానికా? ఈ మిల్లులకు 8 వేలు, 10 వేలు కట్టుతున్నాము విద్యుచ్ఛక్తికోసం, కానీ మిల్లులచేత పని చేయించడం లేదు. ప్రయివేటు వ్యాపారానికి వదిలిపెట్టకూడదనుకున్నప్పుడు ఈ మిల్లులను పనిచేయించి మార్కెటులో నిలబడి ధరల పెరుగుదలను ఆపుచేయడానికి, రైతుకు సరసమైన ధరలు అందడానికి పూనుకోవాలి.

శ్రీ ఎ. భాస్కరరావు:—అధ్యక్షా, నేను ఈ పద్దులను బలపరుస్తూ రెండు విషయాలు మనవిచేస్తాను. సహకారశాఖ పేదలపాలిటి పెన్నిధి, కల్పవృక్షం కూడ. వెనుకబడిన తరగతులవారికి సహకార కార్యక్రమాలు చేయడంలో 1973 వ సంవత్సరం నుంచి ఈనాటివరకూ చాలా అభివృద్ధిని సాధించామని చెబుతున్నారు, సంతోషం 17½ లక్షలతో ప్రారంభించి 75--76 లో ఈ కేటాయింపును 96 లక్షలకు పెంచినందుకు ఈ మంత్రిగారికి చాలా ధన్యవాదాలు చెప్పాలి. మధ్యదళారీలను పోగొట్టాలనే ఉద్దేశంతోనే ఈ శాఖ ఉన్నది. మధ్యదళారితనం అన్ని రంగాలలోనూ విస్తృతంగా వున్నది. క్రమక్రమంగా దీనిని ఎంత త్వరగా తగ్గించగలిగితే ఈ సమాజానికి అంత ఎక్కువగా సేవచేసినవారమవుతాము. ప్రజలు అనేక వృత్తుల మీద ఆధారపడివున్నారు ఆ వృత్తులకు పెట్టుబడి బాంకులు యిస్తాయని ఆశపడుతుంటే ఈనాడు వాటి యింటరెస్టు కూడా 15 పర్సంటుకు పెరిగిపోయింది. నేషనలైజ్డ్ బాంకులలో కూడా పెరిగిపోయింది. రిక్షా పుల్లర్‌కు వేయి రూపాయలు అప్పు యిస్తే అతను తీర్చేసరికి అది ఇంటరెస్టుతో కలిపి 1500 రూపాయలు అవుతోంది. ప్రయివేటు పెట్టుబడిదారు వలెనే బాంకులుకూడా వడ్డీ గుంజుతున్నాయనే అభిప్రాయం కలుగుతోంది. సహకార వ్యవస్థ చిన్న వృత్తుల వారికందరికి ఆధారభూతంగా వుండాలి. ఈ 96 లక్షలు కూడా చాలా పరిమితమని మనవిచేస్తున్నాను. ట్రాన్సుపోర్టులో లారీల ప్రాముఖ్యత బాగా పెరిగింది. ఇందులోకి పెట్టుబడిదారులు ప్రవేశించారు. వారు ఈ లారీలమీద ఎక్కువగా పెట్టుబడి పెట్టి లాభాలు గుంజడానికి ప్రయత్నం చేస్తున్నారు. లారీ ట్రాన్సుపోర్టులో మధ్యదళారితనాన్ని తగ్గించాలంటే డ్రైవింగు చేసేవారికే లారీలు వుండేటట్లుగా ఏర్పాటు చేయాలి. 75-76 సంవత్సరంలో లారి సహకార సంఘాలకు కేటాయింపు 2 లక్షలని ఉదహరించారు. ఒక్కొక్క లారీ ఖరీదు లక్ష నుంచి లక్ష ఇరవై వేల రూపాయలవరకూ వున్నది. పదిశాతం ప్రకారం ఒక్కొక్కరికి 10 వేలు చొప్పున అయితే ఈ రెండు లక్షలూ 20 మందికి వస్తుంది. రాష్ట్రంలో 20 మంది డ్రైవర్సుకు సహకారం చేయడంద్వారా ఈ మధ్యదళారీతనాన్ని ఎట్లా నిర్మూలించగలుతారో అర్థం కాకుండా ఉన్నది. 5 రాష్ట్రాల పర్మిట్సు, మూడు రాష్ట్రాల పర్మిట్సు వల్ల ప్రయివేటు రంగంలో వున్నవారికే లాభం కలుగుతుంది తప్ప సహకార వ్యవస్థలో వున్న వారికి లాభించడంలేదు. లాభం వున్నచోట పెట్టుబడిదారులను ప్రోత్సహిస్తున్నాము,

నష్టం వున్నచోట్ల సహకార వ్యవస్థకు నప్పజెప్పతున్నాము. సహకార వ్యవస్థకు హెచ్చు ఎలాటుమెంటు నచ్చేటట్లు చేయాలి. ప్రింటర్సు, బైండింగు విషయంలో సహకార రంగములోని ప్రతి వ్యవస్థనూ, పెట్టుబడిదారు పోటీకి వచ్చేటప్పటికి, చాలా నిరాదరణగా చూడడం జరుగుతున్నది. పెట్టుబడిదారు పోటీ నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవడంలో అశ్రద్ధ చేస్తున్నాము. దీనిని జాగ్రతగా పరిశీలించాలి. సమాజానికి బాగా ఉపయోగపడే విధంగా ఆలోచించాలి. నిత్య జీవితావసరవస్తువులు ఎంత విపరీతంగా పెరిగిపోతున్నాయో తెలుసు. మార్కెటింగు విషయంలో ప్రాసెసింగు యూనిట్సును పూర్తిగా పనిచేయించడంలో అశ్రద్ధచేస్తున్నారు. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా రైస్ మిల్సు వడావు పడివున్నాయి. వాటికి పెట్టుబడివుండదు. నేషనలైజ్డ్ బాంకులు యివ్వవు సహకార రంగం పూర్తిగా సహకరించదు. అందువల్ల ఈ ప్రాసెసింగు యూనిట్సు మూలపడివుంటున్నాయి. పప్పుల మిల్లు ఒకటున్నది. దానిచేత పది మాసాలు పనిచేయించలేదు. రెండు మాసాలు మాత్రమే పని చేయించారు. పప్పుల ధరలు మార్కెటులో విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇతర రాష్ట్రాలనుంచి పప్పులను తెప్పించుకొంటున్నాము కాని రా మెటీరియలు వుండగాకూడ పప్పులు తయారుచేయడానికి ప్రాసెసింగు యూనిట్సు పనిచేయించడంలేదు. రైస్ మిల్సు వున్నాయి. సహకార రంగంలో రైస్ మిల్లు ఎలాటు చేయబడింది. మొట్టమొదట స్థలం ఖరీదు యిస్తామన్నారు. యివ్వకపోగా షేరు మొత్తం పెట్టి స్థలం కొంటే ఆ స్థలానికి యింతవరకూ డబ్బు యివ్వలేదు. ఆ మిల్లును కూడా పని చేయించలేదు. లెవెలింగు చేయించడానికి వర్కింగ్ ఆర్డరులోకి తేవడానికి అదనంగా పెటుబడి కావలసివుంటే కో ఆపరేటివు డిపార్టుమెంటు శ్రద్ధతీసుకోవడం లేదు. కృష్ణా జిల్లాలో కోలవెన్ను గ్రామం ఉన్నది. లక్ష పదివేలు పెట్టి మిల్లు కట్టారు. లెవిలింగుచేసి ఇతర పనులు చేయనందువల్ల 5 సంవత్సరాలుగా అది మూలపడి వున్నది, దానికి సంవత్సరానికి ఎంత వడ్డీ అవుతుందో ఆలోచించాలి. నేషనల్ మనీ ఎంత వృధా అవుతున్నదో చూడాలి. దానికి సత్తా లేదు, మనం పెట్టుబడి పెట్టము; ఆ ప్రాసెసింగు యూనిట్సు ఐడిల్‌గా పడివుంటే ఎంత నష్టమో ఆలోచించాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయ శాఖకు సంబంధించి అగ్రికల్చరల్ యూనివర్సిటీలో సాంకేతిక విద్య డెయిరీయింగుకు సంబంధించి ఏర్పాటు చేయవలసినదని 72 వ సంవత్సరములో 10–15 మంది లెజిస్లేటర్సు యూనివర్సిటీకి ఒక దరకాస్తు పెట్టుకోవడం జరిగింది. మన దగ్గర సాంకేతిక విద్య లేనందువల్ల బెంగుళూరుకూ, కర్నాల్‌కూ మనవారిని పంపడం జరుగుతున్నది. మనం డెయిరీ డెవలప్ చేస్తున్నాము ఎంతోమంది టెక్నిషియన్సు కావలసియున్నది. డిగ్రీకోర్సుగానీ, డిప్లమా కోర్సుగాని, సర్టిఫికేటు కోర్సుకానీ యిక్కడ లేదు. పరాయి రాష్ట్రాలకు ప్రతి సంవత్సరంకూడా డెప్యుటేషను పంపించడంవల్ల ఎంత మంది తయారవుతున్నారు? ఎంతమంది నాన్ టెక్నికల్ పీపుల్ ఈ డెయిరీ డిపార్టుమెంటులో పనిచేస్తున్నారో పరిశీలన చేయాలి. వెంటనే అగ్రికల్చరల్ యూనివర్సిటీలో ఈ కార్యక్రమం ప్రొవైడ్ చేయించాలని కోరుతున్నాను.

మార్కెటింగ్ యార్డులలో చాలా అభివృద్ధి చెందవలసిన అవసరం ఉంది. ప్రపంచ బ్యాంకు నుంచి లోను అడిగాము అన్నారు. అది వస్తుందో లేదోకాని యార్డుల 12–30
విషయంలో చాలా అభివృద్ధి అవసరం. కంకిపాడులో యార్డు తయారు కావడానికి నిధులు కొరతగా ఉన్నాయి. వెంటనే యిప్పించాలని కోరుతున్నాను. చెరుకు క్రషింగ్ సీజన్ ఐపోతోంది. ప్రైవేటు యజమానులు నిర్ణయించిన ధరను చెరుకు రైతులకు ఇవ్వడం లేదు. వ్యవసాయ మంత్రిగారు మాటలు చెబుతున్నారు కాని ఇంతవరకు మార్గం ఏమిటో తెలియకుండా ఉంది. దానిని ఆచరణలోనికి తీసుకురావాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జె. దామోదరరావు:— అధ్యక్షా, ఈ డిమాండ్ల సందర్భములో కొన్ని వివరాలు మనవిచేయ దలచాను. ఎరువుల సరఫరా గురించి మంత్రిగారిని అభినందించ వలసి ఉంది. ముఖ్యమంత్రి గారిని అభినందించవలసి ఉంది. కాని ఒక ప్రమాదం తొంగి చూస్తున్నట్లుఉంది. ఇందులో 25 శాతం ప్రైవేటు డీలర్లకు ఇవ్వాలనే ప్రమాదం తొంగి చూస్తున్నది. ప్రైవేటు పెట్టుబడిదారులకు ప్రభుత్వం ఏ పరిస్థితులలోను లొంగకూడదని మనవి చేస్తున్నాను. నూటికి నూరు ఇప్పటి మాదిరిగా ప్రభుత్వమే డిస్ట్రిబ్యూట్ చేయాలని మనవి చేస్తున్నాను. విత్తనాల సరఫరా కొంత లోప భూయిష్టంగా ఉందని మనవి చేస్తున్నాను. సీజన్ దాటిన తరువాత విత్తనాలు వస్తున్నాయి. కొద్దిగా శ్రద్ధలేకుంటే సరిగా జరిగే అవకాశం ఉంది. సీడ్ ఫారమ్సు విషయం తీసుకుంటే చాలా బాధాకరంగా ఉంది. ఇటీవల దిండి ప్రాజెక్టుకు పోయాం. అక్కడ సీడ్ ఫారమ్సు చూడాలని పోయాం. వీటిని చూస్తే రైతుల పొలాలు బాగా ఉంటాయి అనిపిస్తుంది. అన్ని అవకాశాలు ఉన్నప్పటికి సక్రమంగా నిర్వర్తించడం లేదు దీనిపై శ్రద్ధ తీసుకోవాలని కోరుతున్నాను ఈ ప్రయత్నాలు ఇట్లా వుండగా రైతుల పరిస్థితి ఎట్లాఉందో ఒకసారి రైతుల ప్రతినిధియైన రైతుబిడ్డయైన వ్యవసాయ మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని - రైతు బిడ్డలైన ఇతర మంత్రులను గమనించాలని కోరుతున్నాను. జై జవాన్ జై కిసాన్ అనడం చాలా బాగానే ఉంది. మెచ్చుకోడానికి బాగానే ఉంది. నూటికి 80 మంది పల్లెలలో ఉంటారు. మిగతా 20 శాతం పట్టణాలలో ఉంటారు. స్వతంత్రం వస్తే ఏదో సాధించుకుంటాం అనుకుంటే పరిస్థితుల ప్రభావంవల్ల మంత్రులైన తరువాత ప్రవర్తనో, పరివర్తనో అర్థం కాకుండా ఉంది. పల్లెలలోనున్న 80 మంది పట్టణాలలోని 20 మందికి బానిసలుగా బ్రతకవలసి వస్తున్నది. స్వతంత్రం వచ్చిన తరువాత ఏదో ఒరిగిపోతుంది అనుకుంటే ఈరకంగా 20 మందికి బానిసలుగా ఉంచడం తగదని మనవి చేస్తున్నాను. మాకేమీ దయాదాక్షిణ్యాలు చూపనక్కరలేదు. నిష్పక్ష పాతంగా వ్యవహరించండి. పారిశ్రామిక వస్తువులకు ఏ రకంగా ధరలు నిర్ణయం చేస్తారో అదే రకంగా రైతు ఉత్పత్తిపైకూడా ఒక శాస్త్రీయమైన పద్ధతిలో ధరలు నిర్ణయించండి. భిక్షం వేయాలని మేము కోరడం లేదు. ఈ నిరంకుశమైన

వ్యవహారంవల్ల రైతు ఏవిధంగా నలిగిపోతున్నాడో మచ్చుకు చెబుతాను. ఫర్టిలైజర్సు విషయంలో ఏకదం నూటికి నూరు పాళ్ళ ధరలు పెంచుతున్నారు. అడిగేవారు లేరు. వ్యవసాయ పరికరాలకు సంబంధించి ఫ్యాక్టరీ యజమానులకు రేట్లు ఏ విధంగా అప్రూవ్ చేస్తారో అర్ధం కాకుండా ఉంది. ప్రతి 15 రోజులకు మారిపోతూంటాయి. మొన్ననే మా గ్రామానికి పోయి వచ్చాను. విద్యుశ్చక్తి వాడుకునే రైతుల అవస్థ అంతా ఇంతా అనడానికి లేదు. పట్టణాలలో 24 గంటలు విద్యుచ్ఛక్తి సప్లయి ఉంటుంది. పల్లెలలో నాలుగు గంటలుకూడా ఉండదు. ఇది ఎక్కడి న్యాయం? తన సర్వస్వంగా రైతు భావించుకునే పంటకు విద్యుశ్చక్తిలేక ఇక్కడ పట్టణాలలో పంకాల క్రింద ఏర్‌కూలర్స్‌తో ఉంటుంటే రైతు ఉడికిపోడా? ఏనాటికైనా విప్లవం తీసుకురాడా? రైతును నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదని మనవి చేస్తున్నాను. అటవీ సంపద చాలా అవసరమైనది.మనం పోగొట్టుకున్న తరువాత తిరిగి పొందలేమని మనవి చేస్తున్నాను. కరీంనగర్ జిల్లాలో గుర్రపల్లివద్ద ఒక ప్లాంటేషన్ డెవలప్ చేశారు. 25 వేలు ఖర్చు చేశారు. దానినుండి గడ్డి పండిస్తే, 100 రూపాయలు కూడా రాలేదు. ఇంక్వయిరీ చేయించండి. ఎవరి అబ్బసొమ్మని ఈ విధంగా 25 వేల రూపాయలు ఖర్చు చేశారు? దున్నపోతు ఈనింది అంటే దూడను కట్టివేయండి అనే రీతిగా ఉంది. ఇటువంటి అన్ ఎకనామిక్ ప్లాన్స్ ఉపసంహరించు కోవాలని కోరుతున్నాను. యానిమల్ హజిబెండరీ డిపార్టుమెంటు క్రింద పశువుల దవాఖానాలు ఉన్నాయి. ఏదైనా పశువుకు బిమారై అక్కడికి పోతే మందులులేవు అంటారు. వందల రూపాయల పశువు బ్రతుకుతుందో, చస్తుందో నమ్మకంలేదు. రు. 20 లకు మందులు మాత్రం వ్రాసి యిస్తాడు. ఒక్కొక్క దవాఖానాకు మందులకొరకు సంవత్సరానికి రు. 600 మాత్రం ఇవ్వడం జరుగుతోంది. డాక్టరు ఇతర సిబ్బందికి 12–14 వేలు వరకు ఖర్చు అవుతుంది. మందులకు మాత్రం రు. 600 లే. ఇదేమి పద్ధతో అర్థం కావడం లేదు. ఇకమంచి ఐనా వెంకట్రామరెడ్డిగారు పశువుల దవాఖానాల్ మందుల కొరత లేకుండా చేయాలని కోరుతున్నాను. డెయిరీ డెవలప్‌మెంటుకు సంబంధించికూడా చెప్పకోడానికి బాగానే ఉంది. సివిల్ సప్లయిస్ శాఖ చూస్తే చల్లా సుబ్బారాయుడుగారు కొనే ధరకు అమ్మే ధరకు సంబంధం లేకాండా ఏవిధంగా నడుపుతున్నారో పాల సప్లయి కూడా అట్లాగే ఉంటున్నది. ప్రొడ్యూసర్‌కు ధర ఐనా పెంచండి, లేదా కొన్నధరకైనా కన్స్యూమర్‌కు అమ్మండి. అంతా తినేయాలని అనుకోవద్దు. మీ బొర్రలు మాత్రమే పెంచుకోకుండా రైతులకుకూడా కొంత అవకాశం ఇవ్వండని చెబుతున్నాను. లేకపోతే పాలు రావు, వెన్న ఉండదు. ఫిషరీలు గురించి ఒకేవిషయం. కేంద్రప్రభుత్వం ఇచ్చిన గ్రాంట్ ఫండ్ వచ్చింది. కొన్నిచోట్ల ఫిష్ పాండ్స్ అని నిర్మించారు. అక్కడ పాండ్స్ ఉన్నాయి కాని ఫిష్ లేవు. వేరే జాగాలలో సముద్రపు కోస్తా ప్రాంతాలలో ఎట్లా డెవలప్ చేసారో తెలియదు కాని మిగతా జిల్లాలలో పాండ్స్ మాత్రమే ఉన్నాయి. ఫిష్ లేదు. ఇటువంటి అన్ ఎకనామిక్ పనులు చేయవద్దని మరల చెబుతున్నాను.

ఈ వృత్తిపై ఆధారపడిన బెస్తవారికి నైలాన్ నూలును దయచేసి ఇప్పించి వారిని ఉద్ధరించాలని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను.

శ్రీ ఎడ్ల గోపయ్య:— అధ్యక్షా, అటవీశాఖా మాత్యులు, సహకారశాఖా 12-40
మాత్యులు, మత్స్యశాఖా మాత్యులు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేస్తున్నాను. వాటిని తొందరగా పరిష్కరించాలని కోరుతున్నాను. విపరీతంగా చెట్లులేనటువంటి అడవులను రిజర్వు ఫారెస్టుగా గుర్తించి దానిమీద ఎంతో మంది సిబ్బందిని నియమించి అనవసరంగా ఖర్చు చేస్తున్నారు. మిరియాలగూడెం దగ్గర వాడపల్లి గ్రామంలో 800 ఎకరాలను రిజర్వు ఫారెస్టును అక్కడవున్న హరిజనులు సంవత్సరం కష్టపడి సేద్యంచేసుకొనడానికి బాగుచేసుకుంటే వారిని తొలగించారు వారికి యిస్తాము, యివ్వము అనే సమాధానము యిప్పటివరకు రాలేదు. కాబట్టి యిమ్మీడియేటుగా భూమిలేని హరిజనులకు ఆ భూమిని రిజర్వు ఫారెస్టునుంచి తొలగించి పట్టా యిప్పించినట్లయితే సేద్యం చేసుకొనడానికి ఉపయోగం అవుతుంది. సహకార సంఘాలను బలహీన వర్గాలకోసం ఏర్పాటు చేసినారు. ఆ సంఘంలో చేరిన వందమంది సభ్యులలో 15 మందికి మాత్రమే ప్రభుత్వం ద్వారా సహాయం దొరికిందని మనవి చేస్తున్నాను. దొరికినవారు లభించిన 200 రూపాయలతో వృత్తిని అభివృద్ధి చేసుకునే అవకాశం కలుగలేదు. కనీసం ప్రతి సభ్యునికి 500 రూపాయలు యిచ్చి వారి వృత్తిని ప్రోత్సహించి తద్వారా వారి హీనస్థితిని బాగుచేయాలి. వారికి 500 రూపాయలు యివ్వడానికి ప్రభుత్వం ప్రత్యేక నిధులను కేటాయించి మంగలి, కుమ్మరి, వడ్రంగి, ఎరుకల యిటువంటి చేతివృత్తుల వారికి బ్రతుకుతెరువు కల్పించాలి. మత్స్య పారిశ్రామికులకు జీవనోపాధి ఉండాలి. చేపలు పట్టడానికి హర్రాజు పెడుతున్నారు. గ్రామ పంచాయితీలలో వారి గ్రూపునకు అనుకూలంగా ఉండే వారికి యిస్తున్నారు. అందువల్ల మత్స్యపారిశ్రామికులు చేపలు పట్టుకునే అవకాశం లేకుండా పోతున్నది. మత్స్యపారిశ్రామిక సంఘాలకే అవకాశం యిచ్చి గ్రామ పంచాయితీలకు ఈ అంశంమీద అధికారాలు తొలగించాలని మనవిచేస్తూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ యస్. నారాయణరెడ్డి :— అధ్యక్షా, ఈ డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలు చేయదలచుకున్నాను. రైతులకు నీటివసతి కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వం వారిది. అయితే మన ప్రభుత్వంలో ఏముందంటే ఈరోజు నాగార్జునసాగర్ ప్రాజెక్టు, పోచంపాడు ప్రాజెక్టు ఈ రెండూకూడా తెలంగాణా సర్కారు ఏరియాస్‌లో ఉన్నవి. రాయలసీమకు ఎలాంటి ప్రాజెక్టు లేదు కనీసం శ్రీశైలం ప్రాజెక్టును యిరిగేషన్ ప్రాజెక్టుగానైనా చేయండని అంటే ప్రభుత్వం ఆవిధంగా యోచన చేయకుండా చాలా పక్షపాతం చూపెట్టినట్లుంది. ప్రదేశంలోని అన్ని ఏరియాస్ రైతులకు కూడా నీటి సౌకర్యం కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. కాబట్టి ప్రభుత్వాన్ని ప్రార్ధించేది మా రాయలసీమకు ఎలాంటి ప్రాజెక్టు లేదు కనుక శ్రీశైలం

ప్రాజెక్టును యిరిగేషన్ ప్రాజెక్టుగా చేసి రైతులను ఆదుకోవలసినదని మనవి చేస్తున్నాను. రైతులకు కావలసిన పదార్థాల ధరలన్నీ ఎక్కువ ఐపోయాయి. వారికి కావలసిన ఎరువుల ధరలు, పనిముట్ల ధరలు ఎక్కువయినవి. కాని రైతు పండించే పంటలకు మాత్రం న్యాయమైన ధర రావడం లేదు. రాయలసీమలోకూడా సర్కారులో మాదిరిగా లెవీ వసూలు నిర్ణయించారు. అవి కేవలం చౌడు భూములు. 10 ఎకారాలున్నప్పటికి ఏమీ పండదు. అందుచేత అక్కడ లెవీ రద్దు చేయాలని కోరుతున్నాను. ఎరువుల ధర 50 శాతము పెంచేశారు. 50 రూపాయలుండే యూరియా 108 రూపాయలైనది. కనీసం చిన్నరైతులకు సబ్సిడి ధరలకు అమ్మించి ఆదుకోవాలని కోరుతున్నాను అడవులు వర్షానికి చాలా అవసరం కనుక అడవులను రక్షించవలసిన అవసరం చాలా ఉంది. డైరీ ఫారమ్స్ పెడుతున్నారు. దానివల్ల పెద్ద రైతులకే లాభకరంగా ఉందికాని చిన్న రైతులకు లాభకరంగా ఉండడంలేదు. చిన్న రైతులకు బర్రెలను కొనడానికి సహాయం చేయాలని కోరుతున్నాను. రాయలసీమ ఏరియా హిందూపురం ప్రాంతంలో చక్కెర ఫ్యాక్టరి పెట్టడానికి ఏర్పాట్లు చేయాలని కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. అనంతరెడ్డి :— అధ్యక్షా, నేను ప్రభుత్వం ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని సూచనలను చేయదలచుకున్నాను. అగ్రికల్చరు మంత్రిగారు 45 కోట్ల బడ్జెట్టును ప్రవేశపెట్టినారు. ఆ డిపార్టుమెంటుమీద ఉన్న బాధ్యతకు సరిపోయినట్లు ఆ డిమాండు లేదని దానిని పెంచితే బాగుంటుందని భావిస్తున్నాను. క్రొత్త వంగడాలు శాస్త్రజ్ఞులు కనిపెడుతున్నారు. రైతులు వేస్తున్నారు పంట పండుతున్నది. కాని రైతు పండించే పంటకు తగిన గిట్టుబాటు ధర లభించడము లేదు. రైతులకోసమని క్రొత్త క్రొత్త పథకాలు వేస్తున్నారు. ఒక పర్యాయం ఆయిల్ సీడ్స్ క్రొత్త వంగడాలు యిచ్చారు. రైతులు పుష్కలంగా పండించారు. కాని అమ్మకం సమయం వచ్చేసరికి ధర బాగా పడిపోయింది. అధికంగా పండించినందుకు శిక్ష వేసినట్లుయింది. కష్టపడి రైతు పండించినందుకు అతనికి తగిన ఫలితము వచ్చేటట్లు చూడాలి. లేకపోతే శిక్ష వేస్తున్నట్లు భావిస్తున్నాను.

12-50 రైతులకు గిట్టుబాటు ధర నిర్ణయిస్తే రైతులకు అన్నింటికన్న ఎక్కువ మేలు చేసినవారమవుతాము. అప్‌లాండ్ ఏరియాస్‌లో, డ్రాట్‌ప్రాన్ ఏరియాస్‌లో నీటివసతు లుండవు. అక్కడ పంటలు పండించేదానికి ప్రోత్సాహము యిచ్చేదానికన్నా హార్టీ కల్చర్‌ని డెవలప్ చేయడానికి ప్రోత్సాహము యివ్వాలి. హైదరాబాదులో హార్టీ కల్చర్ డెవలప్‌మెంటు ఆఫీసు వుంది. అది వున్నా లేనిదానితోనే సమానము. తెలంగాణాలో కూడ చాల ప్రాంతాలు వర్షాధార ప్రాంతాలున్నాయి. అక్కడ హార్టీ కల్చర్‌ని డెవలప్ చేయుడానికి ప్రాధాన్యత యివ్వాలని మనవి చేస్తున్నాను. ప్రాజక్టులు ముందు

కూడ వచ్చే అవకాశములేని ప్రాంతాలలో గ్రౌండ్ వాటర్‌ని ఉపయోగించుకోడానికి వీలుగా అక్కడ భూమి లోపల ఎంత జలము వుంది, ఎంత లోతున వుంటుంది అవే విషయములో ఒక సైంటిఫిక్ మెథడ్‌లో పోతే బాగుంటుంది. కొన్ని ప్రాంతాలలో ఒక బావికి ఇంకొక బావి అనుకొని వుంటుంది. అట్లా కాకుండా ఒక సైంటిఫిక్ సిస్టంలో పోవాలి. లేకపోతే రానురాను నిర్జలమయ్యే ప్రదేశాలుగా తయారవుతాయని మనవి చేస్తున్నాను. అగ్రికల్చరల్ యూనివర్శిటీలో ఎక్స్‌టెన్షన్ వింగ్ అని వుండేది యూనివర్శిటీలోవున్న ఎక్స్‌టెన్షన్ వింగ్‌ని తొలగించి డిపార్టుమెంటు క్రింద వున్న ఎక్స్‌టెన్షన్ వింగ్‌నే వుంచితే సరిపోతుందనే అభిప్రాయము కొంతకాలము క్రితము వచ్చినది. ఇప్పుడు వున్నదో లేదో తెలియదు. కాని అది తప్పుడు అభిప్రాయమని మనవి చేస్తున్నాను. అగ్రికల్చరల్ యూనివర్శిటీలో జరుగుతున్న పరిశోధనా ఫలితాలను ఎప్పటికప్పుడు అందించడము అవసరము. అందువల్ల ఎక్స్‌టెన్షన్ వింగ్‌ని యూనివర్శిటీలో వుంచడము అవసరమని మనవి చేస్తున్నాను. తీసివేయకూడదు. స్మాల్ ఫార్మర్స్ మార్జినల్ ఫార్మర్స్ అని రెండు స్కీములున్నాయి. ఈ స్కీముల్లో ప్రొడక్టివ్ స్కీములు కావని పౌల్ట్రీని, యానిమల్ హజుబెండ్రీని ప్రవేశపెట్టడానికి కేంద్ర ప్రభుత్వం ఒప్పుకొవలేదని తెలుస్తున్నది. అది చాలా తప్పుడు పరిస్థితి అని మనవి చేస్తున్నాను. స్మాల్ ఫార్మర్స్‌కి, మార్జినల్ ఫార్మర్స్‌కి ఎక్కువగా ఉపయోగించేది ఈ రెండు స్కీములే. స్మాల్ ఫార్మర్స్‌కి పెద్ద పొలము వుండదు. సాగుచేసుకొనడానికి బావులు వుండవు. అనుకూలమయిన పరిస్థితులు వుండవు. వారిని ఉద్ధరించడానికి ఈ రెండు స్కీములు ఎంతగానో పనికివస్తాయి. ఈ రెండు స్కీములనుకూడ ఇన్‌క్లూడ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వము కేంద్ర ప్రభుత్వానికి నచ్చచెప్పాలని మనవి చేస్తున్నాను. సహకార శాఖకు సంబంధించి ఒక నోట్ యిచ్చారు. కర్నూలు డిస్ట్రిక్టు కోఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ తప్ప మిగిలిన అన్ని మార్కెటింగ్ సొసైటీలు పోయిన సంవత్సరం వరకు నష్టములోనే వున్నవని నోట్‌లో చెప్పారు. గత సంవత్సరం వరకు అనధికార సభ్యులే వాటికి ప్రెసిడెంట్సుగా వున్నారు. ఒక వైపున చాల కరప్ట్ ఆఫీసర్స్ కోఆపరేటివ్ డిపార్టుమెంటులో వున్నారు అని అనుకొంటున్నాము. పోయిన సంవత్సరం వరకు దాదాపు అన్ని మార్కెటింగ్ సొసైటీలు నష్టములోనే జరిగినట్లు, ఈ సంవత్సరం అన్నీ లాభాలు గడిస్తున్నట్లు నోట్‌లోనేఉంది. ప్రభుత్వ యంత్రాంగములోవున్న అధికారుల పైన గౌరవ సభ్యులు చాల దారుణమైన అపవాదులను లేవదీశారు. వారికి ఇక్కడ చెప్పుకొనే అవకాశము ఏవిధంగాను లేదు. కాని ఈనోటు ప్రకారముచూస్తే ఆ రకమైన అపవాదు వేయుడము సబబుకాదని తెలుస్తున్నది.

**شری سلطان صلاح الدین اویسی ( یاقوت پورہ ) ۔ مسٹر اسپیکر سر ۔** وقت اتنا کم ہے اور اتنے زیادہ مطالبات زر اسوقت ہمارے سامنے ہیں کہ ان تمام پر اتنا وقت کافی نہ ہوگا ۔ اسلئے میں صرف دو چار چیزوں کے بارے میں کہونگا ۔ جناب چکا راؤ صاحب کا مسکراتا ہوا چہرہ ہمارے سامنے ہے اسلئے میں پہلے ان سے مخاطب ہونا چاہتا ہوں ۔ میں صرف ایک مسئلہ آپکے سامنے رکھونگا ۔ آپ زرعی اصلاحات کی بات کر رہے ہیں لیکن زرعی اصلاحات مذہب کی بنیاد پر نہیں بلکہ انسانیت کی بنیاد پر ہونے چاہئیں ۔ سیلنگ کے تعلق سے جو بیان آپ نے دیا ہے اس تعلق سے میں کہونگا کہ زراعت پیشہ افراد مسلم بھی ہیں اور غیر مسلم بھی ۔ میں کہونگا کہ انمیں کوئی امتیاز نہ کیا جانا چاہئے ۔

محکمہ جنگلات کے تعلق سے بھی اسوقت مطالبات زر ہمارے سامنے ہیں ۔ اس سے پہلے انصاری صاحب منسٹر جنگلات نے وعدہ کیا تھا کہ ایک کمیٹی بنائی جائیگی اور انکوائری ہوگی ۔ لیکن جہاں تک ہماری اطلاعات کا تعلق ہے ایسی کوئی بات ہمارے سامنے نہیں آئی کہ ایسی کوئی کمیٹی بنائی گئی ہے اور انکوائری کیگئی ۔ محکمہ جنگلات میں جیسا کہ مشہور ہے جنگل ہی کا قانون چلتا ہے ۔ وہاں یہ عجیب و غریب صورتحال ہے کہ بارہ برس سے ایک ہی عہدہ دار بیٹھا ہوا ہے ۔ جیسا کہ مشہور ہے وہ بیٹھے ہوئے ہیں گمپا گتہ لیکر ۔ وہ ایک ہی جگہ بیٹھے ہیں ہٹنا نہیں چاہتے ۔ انکے متعلق جو ریمارکس کئے گئے ہیں اگر منسٹر صاحب فائل ملاحظہ فرمائیں تو وہ سامنے آجائینگے ۔ ای ۔ وی ۔ رام ریڈی صاحب نے ریمارک کیا کہ پی ۔ یس راؤ چیف کنزرویٹر تو کیا معمولی فارسٹ آفیسر رہنے کے بھی قابل نہیں ہیں ۔ یہ میرا نہیں بلکہ سکریٹری کا ریمارک ہے ۔ اسکے باوجود بھی آخر وہ کونسی طاقت ہے جو انکو اپنے عہدہ پر برقرار رکھے ہوئے ہے ۔ ممکن ہے ۔ شائد یہ غلط ہو ۔ لیکن اطلاع یہ بھی ہے کہ کوئی سابق لیجسلیٹر ۔ جنکا کھمم کے جنگلات سے تعلق رہا ہے ( آپ جانتے ہیں ) بتایا جاتا ہے کہ انکا اثر ہے جسکی وجہ سے وہاں یہاں پر باقی ہیں ۔ کھمم جسکے لئے یہ مشہور ہے کہ جہنم میں ایک " م " ہے لیکن کھمم میں دو " م " ہیں ۔ مجھے کچھ زیادہ کہنا نہیں ہے ۔ بات پردہ میں رہے اور اسکی اصلاح ہوجائے تو زیادہ بہتر ہے ۔

کاما ریڈی ڈویژن میں اسقدر صحرا تباہ کیا گیا کہ اگر اسکی تنقیح کروائی جائے تو لاکھوں روپئے کی ساگوان کی لکڑی چوری چھپے حیدرآباد منتقل کیگئی ۔ اسطرح نظام آباد ڈویژن سے ۵۰ ہزار روپئیہ کا چوبینہ حیدر آباد منتقل کیا گیا ۔ یہ کیس تو یقیناً قابل کارروائی تھا کیونکہ ایک جعلی مہر بنا کر چوبینہ منتقل کیا

گیا تھا ۔ اس کیس کو ڈی یف او پرتاب ریڈی صاحب نے پکڑا لیکن پھر اسکو دبادیا گیا ۔ میں یہ بات بڑی ذمہ داری سے کہونگا اس سے پہلے اس ھاؤز میں ذکر آچکا ھے ۔ شاستری صاحب ۔ شنکر راؤ صاحب اور کرشنا سوامی صاحب محکمہ جنگلات میں ھیں جسکو ھم دیمک سے بچانا چاھتے ھیں لیکن اسے ھی یہ دیمک بنکر لپٹ گئے ھیں ۔

(گھنٹی بجائی گئی جبکہ شری بی ۔ یلا ریڈی ایوان کی صدارت کر رہے تھے)

اتفاق سے آپ یہاں موجود ھیں جو یہاں کے حالات کو سمجھتے ھیں اور جانتے ھیں ۔ شہر حیدر آباد سے باھر بھیجنے سے پہلے جلانے کی لکڑی کو پہلے یہاں کی ضروریات کیلئے رکھا جاتا تھا جسکی وجہ سے جلانے کی لکڑی یہاں سستی ہوا کرتی تھی ۔ لیکن آج اسکی کسی کو پرواہ نہیں ھے ۔ ھم مصیبت میں ھیں ۔ آج شہر حیدرآباد مصیبت اور پریشانی کے دور سے گزر رھا ھے ۔

پرانے شہر میں جو غریبوں کی بستی ھے بہت سے لوگوں نے خواھش کی ھے کہ وھاں ملک بوتھ قائم کئے جائیں ۔ اگر آپ اپنے دور میں دودھ بلائیں تو یہ بڑی اچھی بات ھوگی اور لوگوں کو یہ معلوم ھوجائیگا کہ کم از کم ایک منسٹر صاحب جو انہیں دودھ پلا رہے ھیں ۔ میں چاھونگا کہ آپ اس جانب خصوصی توجہ کریں ۔

ھمارا محکمہ امداد باھمی ایک عجیب و غریب محکمہ ھے ۔ یہاں کسی کی امداد ھورھی ھے ۔ امداد باھمی یعنی آپس میں لین دین ھو رھا ھے ۔ کانگریس میں لین دین ھو رھا ھے ۔ خود منسٹر صاحب نے اعتراف کیا ھے کہ ایک کروڑ روپیہ کا غبن ھوا ھے اور نو سو کیسس چل رہے ھیں ۔ پھر یہ سفید ھاتھی کیوں پالا جا رھا ھے ۔ اس ضمن میں کھادی بورڈ کا تذکرہ بے جا نہوگا ۔ کھادی بورڈ تو کانگریس کا اسپلائمنٹ اکسچینج ھے ۔ کوئی کانگریسی الکشن میں منتخب نہ ھوسکا تو اسکو کھادی بورڈ کا چیرمین بنا دیا جاتا ھے ۔ یہ ایسی اچھی جگہ ھے کہ اسپر جو چاھے رنگ چڑھ سکتا ھے اور دھو دیں تو سفید نکھر جاتا ھے ۔ میں چاھونگا کہ اسکی اصلاح کیجائے ۔ ایک مثال مشہور ھے '' کاردی، مادی اور کھادی ،، یہ تین چیزیں ایسی ھیں جن سے جو چاھے کام ھوسکتا ھے ۔ جب غریب ڈرائیورس اور رکشا والے کوآپریٹیو سوسائٹیز بناتے ھیں تو انکے لئے کچھ نہیں ھوتا کانگریس اور کانگریس کے چھیلوں کیلئے سب کچھ ھوسکتا ھے ۔ وہ انکے منظور نظر جو ھیں ۔ میں چاھونگا کہ اس طریقہ کار کو بدل دیا جائے اور جب رکشا والوں کیلئے سوسائٹی بنائی گئی ھے تو اسکے لئے زیادہ آسانیاں پیدا کیجائیں ۔ آج آپ کہہ رہے ھیں کہ سکس پوائنٹ فارمولے کے تحت پسماندہ طبقات

کیلئے لاکھوں روپیہ رکھے ھیں ۔ اسمیں شہر حیدر آباد بھی شامل ھے جہاں رکشا چلانے والوں کی زیادہ تعداد بستی ھے ۔ کیا انکے لئے کچھ بھی نہیں ھے۔ یہاں ایوان میں اس سے پہلے بھی یہ بحث ھوچکی ھے۔غریب ایک ایک دانہ اور ایک ایک لقمہ کیلئے محتاج ھیں ۔ لیکن جب باھر سے کوئی آتا ھے تو اسکے لئے ھزاروں روپئے کے بادام اور پستے خریدے جاتے ھیں۔ یہ بھی اللہ کی دین ھے ۔ ضرورت اسبات کی ھے کہ جو دھاندلیاں ھو رھی ھیں انکو دور کیا جائے ۔ آپ برا نہ مانیں تو کہونگا آپ اس نوبت پر آچکے ھیں کہ کھادی پہنکر شہر کی سڑکوں پر نہیں نکل سکینگے ۔ آپکو چاھئے کہ اپنی اصلاح کریں ورنہ عوام آپکی اصلاح کردینگے ۔ آپ دیکھ رھے ھیں کہ وہ وقت کس تیزی سے آرھا ھے جب ایک انقلاب رونما ھوگا ۔ میں چاھونگا کہ ان چیزوں کی اصلاح ھو اور ایک اچھا معاشرہ تشکیل دیا جائے ۔ ھم دیکھتے ھیں کہ وہ (منسٹرس) مسکراتے ھیں ۔ ھنستے ھیں ۔ منڈی ھلاتے ھیں ۔ بجٹ ھمارے سامنے ایک سالانہ عرس یا جاترا کی طرح آتا ھے اور ختم ھوجاتا ھے۔ منسٹرس بھی اسکو بھلادیتے ھیں اور جوکچھ انہیں کرنا ھے کرتے رھتے ھیں ۔ ایسا معلوم ھو رھا ھے کہ ھمارا کام ادھر بولنا ھے اور ادھر سننا ۔ میں ایک مقولہ کے آخری الفاظ جو تلگو میں ھیں کہونگا ۔ پہلے الفاظ تو کیا کہوں "........ یم اپا" ۔

جناب انصاری صاحب سے میں نے اڈوائزری کمیٹی میں کہا تھا ۔ یہ ھماری بد بختی ھے کہ مسلم اوقاف کا یہاں ذکر ھی نہیں آتا ۔ اسکے لئے کوئی ایک آدھ گھنٹہ کا وقت نکالیں تو مسلم اوقاف کا مسئلہ ھمارے سامنے آئیگا ۔ میں اس تعلق سے صرف اتنا ھی کہونگا کہ وھاں حالات کی اصلاح نہیں ھورھی ھے ۔ خود ایروڈروم کی مسجد کا مسئلہ ھے ۔ اگر اس مسجد کو ختم کردیا جائے تو اس سے کسی کو کیا سکون ملسکتا ھے ۔ مجھے بتلایا جائے ۔ وہ نقشہ میں موجود ھے لیکن پھر بھی اسکو ھٹانے اور ختم کرنے کی بات ھو رھی ھے ۔ آج ھی میرے پاس لوگ آئے تھے انہوں نے بتایا کہ وہ دوسری جگہ دینگے وھاں جاکر مسجد بنالیں ۔ آپ کیوں نہیں جاتے دوسری جگہ ۔ ایسی باتیں کیوں کیجاتی ھیں جس سے کسی کی دلشکنی اور تکلیف ھو ۔ میں بڑا مشکور ھوں کہ آپ نے بڑے صبر و تحمل سے میرے خیالات کو سنا ۔

Demand No. XXXIV—Agriculture.
Demand No. XXXIX—Forests.
Demand No. XXXIII—Co-operation.
Demand No. XXXVIII—Fisheries.
Demand No. XXXVI—Animal Husbandry.
Demand No. XXXVII—Dairy Development

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసుల్‌రెడ్డి:—అధ్యక్షా, ఈ నాడు ఆంధ్ర ప్రదేశ్‌లో కాటన్,
1-10 టుబాకో నిలవలు పెరిగిపోయినాయనే విషయం చొక్కారావుగారు అంగీకరించారు. చొక్కారావుగారు చొక్కాపైకిలాగి గోదాంలోకి దిగి కుస్తీపడితే కాని ఈ నిలవలు బయటికిపోవు. రైతులు నష్టపోతున్నారు. మార్కెటింగు మంత్రిగారు మహేంద్రనాద్‌గారు చొక్కారావుగారికి చేదోడుగా ఉంటూ మహేంద్ర ఆయుధం ఉపయోగిస్తేకాని ఈ నిలవలు బయటకు వెళ్లిపోవు. ఎలాగ సాధిస్తారో సమాధానం చెప్పాలని కోరుతున్నాను తరువాత అగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీస్ ఏర్పాటుచేశారు. ఆ అగ్రికల్చరల్ మార్కెటింగు కమిటీలలో కొంతమంది అధికారులను వేసి వారికి వోటింగు హక్కులు ఇచ్చారు ఉదాహరణకు చొక్కారావుగారి శాఖకు సంబంధించి చెబుతాను చొక్కారావుగారి శాఖకు సంబంధించి ఒక డిమానిస్ట్రేటరు 26 న అగ్రికల్చురల్ మార్కెటింగు కమిటి బడ్జటు మీటింగులో ఒక వర్గంవారు ఓడించడానికి ప్రయత్నంచేశారు. 25 న డిప్యూటి డైరెక్టరు దగ్గరకు పోయి లీవ్‌వేకెన్సీలో 26 న జాయినింగు రిపోర్టు బి. డి. ఒ. కు ఇచ్చారు వెంటనే అగ్రికల్చురల్ మార్కెటింగు కమిటి మీటింగుకు పోయి చేతులెత్తి బడ్జటు మీటింగులో వోట్‌డౌన్ చేశారు. ఒక అధికారిగా ఉండి రాజకీయాలలో పాల్గొని ఇలాగ వోట్‌డౌన్ చేస్తే ఇక ప్రజాస్వామ్యం ఎక్కడ ఉందని అడుగుతున్నాను. అధికారి ఇలాగ మంత్రులనుకూడా లెక్కచేయకుండా ఉంటె ఈ మార్కెటింగు కమిటీలు ఎలాగ నడుస్తాయి. ఒక ఇంచికూడా మూవ్ కానివ్వకుండా బడ్జటును వోట్‌డౌన్ చేశారు ఇలాగ చేతులెత్తేవారిపయిన ప్రభుత్వం ఏమి చర్య తీసుకుంటారని అడుగుతున్నాను. తరువాత వరలక్ష్మి విత్తనాలు మేల్ అండ్ ఫిమేల్ సీడ్స్ ఇచ్చారు. వాటికి జర్మినేషన్‌వచ్చిందా అనిఅడుగుతున్నాను. గుంటూరు డిప్యూటి డైరెక్టరేట్ నుంచి సప్లయిచేసిన ఈ వరలక్ష్మి మేల్ అండ్ ఫీమేల్ సీడ్స్‌కు జర్మినేషను రాలేదు. లోకల్ టెస్టు చేయకుండా రైతులకు ఎందుకు సరఫరా చేసినట్టు? హైబ్రిడ్ బాజార్‌కు జర్మినేషనువచ్చిందా అని అడుగుతున్నాను. సజ్జ అసలు మొలవడంలేదు. 25 శాతం కూడా జర్మినేషను ఉండడంలేదు. అటువంటివి మీరు సప్లయిచేస్తున్నారు. లోకల్ జర్మినేషను టెస్టు చేస్తే తెలుస్తుంది. తరువాత ఎరువులు సొసైటిస్‌దగ్గర ఎక్కువగా ఉన్నాయి. డి-కంట్రోలుచేసినప్పటికి ధరలు పెరగకుండా ఉండడంలేదు. రైతులు తెచ్చుకోవడం లేదు 3-15 కూడా వెళ్ళకుండా ఉంది. రెండు రూపాయల వడ్డికి డబ్బుతెచ్చి అడ్వాన్సు చేస్తె అవి వెళ్ళడంలేదు. సొసైటీలు నష్టంగా ఉన్నాయి. రైతులు తీసుకోకపోతే ఇంకొక రైతులకు ట్రాన్సుఫరుకూడా చేయడంలేదు. వేరె వారికి ట్రాన్సుఫరుచేయాలి. తరువాత అనేక తాలూకాలలో సమితులలో కార్డులు పంచలేదు. నెల్లూరు జిల్లాలో సహం సమితులలో ఈ కార్డులు పంచలేదు

తరువాత ఫిషరిస్‌కు సంబంధించి కేరళలో వారి ఏరియాలో రొయ్యలు చేపలు పూర్తిగా పట్టుకున్నారు. మన రాష్ట్రంలో నెల్లూరు జిల్లాలో గూడూరు సూళ్లూరుపేట తాలూకాలలో పులికాట్ లేక్ ఏరియాలో ప్రాన్ కుప్పలుకుప్పలుగా

పడి ఉంది. మునుస్వామిగారి బడ్జటు చాలా ఘోరంగాఉంది ఆహారం సరఫరాచేసే ఇటువంటి డిపార్టుమెంటును నిర్లక్ష్యం చేస్తున్నారు. సుమారు 600 మైళ్ళ ఏరియాలో ఉన్న చేపలను రొయ్యలను బయటకు తెచ్చే శక్తికూడా మనకు ఉండడంలేదు. జాయింటు వెంచరు ప్రాజెక్టుగా ప్రయత్నంచేశారు. మద్రాసు ఆంధ్ర ప్రదేశ్ కలిసి పులికాట్ లేక్ ఏరియా పరిశీలించి అభివృద్ధి చేయాలని అక్కడ దొరికే ప్రాన్, ఫిష్‌ను విదేశాలకు కూడా ఎగుమతి చేసెవీలుందని ప్రయత్నంచేశారు. కాని అది కూడా విఫలం అయింది. మన ప్రభుత్వం సమాధానం చెప్పలేని స్థితిలోవుంది. ఈ విషయం మునుస్వామిగారు పరిశీలించాలని కోరుతున్నాను. తరువాత నెల్లూరు జిల్లా దుగరాజపట్టణం సమీపంలో వాడపాలెంలో ఒక లైట్‌హావున్ ఉంది. అది ఫిషింగ్ హార్బరుగా అభివృద్ధిచేయాలి. తరువాత నైలాన్ దారము, తెప్పలు ఫిషర్‌మన్‌కు సబ్సిడి రూపంలో సప్లయిచేయాలి, సబ్‌సిడి ఇస్తున్నారు కాని ఇప్పుడు తగ్గించారు. అది తగ్గించరాదని కోరుతున్నాను ఫిషర్‌మన్‌కు షెడ్యూల్డ్ కులాలవారికి షెడ్యూల్డ్ తెగలవారికి ఎలాంటి బెనిఫిట్స్ ఇస్తున్నారో స్కాలర్‌షిప్స్‌గాని ఉద్యోగావకాశాలుకాని ఆ సౌకర్యాలన్ని ఫిషర్‌మన్‌కుకూడ ఇవ్వాలి. అవసరమైతె కేంద్రప్రభుత్వంతో ఉత్తరప్రత్యుత్తరాలు జరిపి అవసరమయితె అమెండుమెంటు తెచ్చి ఆ సౌకర్యాలు ఫిషర్‌మన్‌కు కల్పించాలని కోరుతున్నాను. ఒక్కొక్క ఫిషర్‌మన్ విలేజిలో ఒక సింగిల్ టీచర్ స్కూలుకూడా లేదు. వారి గ్రామాలకు స్కూల్సు లేవు కరంటులేదు. రోడ్సులేవు. సముద్ర ప్రాంతంలో దూరంగ వారిగ్రామాలు ఉంటాయి. బకింగ్‌హాం కెనాలుకు బె ఆఫ్ బెంగాలుకు మధ్య ఈ ఫిషర్‌మన్ గ్రామాలు ఎక్కువగా ఉన్నాయి ఆ గ్రామాలకు సౌకర్యం కల్పించడానికి రోడ్సు ఎడ్యుకేషను ఎలక్ట్రిసిటి శాఖలు అన్ని కలసి ప్రయత్నం చేస్తే ఉపయోగంగా ఉంటుంది. మెరైన్ ఫిషర్‌మన్‌కంటె ఇన్‌లాండు ఫిషర్‌మన్‌కుకూడా మనం సహాయంచేయాలి. తరువాత ఫిషర్‌మన్ నర్సరిస్ చాలా దూరంలో ఉన్నాయి. ఒక ప్రాంతంనుంచి మరొక ప్రాంతానికి ఫిష్‌సీడ్సు తీసుకుని పోవాలంటె దారిలో అవి చనిపోతున్నాయి నర్సరిస్ ఎక్కువగా ఏర్పాటుచేయాలి. కట్లా ఫిష్‌కూడా అంత బ్రీడ్ కాక పోయినా దానికి ఎక్కువ ప్రాముఖ్యం ఇవ్వాలి. అందులో ఎక్కువ ఫాట్ కంటెంటు ఉంది. తరువాత ఈ ఫిషర్‌మన్ కో—ఆపరేటివ్స్ అంతా డిఫంక్ట్ అయినవిషయం మంత్రిగారికి తెలుసు. అవి ఎలాగ పునరుద్ధరించాలి ఏ విధంగా సహాయం చేయాలనే విషయం ఆలోచించాలి. ఫిషర్‌మన్‌కానివారి చేతిలో ఇవి పెడితె ఎక్స్‌ప్లాయిట్ చేస్తున్నారు అది చెక్ చేయాలి.

తరువాత కో—ఆపరేషన్ కు సంబంధించి గూడూరులో వాషర్‌మన్ కో ఆపరేటివ్ సొసైటి ఉంది. దానికి స్టేట్‌బాంకువారు లోను ఇస్తామన్నారు. సరీన్‌గారు అంగట్లో అప్పుతెప్పించి వారికి వస్తువులు పరికరాలు సరపరా చేశారు. తరువాత స్టేట్‌బాంకు హెడ్ ఆఫీసువారు లోను ఇచ్చే వీలులేదన్నారు అంగట్లోంచి అప్పు తీసుకొని పరికరాలు సప్లయిచేసారు సరీన్‌గారు ఇప్పుడు స్టేట్‌బాంకువారు లోను ఇవ్వమంటె ఆ అప్పు

వాషర్‌మన్ కో-ఆపరేటివ్ సొసైటీనుంచి రాబట్టుకోమంటున్నారు. నెల్లూరు జిల్లా తిక్కవరంలో టెనెంటు కో-ఆపరేటివ్ సొసైటి ఉంది. సుమారు 600 ఎకరాల ప్రభుత్వం భూమి ఉంది. ఆ సొసైటికి డబ్బులేదు. ఏ బ్యాంకుకాని సొసైటిగాని డబ్బు ఇవ్వడంలేదు. ప్రభుత్వంఏమి చేయాలో ఆలోచించాలి.

తరువాత ఫారెస్టుకు సంబంధించిన భూములు చెట్లు చేమలు లేకుండా ఉన్నాయి. రిజర్వు ఫారెస్టు ఏరియాగా ఉంది. 30 సంవత్సరాలనుంచి సాగుచేసుకుంటున్న భూములు నెల్లూరు వెంకటగిరి గూడూరు తాలూకాలలో ఉన్నాయి ఫారెస్టువారు డి-రిజర్వు చేయము అని కాబినెట్ డిసిషను అంటున్నారు. ఏది కాబినెట్ డిసిషను అని అడుగుతున్నాను. 30 సంవత్సరాల నుంచి సాగుచేస్తున్నవారిని బయటకు గెంటించి యుకిలిప్టస్ చెట్లు వేస్తున్నామంటున్నారు. ఎక్కడయినా యూకిలిప్టస్ చెట్లు బ్రతికాయా అది ఒక పబ్లిసిటీకోసం చేస్తున్నారుతప్పితె మరొక విధంగాకాదు. 30 సంవత్సరాల నుంచి సాగుచేస్తున్నవారిని బయటకు గెంటకుండా వారికి ఆ పోరంబోకు భూములు అనాదీనంగా మార్చి వారికి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నాను తరువాత అనిమల్ హస్‌బెండరికి సంబంధించి కి విలేజి సెంటర్సుకు కోస్టల్ డెవలప్ బోర్డునుంచి సిక్స్ పాయింటు ఫార్ములా వలన కేంద్ర ప్రభుత్వం డబ్బు ఇస్తె అవి అమలు చేయడంలేదు రెండు రోజులలో ఉత్తర్వులు ఇవ్వాలని కోరుతున్నాను. 65 వేలు కి విలేజి సెంటర్సు పయిన ఖర్చు చేయాలంటె ఇప్పటికిఒక రూపాయి కూడా ఖర్చు చేయలేదు. ప్లానింగు కమిషను నుంచి క్లియరెన్సు వచ్చి రెండు మాసములయింది. తరువాత మిల్క్ చిల్లింగు సెంటర్సు గూడూరులో ఏర్పాటుచేయాలి. ఇంటెన్‌సివ్ కాటిల్ డెవలప్‌మెంటు ప్రోగ్రాము నెల్లూరు జిల్లాలో పెట్టాలి. డైరికి పౌల్ట్రికి కో-ఆపరేటివ్ బాంక్సు నుంచి లోన్సు ఇప్పించాలి. ప్రభుత్వం ముందుకువచ్చి లోన్సు ఇప్పించాలి.లోన్సు సులువుగా వచ్చె మార్గం చూడాలి. తరువాత నెల్లూరు జిల్లాలో మంచి షీప్ ఉంది. అది అభివృద్ధి చేయాలంటె చిట్టెట్లో సుమారు 1500 ఎకరాల ప్రభుత్వ భూమి ఉంది. అక్కడ షీప్ ఫారం పెట్టాలి.

తరువాత అగ్రికల్చరల్ యూనివర్శిటి విషయంలో ఎట్టి పరిస్థితులలోనూ రిటయిరు అయిన వారిని వేయము అని ముఖ్యమంత్రిగారు అన్నారు కాని రిటయి అయిన విటల్‌రావు గారిని ఎందుకని అపాయింటుచేశారు? క్రింది వారికి ప్రమోషను ఇవ్వకుండా విటల్‌రావు గారిని ఎందుకని రి-అపాయింట్‌చేశారు? క్రింద వారికి ఎవరికి ప్రమోషను ఇవ్వడానికి లేదా? కొత్తవారికి ఉద్యోగాలు ఇవ్వడానికిలేదా? రిటైర్ అయిపటువంటి వ్యక్తి, 2 సంవత్సరాల క్రితం రిటైర్ అయినటువంటి వ్యక్తి 57 సంవత్సరాల వయస్సు ఉన్నటువంటి వ్యక్తికి 60 సంవత్సరాల వరకు ఉద్యోగం ఇచ్చారు. అంటె 3 సంవత్సరాలు రీఅపాయింటుమెంటు ఇచ్చారు ఇది సిగ్గు చేటైన విషయమని అంటున్నాను. కాదంటారా అని నేను అడుగుతున్నాను. ఇది సమాధానం

చెప్పలేనటువంటి పరిస్థితి అంటున్నాను. ముఖ్యమంత్రిగారు కేవలం మాటలు చెప్పి మభ్యపరుస్తున్నారే కాని వారికి కావలసినవారినంతా తెచ్చి ఈ విధంగా వేసుకొంటున్నారని నేను ఆరోపణ చేస్తున్నాను. పిగ్గరి యూనిట్సును ఎంతోమంది పెంచుతున్నారు. దీనికి మార్కెటు ఉండడంలేదు. ఈ మార్కెట్ విషయం ఆలోచించిన పాపానపోలేదు విజయవాడలో బీకన్ ఫ్యాక్టరీ ఉంటే నెల్లూరు నుంచి పందులను లారీలలో తీసుకొని వచ్చి ఇక్కడ ఇవ్వాలని అంటే చాలా ఖర్చు అవుతున్నది. కాబట్టి ఈ మార్కెటింగు ఫెసిలిటీసు కల్పించాలి. లేకపోతే 6,8 మాసాలు అయిన తరువాత ఈ పందులు అంతకన్నా పెద్దవి కావు. వెయిట్ పెరగవు. అట్లాగే నిలచిపోతుంది. ఎవరైతే వాటిని సాకుతూ ఉంటారో వారు తిండి పెట్టవలసిందే. కాని వెయిట్ పెరగవు. కాబట్టి ఆ ఆసామి నష్టపోతున్నాడు మార్కెట్ లేనందువల్ల. దీని విషయం కూడా ఆలోచించాలి ఆంధ్ర ప్రదేశ్‌లో స్వచ్ఛమైన ముర్రా ఆవులు కావాలని అంటే మీరు ఇప్పించ గలుగుతున్నారా? నేను డైరక్టరేటుకు వెళ్ళి ఒక ఉద్యోగిని స్వచ్ఛమైన ముర్రా ఆవులు మా ప్రాంతం వాళ్ళు కావాలని అంటున్నారు. ఎక్కడ దొరుకుతాయని అడిగాను మేము సరఫరా చేయలేము. మేము మీకు ఇప్పించలేము. మీరు ఆరే మిల్కు కాలని బొంబేకి వ్రాసుకోండి. వారు ఇస్తే తీసుకోండని అన్నారు. వారికి వ్రాస్తే జవాబుకూడా లేదు. ముర్రా ఆవులను ఖరీదుకు మీరు ఇప్పించ గలుగుతారా? మీరు ఇప్పించివనాడే మనం రైతులకు న్యాయం చేసినటువంటివారం అవుతామని నేను మనవిచేస్తున్నాను. కేవలం మీరు వ్రాసుకోండని అంటే—ఏ రైతు వ్రాసినా జవాబురాదు. ఎం. ఎల్. ఎ. వ్రాసినా జవాబురాలేదు. ఫీడ్ మిక్సింగు ప్లాంట్సు కాని హైడ్ ఫ్లెయింగు సెంటర్సు కాని ఎక్కువగా పెట్టవలసిన అవసరం ఉంది. ఇక డెయిరీ కార్పొరేషనువారు హెహాల్‌సేల్‌వ నెయ్యి కిలో 20 రు లు అమ్ముతూ రిటెయిల్ ధర 18 రు. లుకు అమ్ముతున్నారు ఇక కోఆపరేషనుకు సంబంధించి ఎలక్షన్సు జరగాలి. ఏపెక్సు బ్యాంక్సుకుకాని జిల్లా స్థాయిలో ఉన్నటువంటి బ్యాంక్సుకుకాని ఎలక్షన్సు జరగాలి. జరుగకుండా ఉండడానికి వీలు లేదు. అది ప్రజాస్వామ్యానికి విరుద్ధంగా ఉంటుంది. ఎల్లకాలం పెర్సన్ ఇన్‌చార్జిని వేసుకొని చేయడానికి వీలులేదు. కేవలం ముఖ్యమంత్రిగారు బంధుప్రీతితోను లేకపోతే స్నేహితులను అందలాలు ఎక్కించాలనే ఉద్దేశంతోనే వీరిని కంటిన్యూ చేసుకుంటూ పోవాలని అంటే వీలు అయ్యే పని కాదు ఈ నెలలో బడ్జెటు అయిన తరువాత 29, 31—2 రోజులు మిగిలి ఉంటాయి. అప్పుడు మీరు అమెండుమెంటు తీసుకొని రండి. ప్రతి పక్షాలవారము కూడా ఆమోదించడానికి సిద్ధంగా ఉన్నాము. ఎన్నికలు జరిపించకపోతే ఘోరమైన విషయమని మనవిచేస్తున్నాం. ఇది నిరంకుశత్వానికి నాందీప్రస్తావన చేసినటువంటి వ్యక్తులుగా తయారవుతారని మనవిచేస్తూ సెలవు తీసుకొంటున్నాను

శ్రీ జి. సూర్యనారాయణ:— అధ్యక్షా, ఈనాడు ప్రవేశపెట్టిన డిమాండులను బలపరుస్తూ కొన్ని విషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. మన రాష్ట్రంలో

ఫారెస్టు ఉన్నది. ఖాళీగా ఉన్నటువంటి భూములు ఉపయోగం లేకుండా పోతున్నది. ప్రభుత్వానికి ఆదాయం రాకుండా పోతున్నది. ప్రజలకు ఉపయోగమూ లేదు. నా నియోజకవర్గంలో కొంత ఫారెస్టు ఏరియా ఉంది. విజయనగరంలో 400 ఎకరాల భూమి ఉంది. బొబ్బిలి తాలూకాలో సికార్ గంజి అని 800 ఎకరాల భూమి ఉంది ఆ ఖాళీ భూమిలో ప్లాన్‌టేషను వేసారు. అది నిష్ప్రయోజనం అయింది. అది ఖాళీగా ఉంది. రెవిన్యూ వారిని అడిగితే అది ఫారెస్టు ఏరియాలో ఉందని అంటారు. అది ఎందుకూ ఉపయోగించడంలేదు. అది వ్యవసాయ కూలీలకు సేద్యం కొరకు ఇస్తే ప్రభుత్వానికి ఆదాయం కూడా వస్తుంది. కాబట్టి ఆ విధంగా చేయాలని ప్రభుత్వానికి మనవిచేస్తున్నాము. తరువాత పశుసంరక్షణ గురించి ఒక రెండు విషయాలు చెప్పాలి. పాల సొసైటీలు ఇచ్చాము. అవి అన్ని ప్రాంతాలలో జరుగుతున్నాయి. ఇది మంచి స్కీము. కాని పాడి కేంద్రములో కొన్ని అవకతవకలు జరుగుతున్నాయి. పాల కేంద్రందాకా బాగానే వస్తున్నాయి. అవి ఇళ్ల దగ్గర ఇచ్చేప్పటికి నీళ్ల క్రింద ఉంటున్నాయి పాలు పరిశుభ్రంగా ఉండాలి. పాల కేంద్రాలలో ఈ కోఆపరేటివ్ సొసైటీ బేసిస్‌పైన ఇవ్వాలని అంటున్నారు. అందరూ అలాగ ఇ లేరు ఈనాడు వ్యవసాయ కూలీలుగా ఉన్నటువంటి హరిజనులకు ఆధారమేమీలేదు. వారికి 1, 2 గేదెలు తక్కువ ఖరీదులో ఇస్తే వారు జీవించడానికి వీలుంటుంది. వారు సొసైటీలు ఏర్పాటు చేసుకోలేరు. వారు షేరు ధనం కట్టలేరు. ఇప్పుడు సామాన్య రైతులకు ఇచ్చినట్లుగా సబ్సిడీమీద ఒక సంవత్సరం. 2 సంవత్సరాలలో ఆ పాలమీద తీర్చు కొనడానికి వారికి సప్లయి చేయాలని మనవిచేస్తున్నాను. మన దేశం వ్యవసాయక దేశం. రైతులు బాగా పండిస్తే ఆహారధాన్యాలు బాగా సరఫరా అవుతాయి. మెట్ట ప్రాంతాలలో బోరింగు వెల్సు ఏర్పాటు చేసుకొనడానికి వీలు కల్పించాలి. ఒక 30 ఎకరాలు ఉన్నచోట ఒక యూనిట్‌గా పెట్టి పెద్ద బోరింగు వెల్ పెట్టి రైతులకు సదుపాయం చేస్తే బాగుంటుంది. 1955 లో నేను ఈ అభిప్రాయాన్ని సంజీవరెడ్డిగారికి చెబితే ఇది చక్కటి అభిప్రాయమన్నారు. చిత్తూరు జిల్లాలో కూడా అలాగే ఉందన్నారు కాబట్టి 30 ఎకరాలు కలిపి ఒక యూనిటుగా పెట్టి ఒక బోరింగు వెల్ ఏర్పాటు చేయాలని మనవిచేస్తున్నాము. ఉమ్మడిగా రైతాంగాన్ని చేకూర్చి పెద్ద ఎత్తున వెల్సు త్రవ్వితే అక్కడ సాగు కావడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి అలాగ చేయాలని మనవిచేస్తూ ఈ అవకాశం ఇచ్చినందుకు తమకు కృతజ్ఞతలు తెలుపుతూ సెలవు తీసుకొంటున్నాము.

1-30 శ్రీ కె. రామచంద్రరావు:— అధ్యక్షా, ముఖ్యంగా మనదేశం వ్యవసాయం ప్రధాన వృత్తిగా గల దేశం. మన జనాభాలో నూటికి 80 మంది వ్యవసాయం మీద బ్రతికే వారు. రైతులకు టెక్నికల్ అడ్వయిజు ఎగ్రికల్చర్ డిపార్టుమెంటు నుండి కావలసినంత దొరకటం లేదు. ఈ ఫర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్ ఎగ్రికల్చర్‌కు పెట్టిన తర్వాత బ్లాకు లెవెల్‌లో ఇ. ఒ. గారు జిల్లా లెవెల్‌లో డి. ఎ. ఎ. గారు ఈ ఫర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్‌లో కేవలం ఈ డిస్ట్రిబ్యూషన్‌తోనే సతమతమవుతున్నారు. వారు ఇంకే

కార్యక్రమం చేయలేకుండా ఉన్నారు. బ్లాక్‌లలో ఈ ఫర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్ పూర్తి అధికారం ఇ. ఒ. గారికి ఇచ్చిన తర్వాత ఆ సీజన్‌లో రైతులు వారి చుట్టు ముట్టుగా ఇకవారికి వేరే విషయాలు ఆలోచించే పరిస్థితి లేకుండా ఉంది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ ఫర్టిలైజర్ డిస్ట్రిబ్యూషన్‌కు వేరే అదనంగా స్టాఫ్ ఇవ్వటమో లేక, ఆ ఇ. ఒ. గారికి తోడు, ఇంకొక ఇ. ఒ. గారిని ఎపాయింట్‌చేసి వారిద్వారా రైతులకు టెక్నికల్ అడ్వయిజు ఇప్పించటం. సస్య రక్షణ కార్యక్రమాలలో పాల్గొనే టట్లు చేయడం చేయాలని కోరుతున్నాను. రైతులకు సలహాలు ఇవ్వడానికి, పంటలకు రోగాలు వస్తే వాటిని చూడటానికి ప్రొడక్షన్ ఒరియంటెడ్ కార్యాక్రమాలు చూడడానికి ప్లాంట్ ప్రొటక్షన్ కార్యక్రమాలు చూడటానికి ఇంకొక ఇ. ఒ. ను ఎపాయింట్ చేసి రైతులకు టెక్నికల్ అడ్వయిజు దొరికేటట్లు చేయటం ఎంతైనా అవసరము. పంటల కాలంలో, వర్షాకాలంలో ఫర్టిలైజర్స్ ఇబ్బంది ఉన్నది. మన ముఖ్యమంత్రి గారి కృషి వల్ల వ్యవసాయ మంత్రిగారి కృషివల్ల రెండవ పంట కాలంలో ఫర్టిలైజర్స్ పరిస్థితి కొంత ఇంప్రూవ్ కావటం జరుగుతున్నది. దీనికి వారు ఎంతైనా అభినందనీయులు. వచ్చే పంట కాలానికి మందుల సరఫరా సక్రమంగా సరైన పద్ధతిలో దొరికేటట్లు చూడాలి. మన డిపార్ట్‌మెంట్ నుండి తీసుకుపోయిన సీడ్స్ మొలవటం లేదు. రైతులకు ఆ విత్తనాలు ఇచ్చేముందు జర్మినేషన్ సరిగా ఉన్నదా లేదా అన్నది ధృవపరచు కొని సరైనసీడ్స్ ఇవ్వటము ఎంతైనా అవసరము. కొన్నికొన్ని సందర్భాలలో ఫర్టిలైజర్స్ తో సీడ్స్ లింక్‌చేసి, సీడ్స్ తీసుకుంటే తప్ప ఫర్టిలైజర్స్ ఇవ్వము అని నిబంధన పెడు తున్నారు. అది సరైనది కాదు. సీడ్స్ అవసరం ఉన్నవారికి సీడ్స్ యివ్వటము, ఫర్టిలైజర్స్ అవసరం ఉన్నవారికి ఫర్టిలైజర్స్ ఇవ్వటము ఉండాలిగాని, ఫర్టిలైజర్స్ తో సీడ్స్ కంపల్సరీ చేసి సీడ్స్ తీసుకొంటేతప్ప ఫర్టిలైజర్స్ ఇవ్వము అని చెప్పటం సరైనదికాదు. పెస్టిసైడ్స్ ఎగ్రికల్చర్ గోడవున్స్‌లో ఉండటం లేదు. మార్కెట్‌లో దొరకటం లేదు. పెస్టిసైడ్స్ విరివిగా దొరికేటట్లు ఏర్పాటుచేయాలి. డెయిరీ డెవలప్‌మెంట్ విషయంలో మెదక్ లో కూలింగ్ సెంటరు ఉంది. పాల ఉత్పత్తి చాలా పెరిగింది. కాబట్టి అక్కడ చిల్లింగ్ సెంటర్ యొక్క అవసరం ఎంతైనాఉంది. అది డెయిరీ డెవలప్‌మెంట్ చైర్‌మన్‌గారు అక్కడకు వచ్చినపుడు వారి దృష్టికి తేవటం జరిగింది. వారు ఇస్తామని హామీ ఇవ్వటం జరిగింది. అక్కడ చిల్లింగ్ సెంటర్ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉందని తమ దృష్టికి తెస్తున్నాను. ఫిషరీస్‌కు సంబంధించి మా మెదక్‌లో సీడ్ డెవలప్‌మెంట్ సెంటర్ ఉంది. దానిని మన ముఖ్య మంత్రిగారు సందర్శించటం జరిగింది. దాని డెవలప్‌మెంట్ కొరకు ఫండ్స్ ఇస్తామని. దానిని సిక్స్‌పాయింట్ ఫార్ములా ప్రోగ్రామ్స్‌లో ఇన్‌క్లూడ్ చేస్తామని చెప్పటం జరిగింది. మంత్రిగారికి గంగ పుత్ర సంఘంవారు దీనిని గురించి విజ్ఞప్తి చేసుకోవటం జరిగింది. అక్కడ సీడ్ డెవలప్‌మెంట్ కొరకు తోడ్ప డాలని కోరుతున్నాను. తాలూకా లెవెల్‌లో సూపర్ బజార్స్ ఏర్పాటు చేయటం ఎంతైనా అవసరమని మనవి చేస్తున్నాను. 25 వేల జనాభా లేనిచోట్ల సూపర్ బజార్

పెట్టము అనే ఉద్దేశ్యముతో తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో 25 వేల జనాభా లేదు కాబట్టి, మా మెదక్ తాలూకా, జోగిపేట తాలూకా హెడ్ క్వార్టర్స్‌ను సూపర్ బజార్సు పెట్టటానికి ఇన్‌క్లూడ్ చేయటం జరగలేదు. తాలూకా కేంద్రానికి పరిసర ప్రాంతాలలో కూడ గ్రామాలు ఉంటాయి కాబట్టి జనాభాను దృష్టిలో పెట్టుకోకుండా, ప్రతి తాలూకా హెడ్ క్వార్టర్స్‌లోను సూపర్ బజారు పెట్టి అక్కడి ప్రజలకుచౌక ధరలకు వస్తువులు అందించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ముఖ్యంగా లోనింగ్ విషయంలో ఇండివిడ్యువల్ క్రెడిట్ లోన్ లిమిట్ పెంచవలసిన అవసరం ఎంతైనాఉంది. కోపరేటివ్స్‌లో క్రాప్ లోన్ ఎకరానికి 400 రు 500 రు పంటమీద ఇస్తామంటే, ఆ ఇచ్చిన అప్పు రైతులకు ఏమాత్రం సరి పోవటం లేదు రైతులకు ఆ అప్పు సరిపోక, ఇతర ఏజన్సీలనుండి అప్పు తీసుకు వచ్చిన తర్వాత, ముందు వీరికి ఇచ్చి, ఈ కోపరేటివ్స్‌కు చెల్లించని పరిస్థితులు ఎన్నో ఉన్నవి. కాబట్టి కోపరేటివ్స్ ద్వారా రైతులకు సరిపోయిన అప్పు ఇస్తే, ఆ రైతు ఇంకొకరి వద్దకు పోవలసిన అవసరం ఉండదు. కాబట్టి ఇండివిడ్యువల్ లోన్ లిమిట్ పెంచవలసిన అవసరం ఎంతైనా ఉన్నదని మనవి చేస్తున్నాను. ఇపుడు ఎల్. ఎం. బి. చాలావరకు ఫంక్షన్ చేయటం లేదు. వాటికి ఫండ్స్ ఇచ్చి, ఎల్. ఎం. బి. ని బాగా ఫంక్షన్ చేయించి, రైతులకు ట్రాక్టర్స్‌కు లోన్స్, మీడియమ్ టరమ్ లోన్స్ ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను.

శ్రీ డి. శంకరయ్య:— అధ్యక్షా, మన రాష్ట్రం ప్రధానంగా వ్యవసాయం మీద ఆధారపడిన రాష్ట్రం. మన రాష్ట్రంలో వ్యవసాయం మీద ఆధారపడి ఎక్కువ మంది జీవించవలసిన పరిస్థితి ఉంది. ప్రభుత్వం ఒక వైపు అధికాహారోత్పత్తి చేయాలని చెబుతున్నది. చాలా బాగుంది. కాని అందుకు కేటాయించిన నిధులు మాత్రం చాలా తక్కువ అని నేను అభిప్రాయపడుతున్నాను ఇది అధికోత్పత్తికి తోడ్పడే మార్గమా, అని ప్రశ్నిస్తున్నాను. ముఖ్యంగా అధికాహారోత్పత్తి కావాలంటే నీరు కావాలి. రైతులకు పరపతి కావాలి, విత్తనాలు కావాలి, ఎరువులు కావాలి? వీటన్నింటి కొరకు మీరు రైతులకు ఏ మాత్రం తోడ్పడుతున్నారని ప్రశ్నిస్తున్నాను ప్రకాశం జిల్లా వెనుకబడిన ప్రాంతం ఆ జిల్లాలో కనిగిరి, కందుకూరు, పొదిలి దర్శి తాలూకాలలో నీరు లేక ప్రజలు వలస పోయే పరిస్థితి వచ్చింది. అక్కడి ప్రజలు వ్యవసాయం చేసుకొనడానికి సుముఖంగా ఉన్నారు గాని నీరు లేని పరిస్థితి వల్ల వలస పోతున్నారు. కాబట్టి ఆ ప్రాంతాలకు నాగార్జున సాగర్ నుండి నీరు వచ్చేటట్లు చేయాలని కోరుతున్నాను. నా నియోజక వర్గంలో చిన్నచిన్న చెరువులు చాలా వున్నవి. తంగెళ్ల కొండపి గ్రామాలలో చెరువులలో 5, 6 అడుగులు మట్టి మేట వేసుకుపోయింది. వాటిని లోతు తీయించాలి. అక్కడి రైతులకు పరపతి సౌకర్యాలు కలుగజేయాలి. ఆ తాలూకాలో ఉన్న ఎల్. ఎం బి. బ్యాంక్ కొందరి జేబు సంస్థగా తయారైనది. కాబట్టి జాతీయం చేయబడిన బ్యాంకులద్వారా అక్కడి రైతాంగానికి పరపతి సౌకర్యం కలుగజేయాలి. ఆ బ్యాంకుకు

10 మైళ్ళ లోపు ఉన్నవారికే లోన్స్ ఇస్తామని అంటున్నారు. ఆ పైన ఉన్నవారికి ఇవ్వము అంటున్నారు. అటువంటి రిస్ట్రిక్షన్ లేకుండా రైతులందరికి ఇప్పించే ఏర్పాట్లు చేయాలని కోరుతున్నాను. ఎరువుల పరిస్థితి చాలా అధ్వాన్నంగా ఉంది. ఎరువులు సకాలంలో ఇవ్వరు. ఇచ్చిన ఎరువులు చాలవు. ఎరువుల పంపకం డిమాన్ స్ట్రేటర్స్‌కు వి. ఎల్. డబ్ల్యు. లకు అప్పగించారు. వారు ఎవరు తమకు డబ్బు ఇస్తే వారికే ముందు ఎరువులు ఇవ్వటము. కొన్ని కొన్ని సందర్భాలలో రైతులకు పైరువేసిన నెల రోజులు, 20 రోజుల తర్వాత కూడ ఇవ్వటం జరుగుతున్నది. ఇటువంటి అవకతవకలు జరుగకుండా చూడాలి. పెస్టిసైడ్స్ అసలు రైతులకు చిక్కటం లేదు. ఒక వేళ చిక్కినా, అధిక రేట్లతో కొనవలసి వస్తున్నది ప్రభుత్వం పెస్టిసైడ్స్ కూడా సక్రమంగా అమ్మించే ఏర్పాట్లుచేయాలని కోరుతున్నాను. వ్యవసాయ పరికరాల విషయం. రేట్స్ అన్నీ విపరీతంగా పెరిగిపోయినాయి 1-40 ఇనుపసామానులు మొదలుకొని అన్నీ సకాలములో తక్కువ రేటుకు అందించే ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను. పొగాకుకు గిట్టుబాటు ధర. రైతాంగం తరపున మంత్రిగారు తదితర పెద్దలు పాల్గొన్నారు. గ్రేడెడ్ లీఫ్ రు. 1125 ఉండాలని కచ్చాగ్రేడ్ రు.850 ఉండాలని నిర్ణయం జరిగింది. ఇప్పుడు కూడ అమలు జరపని పరిస్థితి యున్నది. కొన్ని ఏరియాలలో యిరిగేటెడ్ లీఫ్ వాన్ ఏరియా లీఫ్ అని కొనని పరిస్థితియున్నది. అలాంటి పద్ధతిలో లేకుండా మంత్రిగారు యికనైనా దాని మీద చర్య తీసుకొని సక్రమంగా అమలు జరిపే పద్ధతి ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

సహకార వ్యవహారం. చాల గ్రామాలలో మల్టి పర్పస్ సొసైటీలు ఉన్నాయి. కాని ఫంక్షనింగ్‌లో లేవు. వారు ఫంక్షన్ చేయరు. వేరే చేసే వారికి యివ్వరు. రెండు సంవత్సరాల ఫంక్షన్ చేయని సొసైటీస్‌ను రద్దు చేసి వేరే యిచ్చే ఏర్పాటు చేస్తే బాగా ఉంటుందని సూచిస్తున్నాను. యానిమల్‌హజిబెండరి. హాస్పిటల్స్‌కు పోతె డాక్టర్స్ ఉండరు. ఏమయ్యా అంటే మందులు లేకపోతే మేము ఎందుకు అంటారు. ఒక వేళ మందులు వచ్చినా సరే రైతాంగం పోతే మాకు ఏమి యిస్తారు అంటారు. పెరిగిపోయిన రేట్స్ దృష్ట్యా ఒక్కొక్క ఎద్దు గాని కోడెదూడ గాని కావాలంటే రెండు వేలు, మూడు వేల రూపాయలు పెట్టినా గాని రాని పరిస్థితి. అక్కడ మందులు లేనందువల్ల యివి జబ్బువచ్చినప్పుడు చచ్చిపోయే పరిస్థితిగా యున్నది. ఇకనైనా సరే మందులు సక్రమంగా వచ్చే ఏర్పాటు చేసి పాడి పరిశ్రమను అభివృద్ధి చేయవలసిన అవసరం యున్నదని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. నా కాన్‌స్టిట్యుయన్సిలో మాలపాడు అనే గ్రామంలో ఫారెస్టు యున్నది. అక్కడ చెట్లు ఉండవు. చిన్న చిన్న గుట్టలు ఉంటాయి. ఎప్పటి నుంచో ఆందోళన చేస్తున్నాము. చాలమంది రైతాంగం అరెస్టు అయిపోయిన వారుఉన్నారు. దానిని డిఫారెస్టు చేసి వారికి యిచ్చినట్లయితే ఉపయోగకరంగా ఉంటుదని విజ్ఞప్తి చేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సి. వి. కె. రావు: అధ్యక్షా, ఈ రోజు మనం తీసుకొన్న డిమాండ్స్ చాల ముఖ్యమైనవి. కోఆపరేషన్, యానిమల్ హజ్‌బెండరి, డెయిరి డెవలప్‌మెంట్, ఫిషరీస్, ఫారెస్ట్, యివి చాల ప్రధానమైనవి. వీటిపైన ప్రతి సభ్యుదు పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వానికి సభ్యుల యొక్క అనుభవాల నుండి కొన్ని పాఠాలు వివరించాలి. గాని అంతగా టైము సరిపోనటువంటి పరిస్థితి యున్నది. కన్‌సల్‌టేటివ్ సంఘాలు ఉన్న చోట్ల యిక్కడ జరిగిన చర్చలను ఆధారం చేసుకొని దానిలో సూచించిన సూచనలను బేసిస్‌గా తీసుకొని పరిష్కరించడం అవసరం. సంవత్సరానికి ఒకసారి అన్నిటిపైన సీతమ్మ శోకం వలె శోకాన్ని వెలిబుచ్చడం జరుగుతున్నది బడ్జెట్ రోజులలో. చాల ఓపికతో కొంతమంది మంత్రులు వింటారు. కొంతమంది త్రోసిపుచ్చేస్తారు. రికార్డులో ఉంటుంది వాటిలో ఉన్న సారాంశాన్ని ఎక్కించుకోకపోయినట్లయితే ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రజల యొక్క గోడును ప్రజా ప్రతినిధులు విన్నపించేటప్పుడు పరిష్కారం కాకుండా పోతోంది. అందుచేత ప్రాధాన్యత ఈ చర్చలకు యివ్వాలని నేను కోరుతూ కొద్ది మాటలు మాత్రం నేను చెప్ప దలచుకొన్నాను. గ్రామీణ జనాభా 351 లక్షలు ఉన్నారు. వారికి సంబంధించిన పద్దులే యివి అని చెప్పాలి. పట్టణ జనాభా 84 లక్షలు యున్నది. ఈ పద్దులలో ఒక విధంగా వారికి సంబంధం ఉన్నప్పటికి ఎక్కువగా గ్రామీణ జనాభాకు సంబంధించినవి. ఎన్నికైన శాసనసభ్యులుకూడ ఎక్కువ మంది గ్రామ ప్రాంతాల నుంచి వచ్చినవారు. మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ వహించి యిక్కడచేసిన సూచనలను అమలు పెడతారని నేను ఆశిస్తున్నాను. ఈ సంవత్సరం వ్యవసాయానికి సంబంధించిన పాలసి స్టేట్‌మెంట్ సమగ్రంగా లేనే లేదు. సన్నకారు రైతులు, మధ్య తరహా రైతులు వ్యవసాయ కూలీల యొక్క అభివృద్ధి సంఘాలు తలపెట్టడం మంచిదే. ఇందులో సన్నకారు రైతు అంటే నిర్వచనంచేశారు. వ్యవసాయ కూలి అంటే నిర్వచనం చేశారు. ఈ ప్లానింగ్ యుగంలో మొత్తం సంఖ్య ఎంత యున్నది, జిల్లాల వారిగా, రీజనల్ వారిగా ఎంటువంటి కార్యక్రమాలు అమలు పరచాలో చెప్పవలసియున్నది. దురదృష్ట వశాత్తు అందుకు తగిన సూచనలు లేనే లేవు. 1974-75 కంటె రు. 2,60,000లు మాత్రమే బడ్జెట్ అంచనా. అయిదవ పంచవర్ష ప్రణాళికలో చేసిన పథకాలను బట్టి సన్నకారు, మధ్యకారు రైతులకు 1975-76 లో ఎక్కువగానే రూ. 3,67,60,000 కేటాయించడం ఏదో కొంత మెరుగు. సన్నకారు రైతులను గుర్తించడంలో యిబ్బందులు ఉన్నాయని చెపుతున్నారు. ఎక్కడ యిబ్బంది యున్నది అది వర్గ దృక్పథం యున్నది ఉద్యోగి బృందం సంబంధించినంతవరకు వ్యవసాయ కార్యక్రమాలు ఎక్కువగా ప్రజల యొక్క, సామాన్య మానవుని యొక్క పరిస్థితులు గమనించిన వారివిఎక్కువ ప్రోత్సహించాలి. అందులో యిమడ లేనటువంటి వారిని పెట్టడం హింపించడం అవుతుంది. ముఖ్యంగా మంత్రులు ఎక్కువగా వాగ్దానాలు యిచ్చి వ్యవహారం చేసే దానికంటె సామాన్య ప్రజల మధ్యకు వెళ్ళి వ్యవహారం తెలుసుకోవలసిన బాధ్యత కూడ యున్నదని నేను విన్నవిస్తున్నాను. బ్యాంకుల యొక్క ఋణ సౌకర్యాలు

అందజేయడంలో దీర్ఘ విధానం పాటించడంలో లోపం ఉన్నదన్నారు. ఎందుకు లోపం వచ్చినదో వివరించలేదు. పశువుల దాణా ధరల పెరుగుదల ఒకటి, సరసమైన ధరలలో మేలుజాతి పశువుల కొరవ ఒకటి. పశువుల పెంపకంలో రైతులకు విషయ జ్ఞానం లేకపోవడం అని వివరిస్తున్నారు. పుస్తక జ్ఞానం, ఆఫీసుజ్ఞానం, స్టాటిస్టిక్స్ జ్ఞానం అని కాకుండా విషయ జ్ఞానం అన్నప్పుడు రైతాంగానికి తరతరాల నుంచి వచ్చిన అనుభవాన్ని తక్కువ అంచనా వేయకూడదని కోరుతున్నాను. ఫ్యూడల్ యుగం. పెట్టుబడి దారి యుగం. భూస్వామిక యుగం అనే దశలలో రైతులు అనేక తరాల నుంచి పొందిన అనుభవాన్ని తక్కువ అంచనా వేయడం జరిగిందేమోనని నేను భావిస్తున్నాను. వివిధ వెనుకబడిన ప్రాంతాల కార్యక్రమాలు చెప్పారు. ఒక్కొక్క జిల్లాకు అభివృద్ధి ప్రాజెక్టుల విషయంలో రు. 150 లక్షలు కేటాయించాము అని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని అమలు పెట్టేటప్పుడు మంత్రులు ఈ ప్రాంతాలకు వెళ్ళినప్పుడు మంత్రులు అక్కడ ఉన్న శాసనసభ్యులతో సంప్రదింపులు సాగించాలి. ఆయా ప్రాంతాలలో అభివృద్ధి కార్యక్రమాలు జరగనటువంటి దానిలో ఆ ప్రయోగాలు చేయకపోయినట్లయితే సమన్వయం కుదరదు ఉద్యోగ బృందం మీద ఆధారపడడంలో ఎక్కువ బరువును ఏర్పరచడం అవుతుంది. వాస్తవానికి దూరంగా ఉంటుంది కనుక ఆ విధంగా చేస్తారని నేను ఆశిస్తున్నాను. వ్యవసాయ రంగం తీసుకొన్నప్పుడు మొత్తం పంట భూమి పెరగనే లేదు. నెట్ సోన్ ఏరియా తీసుకొన్నట్లయితే 112.7 లక్షలు ఉండేది. అది యిప్పుడు తగ్గి పోయింది. 110.8 లక్షలు యున్నది. రాను రాను ఈ భూమి తగ్గిపోతున్నది అంటే ఎందుచేతనో వ్యవసాయ డిపార్ట్‌మెంట్ చెప్పాలి. ఎందుచేత ఈ భూమి తగ్గిపోతున్నది? కల్చరబుల్ వేస్ట్ కూడ ఎంత యున్నదో అంతే యున్నది. సాగులోకి ఎందుకు తీసుకురాలేదు. గత నాలుగైదు సంవత్సరాల బట్టి 10.9 లక్షలు ఉన్నది అంటే వ్యవసాయం యొక్క వ్యవహారం భూమిని విడిచి సాగు చేస్తున్నదేమో చెప్పవలసి ఉంటుంది. ఎరువుల విషయం వేరే చెప్పనక్కర లేదు. మంత్రిగారు శాసనసభలో చాల కుస్తీలు చేస్తూ ఉంటారు. ఒక చిన్న విషయం ఆయన దృష్టికి తీసుకువచ్చాను. ఆయనతో మాట్లాడినప్పుడు ఒక ప్రాంతంలో, ఒక గ్రామంలో
బహిరంగ సమావేశం పెట్టినప్పుడు ఆగ్రామంలో అక్రమంగా డబ్బు వసూలు చేశారని 1-50
చెప్పాను. అది నిజమో, కాదో కనుక్కున్నారా? నేను కనుక్కోమన్నాను. కనుక్కున్నారా? ఇప్పటికికూడానాకు తెలియదు. ఒక మంత్రి అయివుండి, అథారిటీ వున్న వారిసంగతే అట్లా వుంటే యింక నాబోటి నోరు లేని వారి పరిస్థితి ఏమిటి? నిజమే, కొంత కాలం యిక్కడ వుంటే యీ కొద్ది నోరు కూడా పోతుందేమో. ఈ సందర్భంలో ముఖ్యంగా చెప్పవలసినది అమోనియాసల్ఫేట్ చాలా ప్రధానమైనది. అలాగే అమోనియా ఫాస్పేట్, నాలుగు సంవత్సరాల క్రిందట సప్లయ్‌కి, ఇప్పటిసప్లయికి, ఎందుకు యింత తేడా కనబడుతున్నది.

ఇది రైతులకు ఏవిధంగా పంపకం చేస్తున్నారు? ఇవి సక్రమంగా పంపకం చేయలేకపోవడానికి కారణమేమిటి? ఇవేమైనా మంత్రిగారు గమనించారా? అని నేను అడుగుతున్నాను.

ఇంక, పశువులకు సంబంధించి—ఇండోర్ ట్రీట్‌మెంట్ చాలా తక్కువగా వున్నది మంత్రిగారు యిచ్చిన లెక్కల బట్టి చూస్తే వెటిరినరి హాస్పిటల్స్ సక్రమంగా పని చేయడం లేదనే విషయం తెలుస్తుంది దీనిని గురించి కూడా మంత్రిగారు శ్రద్ధవహించవలసి ఉంటుంది.

ఇంక, ఫిషరీస్ డిపార్టుమెంటు, మునుస్వామిగారు కొత్తగా వచ్చారు. పేదవారి గురించి తెలిసినవారు. అందువలన నేను చెబుతున్నాను యీ ఫిషరీస్ డిపార్టుమెంటు ఉద్యోగులు ఖాళీగా గదుల్లో కూర్చోవడం కాకుండా, ఫిషర్‌మన్ వద్దకు వెళ్లి వారి పరిస్థితులేమిటో విచారించాలి. ఫిషరీస్ డిపార్టుమెంటులో ఫిషర్‌మన్‌కు సంబంధించిన మనుషులు ఎక్కువ పెట్టాలని నేను చెబుతున్నాను, వారి పరిస్థితులను వారి సమస్యలను తెలిసినవారు వుండడం మంచిది,ఇప్పుడు కాచ్ కూడా పడిపోతున్నది ఫిషరీస్‌కు సంబంధించి వెస్టెడ్ యింటరెస్ట్స్ తీసుకువస్తున్నారు, ఇది డబ్బు వున్న వారి ప్రభుత్వం. నేను ఎంత గోల పెట్టినా వీరు వీరి పద్ధతులు మార్చుకుంటారని మాత్రం అనిపించడం లేదు. ఈ నాడు ఇది ప్రజాస్వామిక వ్యవస్థ అన్నప్పుడు ప్రజల బాగోగులగూర్చి ఆలోచించాలి. ఫిషర్‌మన్ బాగోగులు ఆలోచించాలని నేను ప్రత్యేకంగా మంత్రిగారికి మనవిజేస్తున్నాను.

ఇంక, సహకార రంగం అన్నది ఒక ప్రజా ఉద్యమం. ఇది మినహాయింపులేమీలేవు. అయితే, ప్రభుత్వం చేతిలో వున్నంతమాత్రంచేత దీనిని మనం నిరసించడానికి వీల్లేదు. నా అనుభవంలో నేను రెండు ఉద్యమాలలో పాల్గొన్నాను. ఒకటి ట్రేడ్ యునియన్ ఉద్యమం. శ్రామిక ప్రజలకు సంబందించిన ఉద్యమం. రెండు సహకారోద్యమం. సహకారోద్యమానికి సంబంధించి ప్రభుత్వం చాలా శ్రద్ధ తీసుకోవాలి, ఇందులో సంశయించవలసిన దేమీలేదు. అయితే, సహకారోద్యమానికి నాయకత్వం ప్రజాప్రతినిధులే వహించాలి. తమయొక్క శక్తిని, ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడా ఉపయోగించుకుని శ్రామిక ప్రజలకు, మధ్యతరగతి ప్రజలకు, ఆశాజ్యోతిని కల్పించేవిధంగా యిది అభివృద్ధి కావాలి, ఇది బ్రహ్మాండమైన ప్రజా ఉద్యమం అయ్యే అవకాశంవుంది కాబట్టి, దీనిని దీని ఆశయాలను తల్లక్రిందులు చేసేవారిపై విడిచిపెట్టవద్దని, అవినీతి, అసమర్థత వుంటే దానిని సరిజేయకపోతే మన బాధ్యతను మనం నెరవేర్చినవారు అయినట్లు కాదని, ట్రేడ్‌యూనియన్ ఉద్యమం, సహకారోద్యమం సమన్వయం చేయడానికి ప్రజాప్రతినిధులు పూనుకొని, పెట్టుబడిదారుల వత్తిడికి, ధనికవర్గాల వత్తిడికి లొంగిపోకుండా మంత్రిగారు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారని ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ మొగల్ సైఫుల్లాబేగ్:—అధ్యక్షా, ప్రభుత్వం ఈ రంగాలలో పటిష్టంగా పనిచెయ్యడానికి ప్రభుత్వ దృష్టికి కొన్ని ముఖ్యమైన విషయాలు తీసుకురాగలచుకున్నాను.

ముఖ్యంగా మన అటవీ సంపదను చక్కగా సంరక్షించుకోవడానికి, అభివృద్ధి చేసుకోవడానికి సిబ్బంది ఎక్కువ కావాలి. అటవీ సంపద సరిగా నిర్వహింపబడడం లేదంటే అందుకు ఏ వ్యక్తిని నిందించి లాభంలేదు. ఇతర రాష్ట్రాలలో—మైసూరులోగాని, కేరళలో గాని ముగ్గురు సి. సి. ఎఫ్. లున్నారు. ఇక్కడకూడ ముగ్గురిని వేసుకుని దీనిని పటిష్టం చేయాలని నేను ప్రభుత్వాన్ని కోరుతున్నాను. కనీసం డి. యం యస్. ను మనం చేసినట్లుగా నయినా ఇక్కడ చెయ్యాలి.

వ్యవసాయ రంగానికి సంబంధించిక్కూడా ఆ డిపార్టుమెంటుకు సంబంధించికూడా డైరెక్టర్సుగా ఆ డిపార్టుమెంటువారే వుండడం మంచిది. అది మీ దృష్టికి తీసుక వస్తున్నాను.

ఇంక, చిత్తూరు జిల్లా చాలా వెనుకబడిన ప్రాంతం, ఇప్పటికి త్రాగడానికి నీళ్లులేవు రైతులకు సబ్సిడి ఎక్కువగా ఇవ్వాలని కోరడం జరుగుతున్నది. పీలేరు, వాయల్పాడు మంచి ఇప్పుడే టెలిగ్రాము వచ్చింది. వెంటనే ఫెయిర్ ప్రైస్ హౌసెస్ పెట్టాలని, పనులు కల్పించాలని, అప్పల వసూళ్ళ వాయిదా వెయ్యాలని వ్రాశారు. వెంటనే సబ్సిడి బావులు ఎక్కువచేసి, గొట్టపు బావులుకూడా ఎక్కువగా ఏర్పాటుచేసి, వ్యవసాయ రంగానికి సంబంధించి లోన్స్ ఎక్కువగా ప్రొవైడ్‌చేసి రైతులను ఆదుకోవాలని నేను ప్రభుత్వానికి ప్రత్యేకంగా మనవిజేస్తున్నాను.

ఫిషరీస్ విషయం చెప్పాలంటే మాకు జాస్తిగా చెరువులు లేవు, బావులు లేవు, అందువలన, బావులలోనే నీటిని పెంచవలసిన అవసరమున్నది. ఇవన్నీ దృష్టిలో పెట్టుగాని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుతూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కె. రంగదాసు:—అధ్యక్షా, గౌరవనీయ మంత్రులు 5 మంది తమతమ డిమాండ్లను ప్రవేశపెట్టారు. వాటినిగురించి మనం చర్చించవలసియున్నది. ప్రప్రథమంగా నేను వ్యవసాయ డిమాండుమీద కొన్ని సూచనలు తమద్వారా చేయదలచుకున్నాను.

Mr. Chairman: The House now stands adjourned to meet again at 3-00 p.m., on Wednesday the 12th March, 1975. 2-03 p.m.

(The House then adjourned).